
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 177 పేజీలు: 10+4 వెల: 6.50



తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్ 6లో

మహారాష్ట్ర నేతలతో ప్రధాని భేటీ 8లో


## ఏ రంగానికి ఎంతెంత?

- వ్యవసాయం- రూ.72,659 కోట్లు
- ఉద్యాన వనశాఖ- రూ.737 కోట్లు
- పశుసంవర్ధకశాఖ -రూ. 1,980కోట్లు
- గ్యాస్‌సిలెండర్ పథకం- రూ.723కోట్లు
- గృహజ్యోతి- రూ.2,418కోట్లు
- ప్రజాపంపిణి- రూ.3,836కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి- రూ.29,816కోట్లు
- ఇందిరా మహిళా శక్తి పథకం రూ.50.41కోట్లు
- మహాలక్ష్మీ ఉచిత రవాణా పథకం- రూ. 723కోట్లు
- హైదరాబాద్ నగరాభివృద్ధి -రూ.10వేల కోట్లు
- మూసి రివర్ ఫ్రంట్ - రూ.1500 కోట్లు
- ఓల్డ్ సిటి మెట్రో - రూ.500 కోట్లు
- రీజినల్ రింగ్‌రోడ్- రూ.1,525 కోట్లు
- స్త్రీశిశు సంక్షేమం- రూ.2,736కోట్లు
- ఎస్సీ సంక్షేమం- రూ. 33,124కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,056 కోట్లు
- మైనార్టీ సంక్షేమం- రూ.3,003కోట్లు
- బిసి సంక్షేమం- రూ. 9,200కోట్లు
- వైద్యం, ఆరోగ్యం- రూ.11,468కోట్లు
- ట్రాన్స్‌కో డిస్కంలు- రూ.16,410 కోట్లు
- అడవులు, పర్యావరణం- రూ.1,064కోట్లు
- పరిశ్రమలు- రూ. 2,762 కోట్లు
- ఐటి రంగం-రూ.774 కోట్లు
- నీటిపారుదల రంగం- రూ.22,301కోట్లు
- విద్యా రంగం-రూ.21,929 కోట్లు
- హోంశాఖకు రూ. 9,564 కోట్లు
- రోడ్లుభవనాలు రూ. 5,790 కోట్లు
- ఎస్సీ ఎస్టీ గృహ లబ్ధిదారులుకు రూ. 6లక్షల సహాయం
- మల్టీమోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌కు రూ.50 కోట్లు



మునుపెన్నడు లేనంతగా వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ తాజా బడ్జెట్‌ను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఆ రంగానికి రూ. 72, 659 కోట్లు కేటాయించడమే గాక 'ఆరు గ్యారంటీలు' నిరాఘాటంగా సాగడానికి ఇబ్బడిముబ్బడిగా కేటాయింపులు జరపడం విశేషం.



- నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, విద్యుత్‌కు భారీ కేటాయింపులు
- హైదరాబాద్ నగరానికి రూ. 10 వేల కోట్లు
- భూమిలేని వ్యవసాయ కూలీకి సాలుకు రూ. 12 వేలు
- 24-25 బడ్జెట్‌ను అసెంబ్లీకి సమర్పించిన డిప్యూటీ సిఎం భట్టి

# రైతుకు కొత్త పొద్దు.. భట్టి పద్దు

**72659 కోట్లతో వ్యవసాయానికి అగ్రప్రాధాన్యం**




మరిన్ని బడ్జెట్ వార్తలు 2, 5, 6, 7లో


## మొత్తం బడ్జెట్: రూ. 2,91,159 కోట్లు

## ఆర్థిక లోటు రూ. 49,255.41కోట్లు

## రెవెన్యూ వ్యయం రూ. 2,20,945 కోట్లు

## రెవెన్యూ మిగులు రూ.294.42కోట్లు

**హైదరాబాద్,జూలై 25,ప్రభాతవార్త:** "మనము చేసే పనులకు, చేయగలిగే సామర్థ్యానికి ఉన్న అంతరం ప్రపంచంలోని సమస్యలన్నింటిని పరిష్కరించడానికి సరిపోతుందని" మహాత్మాగాంధీ సుభాషితాలను ఉతంకిస్తూ 2024-25 సంవత్సరానికి రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు సభ ఆమోదం కోసం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. భట్టి విక్రమార్క గురువారం శాసనసభలో తెలంగాణ రాష్ట్ర పూర్తిస్థాయి పద్దులతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ రెవెన్యూ వ్యయం రూ.2020, 945 కోట్లు, మూలధన వ్యయం రూ.33,487కోట్లుగా ప్రతిపాదించారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని మహాకవి దాశరథి చెప్పిన తెలంగాణ ను సాకారం చేసిన సోనియాగాంధీ ఆశిస్సులతో తొలి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు సంతోషంను ఉపముఖ్యమంత్రి భట్టి వ్యక్తంచేశారు. అభివృద్ధి సంక్షేమాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందిచామని తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభిస్తూనే " తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని గత దశాబ్దకాలంగా ఒట్టి ఉత్తర కుమార ప్రగల్బాలు పలికిన పాలకులు రూ.6,71,757కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ఆవిర్భావంనాటికి రూ.75,577కోట్ల రూపాయల అప్పువుంటే దానిని దానిని పదిరెట్లు చేశారని రాష్ట్రంలో ఆశించిన పురోభివృద్ధి జరగలేదు సరికదా రాష్ట్ర ప్రజల సంక్షేమం సన్నగిల్లింది, అభివృద్ధి అడుగంటిందని నిష్ఠూరాలు పలికారు.పన్ను ఆదాయం రూ. 1,38,181.26కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లోవాటా రూ.26,216.28కోట్లు కేంద్రం గ్రాంట్లు


>>2


## ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో గ్యారంటీ

**మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లకు మరింత ఊతం, రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం**




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై25:** ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసింది. అయితే ఏ పథకానికి ఎన్ని నిధులు కేటాయించిందో తెలుసుకుందాం. అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ నడిపే బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని డిప్యూటీ సిఎం తెలిపారు. ప్రయాణించే దూరంపైన ప్రయాణించే పర్యాయాలపైన ఎటువంటి పరిమితి లేదన్నారు. ఈ పథకానికి ఇప్పటి వరకు 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా చేశారన్నారు. పర్యవసానంగా తెలంగాణ


>>2





విద్యారంగంపై స్పెషల్ ఫోకస్ 5లో

ఇక పటిష్టమైన ఎకో టూరిజం 5లో




గురువారం రాత్రి ప్రజాభవన్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# కెసిఆర్ మాకు సమయం ఇవ్వడమా?

### ప్రజలే ఆయనకు విశ్రాంతి ఇచ్చారు

### నిధులు ఇవ్వని కేంద్రాన్ని ప్రశ్నించగలరా?

**మాజీ సిఎం వ్యాఖ్యలకు డి. సిఎం భట్టి కౌంటర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై25:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వ్యాఖ్యలకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తమకు సమయం ఇచ్చానని కెసిఆర్ అంటున్నారని, కానీ వారు మాకు సమయం ఇచ్చేదేమిటీ? విశ్రాంతి తీసుకోమని ప్రజలే వారికి సమయం ఇచ్చారని వ్యాఖ్యానించారు. బడ్జెట్ ప్రసంగంపై కెసిఆర్ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి కమిటీ హాల్‌లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. కెసిఆర్ ఎవరినీ చీల్చుతాడు... ఏం చెండాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ బుధవారంనాడు సభకు ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. ఇప్పుడు హడావుడిగా వచ్చి బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్నారని, అంతే హడావుడిగా కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. పక్క రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇచ్చిందని, కానీ, మన రాష్ట్రం మాటేమిటన్నారు. రాష్ట్రానికి మేలు చేయడానికి తెచ్చిందే ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టం అని, ముందు తెలంగాణ ఆ తర్వాతే ఆంధ్రప్రదేశ్ అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించకుంటే కెసిఆర్‌కు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యే వరకు కూడా అసెంబ్లీలో ఉండకుండా హడావుడిగా బయటకు వెళ్లి మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెడిగే ఎలా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగం పూర్తిగా విని ఉంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కెసిఆర్‌కు అర్థమయ్యేదన్నారు. కేంద్రంలోని బిజెపి నాయకులు చెప్పడంతో హడావుడిగా కెసిఆర్‌కు అసెంబ్లీకి వచ్చారని, అంతే హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేశారని ధ్వజమెత్తారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం బుధవారం అసెంబ్లీలో పెట్టిన చర్చకు ఇంతే హడావుడిగా కెసిఆర్ వస్తే బాగుండేదని ఎద్దేవా చేశారు.



## కొత్తగా 'మహిళా శక్తి'

**హైదరాబాద్, జూలై 25 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఈసారి బడ్జెట్‌లో రూ.29,816కోట్ల రూపాయలను ప్రతిపాదింస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క వెల్లడించారు. మహిళలను ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడు వారు నిజమైన సమానతను సాధిస్తారని, మా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకుందని వెల్లడించారు. మిషన్ భగీరథను గత ప్రభుత్వం చేపట్టిందని, విధాన నిర్ణయాలలో, అమలులో లోపాల వల్ల, పైప్‌లైన్లకు, స్టోరేజ్ ట్యాంక్‌లకు పంపింగ్‌కు సంబంధించిన అనేక సమస్యలు తలెత్తాయన్నారు. ఈ సంవత్సరం జూన్‌లో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి కోస సురక్షిత నల్లాలు లేని జనావాసాలను, గృహాలను గుర్తించేందుకు సమగ్ర సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో లక్షలాది గృహాలకు నల్లా కనెక్షన్‌లు లేవని గుర్తించింది. ఈ క్రమంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామపంచాయతీ నిధి నుంచి,


>>2


### బడ్జెట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

# చీల్చి చెండాడుతాం

**కొత్త పథకం ఒక్కటీ లేదు.. 6నెలలైనా వారికి పాలసీ లేదు**

**అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్**



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న మాజీ సిఎం కెసిఆర్. చిత్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,జులై 25,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బిఆర్ఎస్ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్‌ను చూస్తుంటే రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపోయిందన్నారు. అన్నివర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని పేర్కొన్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కెసిఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వ అన్నివర్గాల సంక్షేమాన్ని ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెడితే ఈప్రభుత్వం వాటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. దళితబంధు ప్రస్తావన లేదు..గొర్రెల పెంపకం పథకాన్ని మూసిసినట్లు కనిపిస్తుంది. మత్స్యకారుల భోరోసా లేదు కానీ అంకెలు వచ్చినప్పుడుల్లా ఆర్థికమంత్రి ఒత్తిఒత్తి పలకడం తప్పా కొత్తగా ఏమీ లేదని కెసిఆర్ పేర్కొన్నారు.


>>2

అభయహస్తం అమలుకు ప్రత్యేక పోర్టల్ 6లో

7లో రికార్డు స్థాయిలో రైల్వే కేటాయింపులు

దళిత సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు 7లో

# రైతుకు కొత్త పొద్దు.. భట్టి పద్దు

>> రూ. 21,636.15కోట్లుగా వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ ఏడాది రూ.57112కోట్లు అప్పులు తీసుకోవాలని సభకు వివరించారు. డిసెంబర్ 2023లో మా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదలచేసేనాటికి రూ. 6,71,757కోట్ల అప్పులు ఉన్నట్లు తెలింది. గత ప్రభుత్వం చేసిన అప్పుల బాధ్యత స్వీకరించి వాటిని తీర్చేందుకు చర్యలు శ్రీకారం చుట్టాం. మాప్రభుత్వం ఏర్పాటైన తరువాత 35118 కోట్లు రుణాలు తీసుకొగా గత ప్రభుత్వం చేసిన అప్పులలో అసలు వడ్డీలతో కలిపి 42,892 కోట్లరూపాయల బకాయిలు చెల్లించామని భట్టివిక్రమార్క తెలిపారు. మా ప్రభుత్వం తీసుకొన్న రుణం కంటే ఎక్కువ గత ప్రభుత్వం తీసుకున్న రుణం అసలు వడ్డీని రూ.7774కోట్లు ఎక్కువ చెల్లించాము. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల చివరికి అప్పులు కట్టడానికి అప్పులు తీసుకొనే పరిస్థితికి రాష్ట్రం దిగజారిందని ఆవేదన చెందారు.రాష్ట్రం క్లిష్టపరిస్థితిలో ఉన్నా సంక్షేమాన్ని మేం విస్మరించలేదని నేటి వరకు రూ. 34,579 కోట్లు వ్యయం చేశామని తెలిపారు. పోలీసు,వైద్య,ఇతర రంగాలలో ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలను అందజేశాం అని తెలిపారు. భారత ప్రథమప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ "ఏ పని అయినా ఆగవచ్చు కానీ వ్యవసాయం ఆగదు" అని చెప్పిన అంశాన్ని మేం బలంగా విశ్వసిస్తాం కనుకనే ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.72,659 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. తెలంగాణలో సన్న వరిధాన్యం సాగును ప్రోత్సహించడానికి 33 రకాల వరిధాన్యాలను గుర్తించామని వాటికే రూ.500 బోనస్ చెల్లించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భూమిలేని రైతుకూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించే పథకం ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభిస్తామని తెలిపారు. రైతుభరోసా కింద ఏడాదికి ఎకరంకు 15వేలు చెల్లిస్తాం అని వివరించారు. పాడిపశువుల పెంపకం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయదారులకు అదనపు ఆదాయం సృష్టిస్తుంది. వ్యవసాయ అనుబంధంగా పాడిపరిశ్రమ కొనసాగుతోంది ఇందులో సన్నచిన్నకారు భూమిలేని 62శాతం ఉంటారని వారి ఆర్థిక అభివృద్ధి కోసం 1,980కోట్లు కేటాయింపులు ప్రతిపాదించామని తెలిపారు. గ్యాస్ రూ.500కు నిరుపేద మద్యతరగతివారికి సరఫరాచేయడానికి 723కోట్ల రూపాయలు ప్రతిపాదించామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు ప్రతి నియోజకవర్గంకు 3500చొప్పున మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణంకు సహకారం అందిస్తామని ఎస్సీలకు ఐదులక్షలు, ఎస్టీలకు ఆరులక్షలు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ ఇళ్ళు కనీసం 400 చ.అడుగులు ఆర్ సి సి కప్పుతో వంటగది,టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయని భట్టితెలిపారు. గృహజ్యోతికి రూ.583.05 కోట్లు ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యయం చేసింది ఈ బడ్జెట్‌లో రూ.2418కోట్లు వ్యయం చేయడానికి ప్రతిపాదించామని డిప్యూటీ సిఎం తెలిపారు. ప్రజాపంపిణీ కోసం రూ.3836కోట్లు ప్రతిపాదించాం అని తెలిపారు.స్వయం సహాయక సంఘంలోని మహిళల ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షలు జీవిత భీమాచేసి చెల్లిస్తాం అని డిప్యూటి సిఎం ప్రకటించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి 29,816కోట్లు కేటాయింపుకు ప్రతిపాదించామని వివరించారు. హైదరాబాద్ లో తాగునీటితోపాటు మౌళికవసతుల కల్పన అభివృద్ధి వేగిర పరచడానికి ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి పదివేల కోట్లు ఎన్నడూ లేనివిధంగా నిధులు కేటాయింపుకు ప్రతిపాదనలు చేశామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డుకోసం 1,525కోట్లు, మెట్రో రెండోదశ ప్రతిపాదనలకు 78.4కి.మి ఐదు ఎక్స్టెండెడ్ కారిడార్లను 24,042కోట్లతో అభివృద్ధి పరుస్తామని పాతనగరం నుంచి శంషాబాద్ విమానశ్రయంకు అనుసంధానంచేస్తామని తెలిపారు.అంగన్‌వాడీలను ప్రీస్కూళ్ళుగా రూపొందించడానికి అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తాం. స్త్రీశిశు సంక్షేమం కోసం రూ. 2,736కోట్లు కేటాయించారు."ప్రజాస్వామ్యం అనేది బలవంతులకి మరియు బలహీనులకి సమాన అవకాశాలు కల్పించేది " అని మహాత్మాగాంధీ బోధనలు ఆచరణలో పెట్టడనికి ఎస్సీ సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో 33,124కోట్లు ఎస్టీ సంక్షేమం కోసం 17056కోట్లు కేటాయించామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖకు 11,468 కోట్ల రూపాయలు ప్రతిపాదించామని తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో 1672 చికిత్సలలో 1375 చికిత్సల ప్యాకేజి ధరలు సగటున 20శాతం పెంచామని భట్టి తెలిపారు. 163 కొత్త వ్యాధులను కూడా అందులో చేర్చుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి డిజిటెల్ హెల్త్‌ప్రొఫైల్ కార్డు ఇస్తామనితెలిపారు.ట్రాన్స్‌కో డిస్కమ్‌లకు ఈ బడ్జెట్‌లో 16410కోట్ల రూపాయలు కేటాయింపులు చేస్తూ భట్టి ప్రకటన చేశారు. కాలుష్యరహిత విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుతామని తెలిపారు. అడవులు పర్యావరణంకు రూ.1064 కోట్లు ,పరిశ్రమలశాఖకు 2,762కోట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలోజికి రూ.774కోట్లు, సాగునీటి రంగంకు రూ.22301కోట్లు విద్యారంగానికి 21,292కోట్లు,యూనివర్సిటీలకు రూ.500కోట్లు కేటాయిస్తామని తెలిపారు. మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా చేయడానికి పోలీసుశాఖను బలోపేతం చేస్తామని హోంశాఖకు రూ.9,564కోట్లు రోడ్లుభవనాలకు5,790కోట్లు కేటాయింపు చేయాలనే ప్రతిపాదనలు విక్రమార్క సభముందు ఉంచారు.



గురువారం బడ్జెట్ ప్రతులను సిఎం రేవంత్‌కు అందజేస్తున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 169129
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
06345 24400 35594 37151 54507
64961 66386 73208 81916 91404
4th Prize Rs.200/-
0538 1091 2298 2653 4040
4582 4605 5456 7793 8107
5th Prize Rs.100/-
0523 1910 2688 3311 3358
4742 5274 7025 7526 9250
6th Prize Rs.50/-
0231 2171 3539 5672 7309 8608
0355 2245 3699 5702 7322 8652
0377 2306 3749 5847 7483 8739
0393 2341 3812 6124 7524 8959
0923 2359 3936 6139 7664 9372
0925 2642 4001 6151 7730 9418
0992 2708 4013 6254 7751 9508
1145 2777 4119 6311 7791 9509
1291 2838 4301 6330 8089 9562
1361 3132 4621 6395 8103 9571
1365 3133 4728 6611 8231 9619
1407 3239 4876 6621 8256 9716
1441 3340 4900 6747 8275 9723
1816 3434 4991 6749 8372 9735
1869 3436 5083 6765 8373 9828
2001 3499 5419 7085 8378
2077 3518 5521 7197 8392

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 917194
2nd Prize Rs.7000/- 44352
3rd Prize Rs.3500/-
02415 06318 07349 11607 20960
23809 37495 60323 62497 77336
4th Prize Rs.200/-
0237 2212 3327 4171 4844
5298 5980 6943 8123 8211
5th Prize Rs.100/-
0092 0596 2247 5378 5571
5809 7114 8142 8852 9819
6th Prize Rs.50/-
0036 1710 3233 5299 6969 8594
0041 1789 3264 5369 7000 8630
0262 1854 3378 5411 7208 8839
0311 1907 3386 5476 7275 9014
0428 1979 3437 5577 7293 9121
0589 2014 3622 5601 7340 9197
0642 2088 3748 5631 7421 9310
0656 2096 3759 6018 7449 9370
0786 2229 4089 6027 7478 9428
0795 2238 4102 6085 7545 9539
0921 2532 4299 6101 7595 9586
0949 2690 4423 6157 7664 9645
1169 2908 4508 6288 7881 9853
1545 3072 4530 6499 7985 9872
1551 3090 4560 6711 8173 9897
1586 3115 5099 6831 8351
1611 3137 5203 6911 8438

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 628345
2nd Prize Rs.7000/- 88561
3rd Prize Rs.3500/-
08679 18439 22163 25023 33631
37388 67358 68574 69437 95178
4th Prize Rs.200/-
0612 1800 5775 5830 6109
6397 6467 6564 6571 7296
5th Prize Rs.100/-
2281 2285 3216 3328 5231
6327 6445 7318 8541 9810
6th Prize Rs.50/-
0102 1827 3140 5053 6873 8398
0405 1835 3187 5214 6893 8540
0451 2048 3209 5402 7048 8745
0454 2111 3468 5404 7193 8937
0543 2240 3514 5452 7236 8938
0843 2243 3576 5465 7286 9018
0959 2258 3707 5526 7542 9155
1171 2496 3725 5600 7675 9181
1175 2505 3857 5887 7700 9205
1313 2554 3945 6071 7797 9258
1386 2612 4126 6091 7830 9391
1593 2663 4301 6172 8058 9763
1661 2695 4368 6216 8090 9811
1756 2912 4386 6412 8148 9862
1778 2916 4502 6494 8150 9864
1807 2995 4532 6576 8238
1820 3007 4802 6661 8290

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 442201
2nd Prize Rs.7000/- 82442
3rd Prize Rs.3500/-
05480 25508 33871 36935 37103
42335 49857 68980 75133 81781
4th Prize Rs.200/-
0743 0946 2281 2360 5422
5895 6677 6858 6870 9239
5th Prize Rs.100/-
0522 2794 3283 5261 5938
5991 6251 6492 8563 8836
6th Prize Rs.50/-
0066 0881 3258 5094 7089 8985
0085 0934 3429 5096 7272 9070
0098 0983 3455 5100 7531 9130
0141 1175 3524 5136 7543 9135
0259 1613 3643 5212 7577 9140
0330 1637 3681 5442 7851 9367
0336 1722 3714 5479 7887 9383
0369 1748 3876 5585 8033 9541
0460 2144 3882 5639 8147 9643
0608 2404 4036 5756 8224 9700
0658 2513 4496 6045 8279 9712
0717 2521 4503 6063 8361 9728
0747 2587 4555 6187 8400 9732
0748 2861 4901 6417 8606 9894
0788 3001 4910 6535 8758 9932
0828 3025 4945 6718 8863
0847 3122 5061 6778 8887

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 883688
2nd Prize Rs.7000/- 50455
3rd Prize Rs.3500/-
01691 07453 17170 21862 54741
69464 77265 82131 83689 89853
4th Prize Rs.200/-
0315 1010 1101 2260 2521
3884 6940 7691 7976 8724
5th Prize Rs.100/-
0294 1782 2445 2716 3076
4049 6599 7613 9933 9952
6th Prize Rs.50/-
0550 2738 4265 5966 7313 8497
0675 2980 4291 6048 7357 9079
0677 3096 4294 6137 7410 9142
0820 3183 4549 6222 7415 9170
0932 3262 4636 6237 7464 9173
1145 3342 4648 6294 7541 9374
1233 3519 4797 6462 7583 9386
1488 3554 4844 6491 7683 9517
1573 3561 4947 6674 7686 9599
1608 3601 5156 6683 7832 9634
1620 3611 5159 6703 7965 9668
1760 3967 5168 6751 8166 9721
1856 3980 5524 6855 8249 9769
2163 4006 5636 7003 8294 9785
2198 4156 5708 7020 8314 9941
2350 4171 5801 7130 8380
2702 4179 5812 7225 8473

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 926800
2nd Prize Rs.7000/- 52728
3rd Prize Rs.3500/-
02416 08413 19178 23949 58216
59160 59760 85023 89049 91684
4th Prize Rs.200/-
2401 3180 3391 3736 4147
4997 5446 6043 8483 9088
5th Prize Rs.100/-
1265 2190 2681 3417 5379
5975 6829 7443 8347 9879
6th Prize Rs.50/-
0360 2356 3424 5419 6844 8480
0543 2363 3433 5508 7147 8553
0845 2420 3604 5546 7172 8758
1076 2425 3641 5804 7179 8775
1144 2586 3698 5986 7391 8904
1159 2611 3800 5989 7492 9075
1278 2624 4251 6005 7515 9082
1667 2890 4380 6015 7706 9227
1703 2931 4670 6032 7861 9320
1747 2940 4700 6223 7884 9384
1752 3101 4775 6227 7939 9399
1776 3114 4812 6260 7979 9624
2049 3154 4971 6299 8052 9730
2093 3193 5009 6586 8147 9806
2168 3300 5033 6595 8166 9895
2210 3397 5039 6752 8251
2347 3405 5201 6818 8256

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 349753
2nd Prize Rs.7000/- 36695
3rd Prize Rs.3500/-
01022 20177 28508 28545 28856
31509 55439 60981 70107 79036
4th Prize Rs.200/-
2065 2540 4524 5623 6345
6624 7186 7525 8153 9178
5th Prize Rs.100/-
0157 0814 2040 2301 2914
3814 4877 6039 7564 8040
6th Prize Rs.50/-
0011 1623 3124 5402 6953 8607
0354 1716 3282 5573 7258 8992
0411 1951 3288 5594 7457 9283
0537 2026 3409 5669 7537 9326
0671 2192 3426 5671 7594 9351
0930 2222 3673 5710 7614 9374
0952 2302 3845 6140 7808 9492
0956 2306 3852 6167 7903 9545
0974 2402 4012 6270 7961 9554
1023 2483 4189 6320 8038 9567
1090 2526 4519 6451 8053 9702
1187 2529 4643 6547 8084 9837
1471 2554 4650 6601 8103 9922
1475 2619 4772 6613 8213 9924
1519 2807 4968 6774 8463 9978
1525 2858 5367 6780 8486
1587 3010 5373 6821 8547

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 268847
2nd Prize Rs.7000/- 54630
3rd Prize Rs.3500/-
16403 54747 57355 57924 64127
77611 79277 87142 91699 97684
4th Prize Rs.200/-
0638 1587 2028 2419 2859
4606 6641 8474 8855 9432
5th Prize Rs.100/-
1337 1519 1617 2944 3114
3216 4226 4872 7765 7781
6th Prize Rs.50/-
0120 1801 4114 6209 7479 8934
0137 1833 4311 6241 7899 9096
0186 2004 4354 6286 7976 9101
0347 2015 4408 6305 8007 9116
0350 2071 4521 6398 8106 9189
0351 2205 4543 6618 8177 9304
0542 2291 4636 6742 8178 9361
0643 2405 4903 6864 8185 9362
0661 2474 4945 6875 8188 9368
0776 2569 5040 7000 8349 9424
0867 2607 5316 7048 8422 9480
0884 2835 5410 7137 8423 9486
0900 2936 5572 7245 8497 9676
1076 3225 5747 7265 8562 9714
1381 3430 5881 7352 8670 9808
1446 3787 6169 7363 8787
1463 4099 6205 7448 8860

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 735818
2nd Prize Rs.7000/- 92306
3rd Prize Rs.3500/-
13466 13923 24233 35153 46293
57732 68925 79897 81399 81658
4th Prize Rs.200/-
1186 1628 2975 3784 4111
5329 5533 6211 6409 6956
5th Prize Rs.100/-
0443 1058 1916 3319 4810
5382 6036 6135 8221 9940
6th Prize Rs.50/-
0131 1611 3475 5905 7221 8816
0148 1989 3639 5922 7239 8869
0195 2109 3818 6073 7376 8886
0298 2330 3914 6113 7536 8944
0321 2474 3968 6133 7667 8958
0338 2542 4370 6190 7749 9162
0371 2622 4664 6328 7838 9194
0381 2647 4693 6387 7905 9241
0579 2678 4760 6416 8101 9250
0658 2811 4902 6497 8189 9366
0883 2957 5178 6683 8363 9378
1045 2976 5203 6745 8392 9625
1123 3101 5426 6751 8468 9868
1267 3149 5628 6869 8469 9911
1348 3155 5731 6982 8490 9937
1403 3164 5796 7156 8604
1545 3189 5844 7170 8812

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 523548
2nd Prize Rs.7000/- 34909
3rd Prize Rs.3500/-
12461 23356 23942 34726 45278
56595 67755 78209 89283 91945
4th Prize Rs.200/-
0644 2833 3016 3051 3376
7653 7886 8250 9677 9832
5th Prize Rs.100/-
0115 1720 2020 2382 5128
6747 8207 9062 9457 9494
6th Prize Rs.50/-
0170 1804 3854 5456 7201 8635
0214 1838 4037 5479 7208 8774
0228 1860 4139 5597 7220 8865
0376 1912 4233 5626 7373 8965
0575 2075 4668 5838 7382 9152
0588 2171 4683 5852 7384 9426
0690 2211 4723 5915 7610 9452
0735 2244 4790 5958 7857 9537
0749 2252 4830 6084 7980 9574
0774 2426 4898 6131 8145 9624
0802 2778 4900 6326 8297 9665
0820 2802 5048 6482 8333 9716
0844 2883 5156 6504 8383 9724
1050 3435 5270 6522 8395 9739
1155 3537 5287 6693 8439 9901
1353 3686 5338 6784 8443
1485 3758 5392 7099 8553

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:25/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 316393
2nd Prize Rs.1000000/- 736847
3rd Prize Rs.7000/- 56083
4th Prize Rs.3500/-
02615 06873 20342 21298 23665
25049 40638 68365 87440 99752
5th Prize Rs.200/-
1291 2719 3758 4941 6682
7100 7104 7506 8242 8585
6th Prize Rs.100/-
2263 3526 3928 3945 5121
5506 6106 7304 9229 9278
7th Prize Rs.50/-
033 169 292 387 446
598 641 729 889 995
8st Prize Rs.100000/- 316393
9st Prize Rs. 50000/- 16393
10st Prize Rs. 30000/- 6393
11st Prize Rs. 1000/- 393
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 929330
2nd Prize Rs.1000000/- 986964
3rd Prize Rs.7000/- 12643
4th Prize Rs.3500/-
03348 08723 18004 19113 33618
35862 49891 54142 87050 96586
5th Prize Rs.200/-
0591 1001 1169 2068 2218
3117 4431 5051 7436 8586
6th Prize Rs.100/-
0987 0994 2497 2824 3002
4564 5242 5575 6225 8288
7th Prize Rs.50/-
006 166 275 372 432
558 611 767 843 949
8st Prize Rs.100000/- 929330
9st Prize Rs. 50000/- 29330
10st Prize Rs. 30000/- 9330
11st Prize Rs. 1000/- 330
12st Prize Rs. 100/- 30
13st Prize Rs. 10/- 0

# ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో గ్యారంటీ

>> మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా అయ్యిందన్నారు.ఈ పథకానికి అయ్యే ఖర్చు ఆర్టీసికి ప్రభుత్వం నెలవారిగా చెల్లిసుందని, దీంతో ఆర్టీసి బిలియన్ డాలర్ కార్పొరేషన్‌గా అవతరించిందన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.723 కోట్లు కేటాయించారు. అలాగే గృహజ్యోతి పథకానికి రూ.2,418 కోట్ల బడ్జెట్ కేటాయించారు. అల్పాదాయ కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించడానికి తీసుకొచ్చిన గృహజ్యోతి పథకం ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని, 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ ఉపయోగించే ఇళ్లకు ఉచిత కరెంట్ అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను తీసుకుని అర్హులైన వారందరికీ ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జూలై 15 నాటికి 45,81,676 గృహాలకు ఉచిత్ విద్యుత్‌ను అందించామని, ఈ పథకం కింద జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్‌కు డిస్కంలకు ప్రభుత్వం అందించిన మొత్తం రూ.583.05 కోట్లుగా వివరించారు. ఈ నేపథ్యంలో ఆ బడ్జెట్‌లో ఈ స్కీమ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,148 కోట్లు ప్రతిపాదించింది. నిరుపేద,మధ్య తరగతి కుటుంబాలు తరచుగా పెరిగే గ్యాస్ సిలిండర్ ధరలు మోయలేని భారంగా మారాయని,వారి ఆదాయంతో పోలిస్తే పెరిగిన సిలిండర్ ధర వారికి ఒక ఆర్థిక సమస్యగా భావించి రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టింది. మహాలక్ష్మీ పథకం కింద రూ.500కే వంట గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 39,57,637 కుటుంబాలకు లబ్ధి చేకూరంది. ఈ పథకానికి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.200 కోట్లు వెచ్చించగా తాజాగా బడ్జెట్‌లో రూ.723 కోట్లు కేటాయించింది. పూటగడవని నిరుపేదలకు గూడును సమకూర్చడం ప్రభుత్వం కర్తవ్యంగా భావించి ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం ప్రారంభించామని డిప్యూటీ సిఎం తెలిపారు. ఈ పథకం నూతన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామని, ఇళ్లు కట్టుకోవడానికి పేదలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు రూ.6లక్ష సహాయం అందిస్తామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున,మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన రైతులకు మాత్రమే లబ్ధి చేకూరేలా రైతుబంధు పథకం స్థానే రైతు భరోసాను తీసుకువచ్చిందని డిప్యూటీ సిఎం వివరించారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఎటా ఎకరానికి రూ.15వేల చెల్లించాలన్నది ప్రభుత్వ సంకల్పమన్నారు. దీని అమలుకు విధివిధానాలు చర్చించి నిర్ణయించడానికి ఒక కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అసెంబ్లీలో చర్చించి ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తీసుకుని అమలు చేయాల్సిన విధి విధానాలపై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.




గురువారం పార్లమెంటు ఆవరణలో ధర్నా చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కడియం కావ్య, అనీల్ కుమార్, మల్లురవి, రఘురామ్ రెడ్డి తదితరులు

# ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై25:** బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు చేయడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, కానీ తెలంగాణకు ఇవ్వకపోవడాన్ని ప్రశ్నిస్తున్నామని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిదంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ... విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేవలం ఏపికి మాత్రమే అమలు చేసేలా బడ్జెట్‌లో హామీలు,కేటాయింపులు ఉన్నాయన్నారు. తెలంగాణలోని పాత 9 జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాల కింద నిధులు ఇస్తామని చెప్పి దాని గురించి బడ్జెట్‌లో ఏమీ మాట్లాడలేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ప్రధాని మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖకు లేఖలు రాసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలపై బిజెపితో బిఆర్ఎస్ రాజీపడిందని విమర్శించారు. తెలంగాణకు న్యాయం జరిగే వరకు పార్లమెంట్‌లో పోరాడుతామని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని బిజెపి ఎంపీలు వమ్ము చేశారన్నారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ నుంచి ఇద్దరు ఉన్నప్పటికీ న్యాయం జరగలేదన్నారు. విభజన చట్టం 2014లో ఉంటే నాటి నుంచి లేని కేటాయింపులు ఈసారి బడ్జెట్‌లోనే ఎందుకు చేశారో చెప్పాలన్నారు. ప్రధాని కుర్చీని కాపాడుకోవడానికే నితీష్‌కు చెందిన బిహార్,చంద్రబాబుకు చెందిన ఏపీ రాష్ట్రాలకు న్యాయం చేశారని విమర్శించారు. బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు జరిగిన అన్యాయంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# చీల్చి చెండాడుతాం

>> మహిళలపట్ల కూడా చాలా విషయాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉండే..ఏదో కొత్తగా లక్ష కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు. అది ఆల్రెడీ ఉన్న స్కీమే..దురదృష్టం ఏంటంటే ..ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మేం కనీసం 6నెలల సమయం ఇవ్వాలనుకున్నాం. నేను కూడా పెద్దగా శాసనసభకు రాలేదు. కానీ ఈరోజు బడ్జెట్ చూస్తే ఏఒక్క పాలసీ ఫార్ములేషన్ జరగలేదు. రాష్ట్రానికి సంబంధించినటువంటి ఏఒక్క విషయంలో కూడా ఈఅర్భక ప్రభుత్వం ఇప్పటివరకు పాలసీ ఫార్ములేషన్ చేసినట్లుగా కనబడటం లేదన్నారు.

**ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం ...**

వ్యవసాయం విషయంలో మాకు స్పష్టమైన అవగాహన ఉండే. ఈరాష్ట్రంలో వ్యవస్థాయ స్థిరీకరణ జరగాలని,మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. వీళ్లేమో ఎగ్గొడుతామని చెబుతున్నారు. రైతులకు ఇచ్చిన డబ్బు పాడుచేసినం ..చెడగొట్టినం..దుర్వినియోగం చేసినం అనే పద్దతిలో దురదృష్టకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అంటే ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని తెలుస్తుంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్ సరఫరా చేయడం లేదు. నీళ్ల సరఫరా చేయడం లేదు. చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇంకా రైతుబంధు ,రైతుభరోసా ప్రస్తావన లేదు. రైతు భరోసా ఎప్పుడు వేస్తారని మా ఎమ్మెల్యేలు అరిస్తే కనీసం సమాధానం చెప్పడం లేదు. కాబట్టి రైతులను ,వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని కేసిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బడ్జెట్ ప్రసంగంలా లేదు..రాజకీయ ప్రసంగంలా ఉంది..**

ఇండస్ట్రియల్ పాలసీ ఏమిటీ..?ఏం లేదు వట్టిదే గ్యాస్ ..ట్రాష్. ఇదేదో స్టోరీ టెల్లింగ్‌లా ఉంది తప్పా ..బడ్జెట్‌లా లేదు. రాష్ట్రంలో వ్యవసాయ,పారిశ్రామిక, ఐటీ ఇంకా ఇతర అనేక పాలసీలు..పేదవర్గాలకు సంబంధించి పాలసీ ఏమిటీ ..?అనే ఒక్కదానిపై స్పష్టత లేదు. అంతవట్టిదే గ్యాస్, ట్రాషే. చిల్లరమల్లర ప్లాట్‌ఫామ్స్ స్పీచ్‌లాగా ఉంది తప్పా అది బడ్జెట్ ప్రసంగంలా లేదు. నిర్దిష్టంగా ఈపనిని మేం చేస్తాం..మాగోల్స్..మాటార్గెట్ ఇవి అనే పద్దతికానీ, పద్దుకానీ లేదు. ఇది పేదల బడ్జెట్ కాదు ..రైతుల బడ్జెట్‌కాదు ..ఎవరి బడ్జెటో రేపు మీకు విశ్లేషణలో తెలుస్తుంది. భవిష్యత్‌లో ప్రభుత్వాన్ని బ్రాహ్మండంగా చీల్చి చెండాడుతాం అని కెసిఆర్ పేర్కొన్నారు.

# భట్టి బడ్జెట్ విందుకు హాజరైన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై25:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,91,159 కోట్లతో కూడిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సాయంత్రం ప్రజా భవన్‌లో మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అధికారులకు విందు ఇచ్చారు. డిప్యూటీ సిఎం ఇచ్చిన బడ్జెట్ విందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

# మారిటానియాలో పడవబోల్తా, 15 మందిమృతి

**అబూజా, జులై 25:** ఆఫ్రికాలోని మారిటానియా సముద్రతీరంలో ఘోర బోటు ప్రమాదం జరిగింది. యూరప్ దిశగా వెళుతున్న బోటు బోల్తాపడి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 150 మంది గల్లంతయినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తాజాగా వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపింది. సుమారు 300 మంది వలసదారులతో వెళుతున్న బోటు మారిటానియా రాజధాని నాఖ్చోట్ సమీపంలో ప్రమాదవశాత్తూ బోలానతపడింది సమాచారం అందుకున్న కోస్టుగార్డు సిబ్బంది 120 మందిని రక్షించినట్లు బుధవారం ఐఒఎం ప్రకటన విడుదలచేసింది. దురదృష్టవశాత్తూ 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపింది. పశ్చిమ ఆఫ్రికాకు చెందిన వేలాదిమంది స్పెయిన్‌కు చెందిన కానరీ దీవులకు వలస వెళుతున్నారు. దీనికోసం చిన్న చిన్న చేపల బోట్ల ద్వారా అట్లాంటిక్ సముద్రంలోసెనెగల్ మార్గంలోప్రయాణించి మారిటానియాకు చేరుకుంటున్నారు. అక్కడినుంచి ఉత్తరదిక్కుగా ప్రయాణించి కానరీ దీవులు చేరుకుంటారు.

## వారం - వర్జ్యం

తేది : 26-07-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా.11.31
ఉత్తరాభాద్ర మ.2.29
వర్జ్యం రా.1.44-3.14
దు.ఉ.8.29-9.21, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.5.20-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృషభం :** పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం:** పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. సోదరుల నుండి కీలక సమాచారం.

**కర్కాటకం :** వ్యవహారాలలో అరోధాలు ఏర్పడిన అధిగమిస్తారు. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వృత్తి, ఉద్యోగాలలో పదోన్నతులు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సాయంతో తొలగించుకొంటారు.

**ధనుస్సు:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. బాకీలు వసులవుతాయి.

**మకరం:** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**కుంభం:**ఆర్థిక వ్యవహారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ధన, వస్తు లాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొత్తగా 'మహిళా శక్తి'

>> 15వ ఆర్థిక సంఘం కేటాయింపుల నుంచి నిధులను సమీకరించి తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా వేసవిలో ఎదుర్కొన్నామన్నారు. భవిష్యత్తులో అన్ని గ్రామాల ప్రజలకు నల్లాల ద్వారా రక్షిత మంచినీటి సదుపాయం కల్పిస్తామన్నారు.

**ఇందిరా మహిళా శక్తి పథకం**

తెలంగాణ ప్రభుత్వం 63లక్షల మహిలలను విజయవంతమైన వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే ధ్యేయంతో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని రూపకల్పన చేసిందని, స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం అనే మార్గాల ద్వారా లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఈ లక్ష్యం సాధిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్న తరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం యేటా 500 గ్రామీణ సంఘాలకు/ ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ చేపట్టి, రాబోయే 5 సంవత్సరాలలో 25వేల సంస్థలకు విస్తరింపచేయడానికి కృషి చేస్తామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రుణభీమా పథకాన్ని ఈ సంవత్సరం మార్చి నెలలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద సభ్యురాలు మరణించినప్పుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయడం జరుగుతుంది. దీని కోసం రూ.50.41కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. స్వయం సహాయ సంఘాల్లోని దాదాపు 63.86లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.10లక్షల జీవిత భీమా చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు స్కూల్ యూనిఫాంల కుట్టు చార్జీలను జతకు రూ.50రూపాయల నుంచి రూ.75 రూపాయలకు పెంచినట్లు, దీని వల్ల 29,680 మంది మహిళా సభ్యులకు సుమారు రూ.50కోట్లు రూపాయల లబ్ధి చేకూరుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. స్వయం సహాయక బృందాలలోని మహిళా సభ్యులు తయారు చేసే ఉత్పత్తుల విక్రయానికి మాదాపూర్‌లోని శిల్పారామం వద్ద డ్వాక్రా మహిళా బజార్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు, దీని కోసం సెర్ప్‌కు 3.20 ఎకరాల భూమిలో 106 దుకాణాలతో కూడిన నైట్‌బజారు కాంప్లెక్స్ ను అప్పగించామన్నారు.

F.No. A-45011/9/2017-Admin.I(LD)
**భారత ప్రభుత్వం**
**చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ**
**శాసన విభాగం**

లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ 05 మంది సెక్షన్ ఆఫీసర్ స్థాయి కన్సల్టెంట్లను ఒక సంవత్సరం పాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం చేయాలని ప్రతిపాదించింది. వివరాలు "రిక్రూట్‌మెంట్" హెడ్డింగ్ క్రింద http://legislative.gov.in/ మరియు DoP&T వెబ్‌సైట్ మరియు డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి మరియు అర్హతగల అభ్యర్థులు వార్తాపత్రికలో ఈ ప్రకటన ప్రచురించబడిన 15 రోజులలోగా వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్న సూచించిన ప్రొఫార్మాలో తమ దరఖాస్తును సమర్పించవచ్చు.

(భూపేంద్ర సింగ్ బిష్త్)
భారత ప్రభుత్వ అండర్ సెక్రెటరీ
శాసన విభాగం
రూమ్ నం. 412-B, "A" వింగ్
శాస్త్రిభవన్, న్యూఢిల్లీ-110001
CBC 24301/11/0002/2425 టెలి: 23385023.

**తెలంగాణ ప్రభుత్వం**
**సదాశివపేట మునిసిపాలిటీ కార్యాలయం, సంగారెడ్డి జిల్లా - T.S**
నెం. E1/670/2024-25 **కొటేషన్ ప్రకటన** తేది: 25.07.2024

| క్ర.సం. | ఐటమ్ యొక్క వివరణ | రిమార్క్యులు |
|---|---|---|
| 1) | సదాశివపేట మునిసిపాలిటీ కౌన్సిల్ హాల్ పునర్నిర్మాణం పని. | ఆసక్తి గల ఏజెన్సీలు కొటేషన్‌లు దాఖలు చేయవచ్చును |
| 2) | అదే మునిసిపాలిటీలో బసవచౌక్ & వివేకానంద విగ్రహం వద్ద స్టెయిన్‌లెస్ స్టీల్ గ్రిల్స్ సరఫరా, అందవేత & బిగింపు. | |
| 3) | అదే మునిసిపాలిటీలో వివిధ ప్రదేశాలలో బోర్ వెల్స్ యొక్క ఫ్లషింగ్. | |
| 4) | అదే మునిసిపాలిటీలో చేతితోపట్టుకొనే యంత్రాల సరఫరా, అందవేత,స్థాపన. | |
| 5) | అదే మునిసిపాలిటీలో హైడ్రాలిక్ నిచ్చెన సరఫరా, అందవేత. | |
| 6) | అదే మునిసిపాలిటీలో పారిశుధ్యవినియోగానికి జెట్టింగ్‌మెషీన్ సరఫరా,అందవేత. | |
| 7) | హరితహారం ఐటమ్‌లు(చీడ సంహారిణి, తవ్వకం, బుల్లెట్‌లు, గంపలు, పారలు, కమ్మకత్తులు వగైరాలు) సరఫరా, అందవేత. | |
| 8) | అదే మునిసిపాలిటీలో ఐరన్ గ్రిల్ ర్యాక్స్ సరఫరా, అందవేత. | |
| 9) | వివిధ చోట్ల స్టక్ అయిపోయివున్న 1-HP & 1.5 HP మోటార్‌ల తొలగింపు | |

కార్యాలయం నోటీస్ బోర్డ్‌పై ఐటమ్‌ల వివరమైన వివరాలు చేర్చబడినవి.

**"ఇ"-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

MGF నిధుల క్రింద FY 2024-25 పై సదాశివపేట మునిసిపాలిటీలో ఔట్ సోర్సింగ్ కార్మికులను పనులకు నియామకానికి టెండర్లు కోరబడుతున్నవి. క్రింద వివరాలు చూపబడినవి.

| క్ర.సం. | పని వివరణ |
|---|---|
| 1 | సదాశివపేటలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 9 నెలల కొరకు కార్యాలయం, కంప్యూటర్ సెక్షన్‌లో పనికి, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన అర్హత గల కంప్యూటర్ ఆపరేటర్లు ఆఫీస్ అసిస్టెంట్‌ల సరఫరా. |
| 2 | 2024-25 మునిసిపల్ సాధారణ నిధుల క్రింద ఈ మునిసిపాలిటీలో 2024-25 ఆ ఆర్థి సంవత్సరంలో 9 నెలల కాలానికి ఔట్ సోర్సింగ్ ప్రతిపాదిక క్రింద నీటి సరఫరా & విద్యుత్ వింగ్‌లో పని నిమిత్తం (26) నం॥లు పురుష కార్మికుల మంది సరఫరా. |

దాఖలుకు ప్రారంభ తేదీ/సమయం : తేది: 25.07.2024 సా.5.30గం. నుండి.
దాఖలుకు ముగింపు తేదీ, సమయం : తేది: 29.07.2024 ఉ.11.30గం. వరకు.
కొటేషన్‌లు/టెండర్‌లు తెరచుట : తేది: 29.07.2024 మ.1.00గం. వద్ద.

తదుపరి వివరాలు "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. పనుల ఒక్క డౌన్‌లోడింగ్ 25-07-2024 సా.5.00గం. నుండి ఆపై ప్రారంభం.
సంప్రదించవలసినవారి వివరాలు : ది మునిసిపల్ కమిషనర్, సదాశివపేట మునిసిపాలిటీ, సెల్ నెం: 9849905918, 7331123024. ఇ-మెయిల్ : mc sadasivpet@yahoo.com

సం/-. కమిషనర్, సదాశివపేట మునిసిపాలిటీ.
DIPR.No.2111-PP/CL/Advt/1/2024-25 తేదీ: 25.07.2024

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఎదుట బెంచ్
హైదరాబాద్ వద్ద
**C.A. NO.40/66/HDB/2024**
కంపెనీల చట్టం **2013 (2013** యొక్క **18)** యొక్క విషయంలో
**2013** కంపెనీల చట్టం యొక్క సెక్షన్ **66** యొక్క విషయంలో చదువబడే
**2016** నిబంధనలు (కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్ యొక్క తగ్గింపు కొరకు పద్ధతి)
ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క నిబంధన **2**
మరియు
సదరు చట్టం మరియు నిబంధనలు యొక్క అన్ని ఇతర వర్తించే ఏర్పాట్లు
మరియు
షేర్ కేపిటల్ యొక్క తగ్గింపు యొక్క విషయంలో
యొక్క
**ESOFT కన్సల్టింగ్ లిమిటెడ్**

**M/S. ESOFT** కన్సల్టింగ్ లిమిటెడ్ 500081 ఇండియా తెలంగాణ హైదరాబాద్, శేరిలింగంపల్లి, మాధాపూర్, గఫూర్‌నగర్, సర్వే నం॥లు 8 మరియు 9 పార్ట్, శిల్పివ్యాలీ, ప్లాట్ నం.12, 3వ అంతస్తు వద్ద నమోదిత కార్యాలయం కలిగి మరియు CIN: U72200TG1998PLC029491 కలిగి వుండి 1956 కంపెనీల చట్టం యొక్క ఏర్పాట్ల క్రింద 27-05-1998న ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ మరియు దాని డైరక్టర్ చింతం రవి తేజ (DIN: 08663700) ఇ-మెయిల్ : raviteja@consultesoft.com, ఫోన్: 9390705686 ప్రాతినిధ్యంచే.

...అప్లికెంట్ కంపెనీ

**నోటీస్ యొక్క ప్రచురణ నిబంధన 3(3) క్రింద ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (కంపెనీ యొక్క షేర్ కేపిటల్ యొక్క తగ్గింపు కొరకు విధానం) నిబంధనలు 2016**

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ వారికి హైదరాబాద్ వద్ద షేర్ క్యాపిటల్ తగ్గింపు నిర్ధారణ కొరకు 26వ రోజు జూన్, 2024న 2013 కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 66 క్రింద ఒక కంపెనీ దరఖాస్తు మరియు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క నిబంధన 2 (కంపెనీ యొక్క షేర్ క్యేపిటల్ యొక్క తగ్గింపు కొరకు పద్ధతి) నిబంధనలు 2016, కంపెనీ దరఖాస్తు నం. CA.No.40/66/2024 కలిగి వున్నది సమర్పించడమైనది. దానిని పైన పేర్కొనబడిన కంపెనీ యొక్క షేర్ కేపిటల్ రూ.8,16,24,700/- (రూపాయలు ఎనిమిది కోట్ల పదహారు లక్షల ఇరవై నాలుగు వేల మరియు ఏడు వందలు మాత్రమే) రూ.81,62,470 (ఎనభై ఒక్క లక్షల అరవై రెండు వేల నాలుగు వందల మరియు డెబ్బై)గా విభజింపబడి, పూర్తిగా పెయిడ్‌అప్ ఈక్విటీ వాటాలు యొక్క రూ.10/- (రూపాయలు పది మాత్రమే) ఒక్కొక్కటి రూ.81,62,470/- (రూపాయలు ఎనభై ఒక్క లక్ష అరవై రెండు వేల నాలుగు వందల మరియు డెబ్బై మాత్రమే) 8,16,247గా విభజింపబడి (ఎనిమిది లక్షల పదహారు వేల రెండు వందల మరియు నలభై ఏడు) పూర్తిగా పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్‌లు రూ.10/- (రూపాయలు పది మాత్రమే) ఒక్కొక్కటి ప్రస్తుతం వున్న పెయిడ్‌అప్ షేర్ క్యాపిటల్ యొక్క 90% తగ్గింపుగా, రూ.7,34,62,230/- (ఏడు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల రెండు వందల మరియు ముప్పై మాత్రమే) మొత్తం తగ్గింపు చేస్తూ మరియు దాన్ని కంపెనీకి పేరుకొన్న నష్టాల సెట్టింగ్ ఆఫ్‌కు ఉపయోగిస్తూ, 73,46,223 (డెబ్బై మూడు లక్షల నలభై ఆరువేల రెండు వందల ఇరవై మూడు) యొక్క మొత్తం రద్దు మరియు ముగింపు మరియు పూర్తి పెయిడ్‌అప్ ఒక్కొక్క ఈక్విటీ షేర్‌లు రూ.10/- (రూపాయలు పది మాత్రమే). ఆ విషయం గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ హైదరాబాద్ వారి ఎదుట హియరింగ్‌కు 19వ తేదీ జులై 2024న వచ్చింది. దానిపై గౌరవనీయ ట్రిబ్యునల్ వారు అప్లికెంట్ కంపెనీని ఇంటర్-ఏలియాగా అప్లికెంట్ కంపెనీని పత్రికా ప్రచురణ జారీ చేయవలసినదిగా ఆదేశిస్తూ హియరింగ్‌కు తరువాతి తేది 4వ రోజు నవంబరు 2024గా ఆదేశించారు (04-11-2024).

వ్యక్తిగత క్రెడిటార్‌లకు నోటీస్‌లు జారీచేయడమైనది. కంపెనీచే 11వ రోజు జూన్ 2024న తయారు అయిన క్రెడిటార్‌ల జాబితా కంపెనీ నమోదిత కార్యాలయంలో తనిఖీ నిమిత్తం సోమవారం నుండి శుక్రవారం మధ్యలో ఉ.11.00 నుండి సా.4.00గం. వరకు అన్ని పని రోజులలో అందుబాటులో ఉంచడమైనది.

కంపెనీ యొక్క ఏ క్రెడిటార్‌కైనా దరఖాస్తుకు లేదా క్రెడిటార్ జాబితా వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే, వాటిని (సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో సహా) వారి పేరు చిరునామా వివరాలతో మరియు వారి అధీకృత ప్రతినిధి పేరు, చిరునామాతో సహా క్రింది సంతకందారునికి నమోదిత కంపెనీ కార్యాలయానికి ఈ నోటీస్ తేదీ యొక్క మూడు నెలలలోపుగా పంపవలెను.

పైన పేర్కొన్న కాలంలో ఎటువంటి అభ్యంతరం అందకపోతే, క్రెడిటార్‌ల జాబితాలోని ఎంట్రీలు అన్నీ కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్ తగ్గించే దరఖాస్తు విషయంలో యదార్థమైనదిగా పరిగణింపబడుతుంది.

ఇందుమూలముగా హియరింగ్ 4వ రోజు నవంబరు 2024 నిర్ణయింపబడిందని ఆ రోజు ట్రిబ్యునల్ దరఖాస్తు వింటుందని కూడా గమనించవలెను. ఒకవేళ ఎవరైనా క్రెడిటార్ హియరింగ్‌కు హాజరయ్యే ఉద్దేశం వుంటే వారు వారి అభ్యంతరాలతో సహా, అర్థించవలసి వుంటుంది.

ESOFT కన్సల్టింగ్ లిమిటెడ్ కొరకు
చింతం రవి తేజ
డైరక్టర్
DIN: 08663700
తేది : 25.07.2024
ప్రదేశం : హైదరాబాద్

**ఆన్‌లైన్ ఇ.-వేలం ఆస్తి అమ్మకం**
**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 27 BKC, C-27, G-బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (E), ముంబై-400051
బ్రాంచ్ ఆఫీస్: కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, #6-3-1109/1, 2వ అంతస్తు, వెస్ట్ వింగ్, జ్యువెల్ పావనీ టవర్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082.
**స్థిరాస్తుల విక్రయానికి సంబంధించిన విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 యొక్క స్థిరాస్తుల యొక్క విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002 యొక్క నిబంధనలు 9(1) ఏర్పాటుతో నిబంధన 8(5)తో చదువబడే చట్టం క్రింద.
**"బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" (ఇకపై నుండి "BHFL"గా రిఫర్ చేయబడుతుంది)** ద్వారా పరిమితమైన కోటక్ మహీంద్రా బ్యాంక్‌కు అనుకూలంగా రుణాన్ని అప్పగించిన తర్వాత ఇకపై **"బ్యాంక్/KMBL/సెక్యూర్డ్ క్రెడిటర్‌గా సూచించబడుతుంది"** దిగువ వివరించిన స్థిరాస్తి (ఇకపై సురక్షిత ఆస్తి అని పిలవబడుతుంది) యొక్క భౌతిక సంబంధమైన స్వాధీనం 27.12.2023న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడింది/ఛార్జ్ చేయబడింది.
బ్యాంకు ఈ-విద్యారంగం ద్వారా సురక్షితమైన ఆస్తిని విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు సాధారణంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు)కి నోటీసు ఇవ్వబడింది. 2002 సర్ఫాసీ చట్టం ప్రకారం "ఏది ఎక్కడ ఏలా ఉన్నది అక్కడ అలా, ఏది ఎలా ఉన్నది, అక్కడ అలా" పద్ధతిపై రూ.1,69,84,781/- (రూపాయలు ఒక కోటి అరవై తొమ్మిది లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) 23.07.2024తో పాటు భవిష్యత్తులో వర్తించే వడ్డీతో పాటుగా, రుణ ఖాతా నం. 400ZLT0103320692; M/S రుహీకా ఎంటర్‌ప్రైజెస్ ద్వారా రుణం పొందబడింది, MR. అంగలూరి లక్ష్మీనాథ్ & శ్రీమతి ప్రసాదపు గీత, దిగువ వివరాల ప్రకారం:

| ముఖ్యమైనవి | వివరాలు |
|---|---|
| వేలం యొక్క తేది | **04.09.2024** |
| వేలం యొక్క సమయం | ఉ.12.00 గం. మ.1.00 గం. మధ్య 5 నిమిషాల పరిమితి లేని పొడిగింపుతో |
| రిజర్వ్ ప్రైస్ | రూ.1,20,00,000/- (రూపాయలు ఒక్క కోటి ఇరవై లక్షలు మాత్రమే) |
| బయానా (EMD) | రూ.12,00,000/- (రూపాయలు పన్నెండు లక్షలు మాత్రమే) |
| బయానా KYCతో దాఖలుకు చివరి తేదీ | **03.09.2024** సా.5.00 గం.ల వరకు (ఐఎస్‌టి) |
| సెక్యూర్డ్ ఆస్తి వివరణ | **ఆస్తి నం.1** -ఫ్లాట్ బేరింగ్ నం.201 యొక్క పశ్చిమ వైపు భాగం యొక్క మొత్తం భాగం అదంతా. కొత్త మునిసిపల్ నెం.1-8-153/1/201తో అంచనా వేయబడింది. అమ్మాన్ ఆర్కేడ్ భవనంలోని రెండవ అంతస్తులో మునిసిపల్ నెం.1-8-153/1 ప్లాట్ నెం.142/A, 33 చదరపు గజాలు లేదా 27.58 చ.మీ.లు (361 చ.గజాలలో) బిల్ట్ అప్ ఏరియా (1475 చ.అడుగులు)తో విభజించబడినది సికింద్రాబాద్ పెండర్‌ఘాస్ట్ రోడ్ వద్ద ఉంది. సరిహద్దులుగా: తూర్పు: ఫ్లాట్ 202 యొక్క తూర్పు భాగం, పశ్చిమం: పొరుగువారి ఆస్తి, ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: రహదారి. **ఆస్తి నం.2** - అన్నిటికి ఆ భాగం మరియు ఫ్లాట్ నం.202, కొత్త మునిసిపల్ నెం.1-8-153/1/202తో అంచనా వేయబడింది. భవనంలోని రెండవ అంతస్తులో మునిసిపల్ నెం.1-8-153/1/202 ప్లాట్ నెం.142/A, భూమి యొక్క విభజించబడని వాటా 39 చ.గజాలు లేదా 32.6 చ.మీటర్లు (361 చదరపు గజాల వెలుపల) 1675 చదరపు అడుగుల నిర్మిత (ప్రాంతంతోసహా) నిర్మించబడిన విస్తీర్ణంలో సికిందరాబాద్ పెండెర్‌ఘాస్ట్ రోడ్ వద్ద ఉంది. సరిహద్దులుగా: తూర్పు: రహదారి, పడమర: ఫ్లాట్ 202 యొక్క పశ్చిమ భాగం, ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: రహదారి. |
| తెలిసిన చిక్కులు | లేవు |

సెక్యూర్డ్ అసెట్‌ను రీడీమ్ చేయడానికి, అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8లోని నిబంధనలకు రుణగ్రహీతల శ్రద్ధ ఆహ్వానించబడింది. ప్రత్యేకంగా మరియు పబ్లిక్‌గా రుణగ్రహీతలు వేలంలో ఉంటే దయచేసి గమనించండి ఇక్కడ షెడ్యూల్ చేయబడినవి ఏ కారణం చేతనైనా విఫలమవుతాయి, అప్పుడు సురక్షితమైన రుణదాత ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం ద్వారా భద్రతా ఆసక్తిని అమలు చేయవచ్చు. విక్రయంలో ఉన్న ఆస్తులకు సంబంధించి ఏదైనా స్పష్టత/అవసరం ఉన్నట్లయితే, బిడ్డర్ MRని సంప్రదించవచ్చు. **సతీష్ నార్ల (+91 7396747575), MR. గోవిందా పోడర్ (+91 +91 9073697729) & MR. రవికాంత్ G V (+91 8688131208). బిడ్డర్ బ్యాంక్ యొక్క** IVR నంబర్‌ను కూడా **సంప్రదించవచ్చు. (+91-9152219751)** స్పష్టీకరణల కోసం. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి బ్యాంక్ వెబ్‌సైట్ I.Eలో అందించబడిన HTTPS://WWW.KOTAK.COM/EN/BANK-AUCTIONS.HTML లింక్‌ని చూడండి. WWW.KOTAK.COMAND లేదా HTTP://BANKAUCTIONS.IN/లో

**తేదీ: 26.07.2024 స్థలం: సికింద్రాబాద్** అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోనివే!

## హామీలన్ని మరిచారు.. మండిపడిన బిజెపి ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలేవి అమలుకు నోచుకోనివే అని నిజామబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నాం చేయాలన్న దురాలోచనతో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావన లేదన్నారు. నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రస్తావన లేదన్నారు.

**ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది : పాయల్ శంకర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తుంటే ప్రజలను మరోసారి మోసం చేసేదిగానే ఉందని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు వివిధ బ్యాంకుల్లో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చుకున్నారని, అందుకు మహిళా సంఘాలు బ్యాంకుల వడ్డీతో సహా చెల్లిస్తున్నాయన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు అంటూ ఎన్నికల సమయంలో ప్రకటించిందని,, ఎన్నికల సమయంలో 93లక్షల ఇండ్లకు అని ప్రకటించారని, ఇప్పుడు 36లక్షల ఇండ్లకే అంటూ మాట మార్చడం దారుణం అన్నారు.

**అన్నివర్గాలను నిరాశపరిచింది: ఎన్వీ సుభాష్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను తీవ్ర నిరాశ పరిచిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. సంక్షేమాన్ని నీరుగార్చేలా, అభివృద్ధిని ఆగమ్య గోచరంగా మర్చి వేసేలా చేసిందన్నారు.

**మహిళలకు ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేశారు: డా.శిల్పారెడ్డి**

బడ్జెట్‌లో మహిళా లోకంపై చిన్నచూపు ఇచ్చిన గ్యారంటీలు గాలికి వదిలి అన్యాయం చేశారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి అన్నారు. మహిళలకు 4000 వేలు పెన్షన్ ఎప్పటినుంచి ఇస్తారో చెప్పలేదన్నారు.



## కాంగ్రెస్, రాష్ట్ర బడ్జెట్ అంటే గాడిద గుడ్డేనా?

**కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్, రాష్ట్ర బడ్జెట్ గాడిద గుడ్డేనా అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో, కాంగ్రెస్ ఇచ్చిన హామిలన్ని అమలు చేయడం అంతే నిజమని, దానికి బడ్జెట్ నిదర్శనం అన్నారు. భట్టి విక్రమార్క చదివింది ఆర్థిక బడ్జెట్టా లేదంటే అప్పుల పత్రమా అంటూ ప్రశ్నించారు. అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తుస్తున్నారా అన్నారు. అప్పులు ఉన్న విషయం మీకు తెలిసి కూడా ఆరు గ్యారెంటీలచ్చిన మీరు వాటన్నింటికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుంచి సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో లెక్కాపత్రం చూపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సర్కారి భూములన్ని అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా అన్నారు. మూసి రివర్ ఫ్రంట్‌కు బడ్జెట్ ఏది అన్నారు. రంజాన్ వేడుకులకు రూ.33 కోట్లు కేటాయించారని, హిందువుల పండగలకు నయాపైసా లేదన్నారు. రుణామాఫీ వల్ల రైతులకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు రాలేదని, రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్, రాష్ట్ర బడ్జెట్‌లో ఏ ఒక్క జిల్లా, నియోజకవర్గం ప్రస్తావన చేయలేదన్నారు. దీనికి సమాధానం ఏం చెప్తారన్నారు.

## జాబ్ క్యాలెండర్, రైతు భరోసా గైడ్‌లైన్స్‌పై అసెంబ్లీలో చర్చ

**ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం తర్వాత ఆగస్టు 1న కేబినెట్ భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** ఆగస్టు 1వ తేదిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు మంత్రి మండలి సమావేశం జరగనుంది. ప్రస్తుతం జరుగుతోన్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 2వ తేదీన ముగియనున్నాయి. గురువారం డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలతో 2024-25 ఆర్థిక సం వత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టగా... బడ్జెట్‌పై చర్చ అనంతరం ద్రవ్య వినిమయ బిల్లుకు ఈనెల 31వ తేదీన అసెంబ్లీ ఆమోదం తెలపనుంది. అనంతరం ఆగస్టు 2వ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. అయితే, అసెంబ్లీ సమా వేశాల ముగింపునకు ఒక్క రోజు ముందే తెలంగాణ కేబినెట్ భేటీ కానుండటం ఆసక్తిగా మారింది. ఈ భేటీకి సంబంధించిన అజెండా ఏంటన్నది తెలియనప్పటికీ, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా గైడ్‌లైన్స్‌కు సంబంధించిన అంశాలపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం.

## ఘట్‌కేసర్-రాయగిరి ఎంఎంటిఎస్ ఏర్పాటుకు చర్యలు

**అంచనా వ్యయం రూ.412 కోట్లు..**
**60 ఎకరాల భూసేకరణ**

**ఘట్‌కేసర్, జులై 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ నుంచి రాయగిరి (యాదాద్రి) వరకు ఎంఎంటీఎస్ రైలు మార్గం విస్తరణకు రైల్వేశాఖ చర్యలు మొదలుపెట్టింది. 33 కిలోమీటర్ల మేర డబుల్ రైలు మార్గం నిర్మించేందుకు 60 ఎకరాల భూమి అవసరం ఉంటుందని గతంలోనే రైల్వే అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఏడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్-రాయగిరి ఎంఎంటీఎస్ రైలు మార్గం విస్తరణ పనులు కేంద్రం నిర్ణయంతో ఎట్టకేలకు మందుకు వెళ్లనున్నాయి. 2016-17 సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం ద్వారా ఈమార్గం రూ.330 కోట్లతో నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. ఎంఎంటీఎస్ రెండోదశలో ఘట్‌కేసర్ నుంచి లింగంపల్లి వరకు నిర్మించి పెండింగ్‌లో ఉన్న లైనుపై ఎట్టకేలకు ఎంఎంటీఎస్ రైలును గత మార్చిలో ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం సికింద్రాబాద్ నుంచి ఘట్‌కేసర్ మీదుగా యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైలు సేవలు అందుబాటులోకి తేవాలని ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈలైనుపై గత ఏడేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఎంఎంటీఎస్ సేవలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకుండానే పనులు చేపట్టేందుకు గత సంవత్సరం నిర్ణయం తీసుకొని భూసేకరణకు టెండర్లు పిలవాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఏడు సంవత్సరాలుగా ప్రాజెక్టు మంజూరై పెండింగ్‌లో ఉండటంతో రూ.82 కోట్లు అంచనా వ్యయం పెరిగిపోయింది. రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) ద్వారా అంచనా వ్యయం రూ.412 కోట్లతో పనులు చేసేందుకు భూసేకరణకు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ మార్కెటింగ్ కార్యాలయం - హైదరాబాద్. - #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. (TS), ఫోన్ నెం.040-29701389
రిఫరెన్స్ నెం: NFL/ZOHYD/ABD/సీడ్ ట్రేడింగ్ 2024-25/01 తేది : 26.07.2024
**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన**
**సర్టిఫైడ్ వరి వంగడాల యొక్క కొనుగోలు కొరకు (ఇ-టెండర్)**
NFL, 2024-25 రబీకి, కొత్త సర్టిఫైడ్ వరి వంగడాలు సరఫరా నిమిత్తం తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు యొక్క విత్తన ఉత్పత్తి యూనిట్‌ల నుండి తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో మార్కెటింగ్ కొరకు ఇ-టెండర్ ఆహ్వానిస్తోంది. వివరాలకు వెబ్‌సైట్: https://etenders.gov.in/eprocure/app (ఇ-టెండరింగ్) మరియు www.nationalfertilizers.com (హోమ్‌పేజ్) దర్శించండి. ఇ-టెండరింగ్ విధానానికి అనుగుణంగా టెండర్ డాక్యుమెంట్‌ల బిడ్ దాఖలుకు చివరి తేదీ: 21.08.2024 మ.13.00 గం. వరకు. ఈ టెండర్‌కు ఏవైనా సవరణ(లు) మా వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రచురించబడును.
ఏ టెండర్ లేదా అన్ని టెండర్‌లు అంగీకారం/తిరస్కారంకు NFLకు హక్కు రిజర్వ్ అయి ఉన్నది.
జోనల్ మేనేజర్ (మార్కెటింగ్)
**NFL : ఒక నవరత్న కంపెనీ**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 591 of 2023**
Between
HDFC Bank Ltd ... Applicant
and
M/s. K S Engineers & Ors ... Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mr. K S Engineers,** Office at # G 131, Madhura Nagar, Opp. Krishnakanth Park Lane, Yousufguda, Hyderabad - 500038. Rep by its partner Mr. Satish Kanuri **(Defendant No.1).....Defendant/s**
Please take the summons in the above **O.A. No. 591/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 24,57,895.38/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Daily, newspaper and posted the matter to **23-09-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **23.09.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day **05th day of July, 2024.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**




వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్ని సాధించలేరు.

-మెకాలే

# రైతే రాజు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి బడ్జెట్‌ను మూడు కీలకాంశాల ఆధారంగానే రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు కొత్తసంవత్సర బడ్జెట్‌ను రెవెన్యూ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో గురువారం ప్రవేశ పెట్టారు. రైతే రాజు, రైతు సంక్షేమమే మాకు ముఖ్యం, రైతును అన్నివిధాలా ఆదుకుంటామని పదేపదే చెపుతూ వచ్చిన పాలకులు అనుకున్నట్లుగానే బడ్జెట్‌లో సింహ భాగం కేటాయింపులు జరిపారు. వ్యవసాయ రంగానికి 72,659 కోట్లు కేటాయించి మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పే ప్రయత్నంచేసారు. వ్యవసాయానికి అనుబంధంగానే ఉన్న ఉద్యానవన శాఖకు 737 కోట్లు, పశుసంవర్థకశాఖకు 1980 కోట్లు కేటాయించారు. గ్రామీణపాడిపరిశ్రమ అభివృద్ధికి తమవంతుగా అన్నట్లు సాయం జరిగిందనే చెప్పాలి. ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినా విద్య,వైద్యం, సాగు,తాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగాలకు ఆ తర్వాతనే సంక్షేమరంగానికి ప్రాధాన్యతనిస్తుంటాయి. ఈసారి రేవంత్ ప్రభుత్వం వ్యవసాయరంగం తర్వాత ఎక్కువగా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. షెడ్యూల్డు కులాల సంక్షేమానికి బడ్జెట్‌లో 33,124 కోట్లు కేటాయించడం, ఎస్టీ సంక్షేమానికి కూడా 17,056 కోట్లు కేటాయించిన ప్రభుత్వం మైనార్టీలను కూడా ఎక్కడా విస్మరించలేదన్న జాగ్రత్తలు తీసుకుంది. మైనార్టీ సంక్షేమానికి 3003కోట్లు, బిసి సంక్షేమానికి 9200 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కారు ఇక తర్వాత గ్రామీణ తెలంగాణకుఅత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందనే చెప్పాలి. పంచాయితీల పరిపుష్టి, గ్రామసీమల అభివృద్ధి కాంగ్రెస్ నినాదం అని పదేపదే ఎన్నికల్లో ప్రచారంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి 29,816 కోట్లు కేటాయించి గ్రామసీమలపై తమకు ఉన్న మక్కువ ఇదేనని సందేశం ఇచ్చింది. వెనుకబడిన తరగతులకు కేటాయింపులు పెంచాలి, రిజర్వేషన్‌కోటాను పెంచాలని పదేపదే వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా ఆ వర్గాల్లో ఎక్కడా విమర్శలు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు బడ్జెట్ కేటాయింపులు చెపుతున్నాయి.వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 9200 కోట్లు కేటాయించారు. వైద్యఆరోగ్య రంగాన్ని మరింతగా పటిష్టంచేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాదికంటే కొంత మేర పెరిగినట్లు కనిపించినా గ్రామీణ తెలంగాణలో వైద్యఆరోగ్యరంగాన్ని మరింతగా పటిష్టంచేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని పత్యేకించి చెప్పనవసరం లేదు. మూడో ప్రాధాన్యతారంగం కింద ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు 16,410 కోట్లుకేటాయించారు. విద్యుత్ కోతలు లేని ప్రభుత్వంగా కొనసాగిస్తామని చెపుతున్న సర్కారు భవిష్యత్తులో ఏవిధివిధానాలు అనుసరిస్తుందనది వేచిచూడాలి. ఇక సాగునీటి రంగానికి 22,301 కోట్లు కేటాయింపులు కొంతమేర పర్వాలేదనిపించింది. వ్యవసాయరంగంతోపాటే రైతాంగానికి అత్యంత కీలకమైన సాగునీటిరంగం రెండోప్రాధాన్యంగా గుర్తించాల్సి ఉంది. సాటునీటికి కొరతలేని వ్యవస్థను నిర్మించాల్సి న ప్రధాన బాధ్యత పాలకులపై ఉంది. ప్రాథమిక స్థాయినుంచి ప్రభుత్వపరిధిలోని విద్యారంగాన్ని ఆమూలాగ్రం ప్రక్షాళన చేయాల్సి న అవసరం ఎంతో ఉంది. ఇందుకోసం ఈసారి బడ్జెట్‌లో రేవంత్ సర్కార్ 21,292 కోట్లు కేటాయించింది. గడచిన పదేళ్లలో ఉన్నత విద్యాసంస్థలు అనేకం వచ్చాయి. కొత్తరాష్ట్రానికి కొత్తయూనివర్సిటీల స్థాపన కూడా జరిగింది. విద్యావ్యవస్థలో ఆమూలాగ్రంమార్పులు రాకపోతే భావితరానికి ముప్పు ఎదురవుతుందన్నది ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దీనికితోడు ఎన్నికల హామీల్లో గృహలక్ష్మి, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలతోపాటు పింఛన్లు కూడా నాలుగువేలకు పెంచుతామని రేవంత్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్లకోసం 723 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ఉచితవిద్యుత్‌కు 2418 కోట్లు కేటాయించింది. ఇక ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరాలసరసనచేరిన గ్రేటర్ హైదరాబాద్‌నగరాభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించింది. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు 100కోట్లు,కేటాయించడంతోపాటు మూసీరివర్ ఫ్రంట్ ఆధునీకరణకుఏకంగా 1500 కోట్లకుపైగానే టాయింపులు జరిపారు.మెట్రోకారిడార్ల విస్తరణకోసం 24వేలకోట్లకుపైగా కేటాయింపులు జరపడం రవాణా వ్యవస్థను గ్రేటర్‌కు అనుసంధానం చేసే లక్ష్యంకనిపిం చింది. రీజినల్ రింగ్ రోడ్ల విస్తరణకు కేటాయింపులు పెరిగాయి. ట్రిపుల్ ఆర్ ఉత్తరప్రాంత అభివృద్ధికి 13వేల కోట్లు, దక్షిణప్రాంతానికి 13వేల కోట్లు ఖర్చుచేస్తామని ప్రకటించిన సర్కారు ఇందుకోసం తొలుత 1525 కోట్లనుప్రతిపాదించడం గమనార్హం. అన్నింటికంటే ముఖ్యంగా గ్రేటర్ తాగునీటి అవసరాలకోసం 3385 కోట్లుకేటాయింపులు జరిపారు. మహానగరంలో సామాన్య, మధ్యతరగతికి అందుబాటులో శాటిలైట్ టౌన్‌షిప్‌లు తెస్తామని ప్రకటించారు. ఐటి కారిడార్, పారిశ్రామిక కారిడార్లు విస్తృతంగా పెరుగుతున్న క్రమంలో మహానగ రంలో ఉద్యోగార్థులకు ఇలాంటి టౌన్ షిప్‌లు ఎంతో అవసరం అని చెప్పక తప్పదు. మొత్తంగా చూస్తే ఎన్నికల్లో ప్రకటించిన హామీల్లో ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్లకు మాత్రమే కేటాయింపులు కనిపిస్తున్నాయి. వృద్ధులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెంచిన పింఛన్లను ఈ బడ్జెట్‌లోప్రస్తావించలేదు. మొత్తంగాచూస్తే బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగం వ్యవసాయానికి కేటాయింపులు జరిపి తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ప్రయత్నాలుచేసిందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.



ఔను మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.

సోక్రటీస్



అస్పృశ్యత ఒకపాపం. నికృష్టమైన నేరం, ఈ పామును తొందరగా చంపకుంటే, అది హిందూ మతాన్నే మింగేస్తుంది.

మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అధ్యక్ష పోటీలో కమలాహారిస్!

అమెరికా ప్రెసిడెంట్ జోబైడెన్ తనకున్న అనేక బలహీనతల వలన, డెమోక్రాట్ల సలహా మేరకు ఎన్నికల పోటీ నుండి విరమించి, తన వైస్‌ప్రెసిడెంట్ అయిన కమలా హారిస్‌ను ప్రెసిడెంట్ పదవికి ప్రతిపాదించడం ముదావహం. దీనితో బుల్లెట్టు గాయం కారణంగా ఇంకా ఎక్కువ ప్రజాదరణ పొందుతున్న డొనాల్డ్ ట్రంప్ గొంతులో వెలక్కాయ పడినట్లేననిపిస్తోంది. హారిస్ కూడా తన అభ్యర్థిత్వాన్ని సవాలుగా స్వీకరించి ప్రజల మనసులను గెలుచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. డెమొక్రాట్లు కూడా తమ సపోర్ట్‌ను తక్కువ చేయకుండా సహకరిస్తున్నారు. రేపు నవంబర్ ఎన్నికలలో ఎవరు గెలుస్తారో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. కమల ఎన్నికయితే మాతృదేశం అయిన భారత్‌తో సత్సంబంధాలు మరింత ధృడపడతాయని ఆశిద్దాం..

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### పునరాలోచన చేయాలి

ఎంబిబిఎస్ బిడిఎస్ అడ్మిషన్ల కొరకు నీట్ ఎగ్జామినేషన్ లీకేజ్‌పై సుప్రీం కోర్టుతీర్పు చాలా విడ్డూరంగానూ విచిత్రంగానూ అనిపిస్తూ ఉంది. కోర్టులు కాగితాలు బేస్ చేసుకొని తీర్పు నివ్వడం ఆనాటి నుండి ఈనాటి వరకు జరుగుతూ వచ్చింది.ప్రభుత్వం ఈవిషయంలో చిత్తశుద్ధితో ఆలోచించాలి. లీకైన నీట్ ఎగ్జామినేషన్ ఆధారంగా కాకుండా ఇంటర్మీడియేట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా లేదా ఇంకే ప్రత్యామ్నాయ ప్రతిభా పాటవాలు ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### రహదారుల మరమ్మత్తులకు వినియోగించాలి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రంలోని ఎనిమిది వెనుకబడిన జిల్లాలకు రూ.50కోట్ల చొప్పున కేటాయించడం హర్షణీయం. వెంటనే ఆ నిధుల మొత్తాన్ని ఛిద్రమైన రహదారుల మరమ్మత్తులకు వినియోగించాలి. కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకుంటూ నియమ నిబంధనలను పాటిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మన పార్లమెంట్ సభ్యులు మరిన్ని నిధుల కోసం గట్టి ప్రయత్నం చేయాలి. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు అంతకు మించి మరోమార్గం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎపి ఆర్థిక ప్రగతికి జవసత్వాలు

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ద్వారా తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న రాష్ట్రానికి కొత్త జవసత్వాలు సంతరించుకున్నాయి. ఎపి రాజధాని అమరావతి అభివృద్ధికి ఈ ఆర్థికసంవత్సరానికి రూ.15వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ రానున్న సంవత్సరాల్లో కూడా మరిన్ని నిధులువిడుదల చేస్తామని ప్రకటించడం హర్షణీయం. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు కల్పించేందుకు విశాఖ-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడర్ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని ప్రకటించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశారు.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### అతివృష్టి బాధితులను ఆదుకోవాలి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతాంగం నష్టపోయింది. మాగాణి పొలాలు నీట మునిగాయి. నీరు నిలిచి పత్తిపంట దెబ్బతింది.దీంతో బెండ,దోస, బీర మొదలైన కూరగాయల పంటలకు ఈ వర్షాలు చెరుపు చేశాయి. భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు విపత్తు నిధి నుంచి తక్షణసాయం అందించాలి. నీటమునిగిన ఇళ్లకు ఉపాధి కోల్పోయినవారిని గుర్తించి ఆదుకోవాలి. అతివృష్టి తెచ్చిన అనర్థం నుంచి అప్పుడే రైతులు, ఇతర వర్గాలు ఊరట చెందుతారు. ఏదో నామమాత్రంగా వారిని పరామర్శించి, అది చేస్తాం, ఇది చేస్తామని వాగ్దానాలు, ప్రకటనలు చెప్పడం కాదు. చెప్పింది చేసి చూపించేవారు కావాలి, రావాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### భ్రష్టు పట్టిన పాలనా యంత్రాంగం!

మంత్రులను మాయచేసేలా కొందరు అధికారుల తీరు ఉందంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గారు వాపోతున్నారు. అలాగే మాట వినని అధికారిని మరో మంత్రి బదిలీ చేసినట్లు వార్త. ఇక ఎమ్మెల్యేల పరిస్థితి అయితే మరింత దయనీయంగా ఉంది. ముఖ్యమంత్రిగారు చట్టపరిధిలోనే సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అంటున్నారు. అసలు చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వారిపైనా, మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్న అధికారులు పైన కఠిన చర్యలు తీసుకుంటే పాలన రౌతు గుడ్డివాడైతే గుర్రం మూడుకాళ్లమీద నడిచిందన్న సామెతగా తయారవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నిర్మలమ్మ పద్దులో సమతూకం లేదా!

**వికసిత్ భారత్ 2047 లక్ష్యం చేధించేందుకు ఉద్దీపన చర్యలు చేపట్టింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 లో ద్రవ్యలోటు 4.9 శాతానికి పరిమితం చేయాలని నిర్దే శించుకుంది. అదే విధంగా వృద్ధిరేటు ఏడుశాతం వరకు ఉండొచ్చుని అంచనా వేసింది. కాంగ్రెస్ తల్లిని చంపి బిడ్డను వేరు చేసిందనే భావంతో ఉన్న ప్రధాని కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో అనాథను చేశారనే అభిప్రాయం నెలకొన్నది. రాష్ట్రంలోని కిషన్‌రెడ్డి, సంజయ్ మంత్రులుగా ఉండి కేటాయింపుల్లో గుండుసున్నా రావడమేమిటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మోడీని నమ్మి 8సీట్లు ఇచ్చిన పాపానికి నట్టేటముంచారనుకుంటున్నారు.**



డాక్టర్ సంగని మల్లేశ్వర్

కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టిన మోడీ ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ఒక ఆశ. అనేక నిరాశల మధ్య ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో 48.21 లక్షల కోట్లతో బడ్జెట్‌ను నిరాడంబరంగా ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలోని భాగస్వామ్య రాష్ట్రాలకు పెద్దపీట వేసింది. మోడీ ప్రభుత్వం భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించుతారని ఆశించారు. ప్రభుత్వం మారినా కేంద్రంలోని బిజెపి తీరు మారలేదు. దశాబ్దంగా రాష్ట్రానికే దక్కింది గుండు సున్నానే. ఇన్నాళ్ల తెలంగాణ, ఎపిలకు విభజన చట్టంలోని అనేక హామీలను నెరవేర్చకుండా దాటవేసిన కేంద్రప్రభుత్వం అధికార పీఠం కిందికి నీళ్లు వస్తాయనే భయంతో ఆంధ్రప్రదేశ్‌ను అందలం ఎక్కించింది. ఏమాత్రం రాజకీయసంకల్పం లేకపోతే ఇలాగే ఉంటుంది. ఈ బడ్జెట్ రైతులకు, తెలంగాణకు ఎంతో కొంత మేలు చేస్తుందని ఎదురుచూసిన వారికి దింపుడు కళ్లం ఆశలే మిగిలాయి. ఇలా ఆశ పెట్టుకోవడానికి కారణాలు లేకపోలేదు. అందులో మొదటిది వ్యవసాయం పండుగలా లేదన్న వాస్తవాన్ని ఆర్థిక సర్వే గుర్తించింది. ఈ పరిస్థితిలో సేద్యం భవిష్యత్ మరింత క్లిష్టతరం కాగలదని కూడా సర్వే అంగీకరించింది. రెండవ పర్యాయం ప్రధాన మంత్రిగా దేశంలో పలు చోట్ల రైతుల ఆందోళనలు మిన్నంటినాయి. ఇది రైతుల అసంతృప్తికి ప్రతిబింబించే పరిణామమే. ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో అన్నదాతలు అసంతృప్తికి లోనైతే ఎలాంటి పరిణామాలు చవిచూస్తారో పార్లమెంట్ ఎన్నికల్లో తెల్సివచ్చింది. అయితే వ్యవసాయానికి ఈ పెంపు రైతాంగానికి ఏ విధంగా ఊతం ఇస్తుందో ఆలోచించాల్సి న అవసరం ఉంది. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారు. పైగా ఉత్పాదకత, వాతావరణాన్ని తట్టుకునే తొమ్మిది వంగడాలను పెంచడంపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడం ఆనవాయితీ. అంటే వ్యవసాయానికి కావాల్సి న ఇన్‌పుట్స్, సాధనాలు, నీటి పారుదల, విద్యుత్, మౌలిక వసతులు, ఎరువులు వగైరాలపై దృష్టి పెట్టడం ద్వారా అధిక ఉత్పత్తి సాధించడం అందుకు భిన్నంగా ప్రధాని రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తానని, కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతన్నల నడ్డి విరిచింది. 2023-24 సంవత్సరంలో 1,25,036 కోట్లు కేటాయించి ఎన్నో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు, చిన్న పరిశ్రమలకు రుణమాఫీ ప్రకటించిన ప్రభుత్వం రైతులవిషయంలోమాత్రం అలాంటి ఔదార్యం చూపకపోవడంతో వారి మనోభావాలు తీవ్రస్థాయిలో గాయపడ్డాయి. ఈపరిస్థితుల్లో రుణసదుపాయాలు కూడా సరైన ఫలితాలు సాధించడం కష్టం. ఓట్లు దండుకోవడానికి బూటకపు వాగ్దానాలు, అవసరమైన రంగాలకు తక్కువ కేటాయింపులు, సంక్షేమ రంగాలకు కేటాయించిన నిధులను కూడా ఇతరరంగాలకు ఇబ్బడిముబ్బడి కేటాయింపులు చేసి, అంతకన్నా ఎక్కువ కూడా వెచ్చించడం అనే భారత బడ్జెట్ నిత్యస్వభావానికి ఈ బడ్జెట్ అద్దం పడుతున్నది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం,




విద్య, ఉపాధి కల్పన, మధ్యతరహా, చిన్న, సూక్ష్మ పరిశ్రమ రంగాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ప్రకటించిన నిర్మలా సీతారామన్ ఉపన్యాసంలోని అంకెల గారడీని అబద్ధాలను,అతిశయోక్తులను విప్పి చూస్తే వాస్తవంగా ఆ రంగాలకు ఒరిగినది ఏమీలేదనే విమర్శ ఉంది.దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పటికీ దేశంలోని కుబేరుల సంపద మాత్రం అంతకంతకూ పెరిగింది. ఒక శాతంగా అత్యంత ధనవంతుల సంపద 95 కోట్ల మంది పేదల సంపద కన్నా నాలుగింతలు ఎక్కువ. దేశంలో ఉన్న 60 శాతం మంది కోటీశ్వరుల వద్ద ఉన్న సంపద మనదేశ బడ్జెట్ 2024-25 కన్నా ఎక్కువగా ఉన్నది. మరోవైపు ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల గురించి మాట్లాడుకుంటున్నప్పుడు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే, మందగమనంలో ఉన్నదని తెలుస్తున్నది. ప్రధాని బాధ్యతలు తీసుకున్న తర్వాత 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి దేశ ఉత్పాదకతను పెంచుతూ ఉద్యోగ కల్పనకు పెద్దపీత వేసేందుకు కార్పొరేట్ పన్నులను తగ్గిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దంబాచారం చేసినా,అదివాస్తవరూపంలో కన్పించలేదు. దేశంలో చిన్న పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ఆశించిన మేర జరగలేదు. పారిశ్రామిక, కార్మిక సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు బలహీనపడినాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టుగా వృద్ధిరేటు నమోదు కాలేదు. ఇది పూర్తిగా రాజకీయ బడ్జెట్‌గా కుర్చీ కాపాడుకునేందుకు బీహార్ రాష్ట్రానికి దాదాపు 60వేల కోట్లు వివిధ రూపాల్లో కేటాయించారు. ప్రధాని అసంబద్ధ విధానాలతో దేశంలో పేదరికం, ఆకలి, దారిద్ర్యాలు పెరిగిపోయాయి. ఈ పేదరికం కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా చేరడం ఆందోళన కలిగించే విషయం. నిరుద్యోగిత రేటు పెరుగుతున్న వేళ వ్యతిరేకతను తగ్గించుకోవడానికి ఉపశమనాన్నిచ్చే ప్రకటనలు చేసింది. భవిష్యత్ కాలం కోసమైనా తాజా బడ్జెట్ ఊపిరిపోస్తుందని ఎదురు చూసి ప్రయోజనం లేకుండాపోయిందని సబ్బండ వర్గాలు దుయ్యబడుతున్నాయి. గత పదేళ్లుగా దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయం ఈబడ్జెట్‌లో మరోసారి పునరావృతం అయింది. కులగణన, జనగణనపై బిజెపి చూపుతున్న వివక్ష మరోమారు రుజువు అయింది. కులగణనకు కట్టుబడి ఉన్నామని చెప్పే ఇండియాకూటమి నిలదీసి, ప్రతిఘటించాల్సి న అవసరం ఉంది. బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంలో పదహారు సీట్లు కట్టబెట్టనందుకు తెలంగాణపై వివక్షతో మొండిచెయ్యి చూపింది. రాజకీయ పక్షపాతం చూపించడంలో బిజెపికి కొత్తేమీకాదు. వెన్నతో పెట్టినవిద్య. విభజన చట్టంఅంటే కేవలం ఎపిని చుట్టంలా చూసి, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది. తెలుగు రాష్ట్రం కోడలు తెలంగాణ పేరును ప్రస్తావించడానికి కూడా ఇష్టపడలేదు. సబ్ కా సాత్ సబ్ కా నిరాశ్ అన్న రీతిలో ఏ వర్గాన్నీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. నాడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా మోడీని కలవలేదని, అడగలేదని చెప్పుకొచ్చే బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వివిధ అంశాలపై ప్రతిపాదనలతో ఎన్నోసార్లు కలిసినప్పటికీ తెలంగాణకు భరోసా కల్పించడంలో సవతి ప్రేమ చూపింది. డబుల్ ఇంజన్ సర్కార్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. వికసిత్ భారత్ 2047 లక్ష్యం చేధించేందుకు ఉద్దీపన చర్యలు చేపట్టింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 లో ద్రవ్యలోటు 4.9 శాతానికి పరిమితం చేయాలని నిర్దేశించుకుంది. అదే విధంగా వృద్ధిరేటు ఏడుశాతం వరకు ఉండొచ్చని అంచనా వేసింది. కాంగ్రెస్ తల్లిని చంపి బిడ్డను వేరు చేసిందనే భావంతో ఉన్న ప్రధాని కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో అనాథను చేశారనే అభిప్రాయం నెలకొన్నది. రాష్ట్రంలోని కిషన్‌రెడ్డి, సంజయ్ మంత్రులుగా ఉండి కేటాయింపుల్లో గుండుసున్నా రావడమేమిటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మోడీని నమ్మి 8సీట్లు ఇచ్చిన పాపానికి నట్టేటముంచారనుకుంటున్నారు. ●

# అసమానతలు లేని సమాజం కులగణనతోనే సాధ్యం

ఎం.సురేష్ బాబు

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ ప్రభుత్వం సత్వరమే సమగ్ర కులగణన చేపట్టి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాలి.తెలంగాణలో సమగ్ర కులగణన సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం కూడా ప్రవేశ పెట్టింది. ఈ కులగణన తీర్మానానికి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ కులగణన సర్వే రాష్ట్రంలో ఆయా వర్గాల వారీగా ప్రజల వివరాలు, వారి ఆర్థిక స్థితిగతులు, వాళ్లు పొందుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వం సేకరించనుంది. ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారుఉన్నారు.వారి ఆర్థిక పరిస్థితితోపాటు వారి ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి అని పూర్తి వివరాలు సేకరించనున్నారు. దీనివల్ల ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకే చేరుతున్నాయా లేదా అవకతవకలు జరుగుతున్నాయా? అన్న విషయాలపై ఓ క్లారిటీ రావడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన కొత్తపథకాల విషయంలో ఏసామాజిక వర్గానికి ఎంత న్యాయం చేయాలన్న సమాచారం కూడా దొరుకుతుంది. దీంతో అన్యాయం జరిగిన వర్గాలకు న్యాయం చేకూరే ఛాన్స్ ఉంటుంది. వీటితోపాటు రాజకీయ పరంగా ఏ సామాజిక వర్గం వెనుకబడి ఉంది, ఎవరికిఎంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది అన్నఅంశంపై కూడా ఓ స్పష్టత వస్తుంది.ఆధిపత్య శక్తులు తమ దామాషాకు, మూడు, నాలుగు రెట్ల అవకాశాలను నొక్కేస్తున్న నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల రాజ్యాంగ పాలనలో, ఎవరి హక్కుల కోసం వారు, ఎవరి ఆధిపత్యంకోసం వారు పరిమితం అయిపోతుండగా, ఇతరులకు కరివేపాకు లాగే మిగిలిపోతున్న బిసి వర్గం, తమ హక్కులు తాము దక్కించుకోవాలంటే ప్రముఖంగా చేయవలసింది ఏమిటి అనేదానికి సరైన సమాధానం కావాలి. బిసి కులాల అస్తిత్వ నిర్మాణం చిక్కబడాలి. బిసి కులాల మధ్య అంతర్గత ఐక్యత పెరగాలి.ఈ రెండూ జరగడానికి వీలుగా దామాషా హక్కుల కోసం సమిష్టి కృషి కొనసాగిస్తూనే, దొరుకుతున్న అవకాశాలు బిసి కులాల మధ్య సమానంగా పంపిణీ జరగాలి. సరైన నాయకత్వ నిర్మాణం బిసిలకు కావాలి. జాతీయస్థాయిలో బిసిలకు సరైన గుర్తింపు దొరకాలి. అది జాతీయస్థాయిలో బిసి సంఘాన్ని వ్యవస్థీకృతం చేయకుండా వీలుకాదు. ఎంత కృషి చేయగలిగినా ఒకరిద్దరి, లేక కొందరి పరిమిత కృషి మాత్రమే సరిపోదు. వ్యవస్థీకృత నిర్మాణం ద్వారా బిసిల కీలక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలుజరగాలి.అంతిమంగా బిసినాయకత్వంలో బలమైన రాజకీయ వేదిక నిర్మాణం జరగాలి. తద్వారా జాతీయస్థాయిలో బిసిలకు రాజ్యాధికారం చేపట్టాలి. దాంట్లో ఎవరి దామాషా హక్కులు వారికి చెందాలి. ఇదే సమసమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. బిసిలను వారి కర్మకు వాళ్లను వదిలేశారు. కేవలం ఎస్సీ,ఎస్టీల హక్కులకే రక్షణ కల్పించారు. నేడు ఏయే కీలకరంగాల్లో, ఎవరి ప్రాతినిధ్యం ఎంత ఉంది అనే కోణానికి సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, ఈ గణాంకాల పై ఆరోపణలు నిర్ద్వంద్వంగా రుజువు చేశాయి. బిసిలు ఐక్యపడాలి. కేవలం ఎనిమిది శాతం ఉన్నఅగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిం చిన ప్రభుత్వం యాభైయేడుశాతం ఉన్న బిసిలకు 27 శాతం రిజర్వేషన్లకు పరిమితం చేశారు.కులాల కార్పొరేషన్లు ఏర్పా టు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కిందిస్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. ●

# మత్తు నుంచి జగతికి విముక్తి ఎప్పుడు?



ఐ.ప్రసాదరావు

ప్రపంచంలో ఎక్కడైనా మంచి నీళ్ల దొరక్కపోవచ్చు. కానీ ప్రతి చోటా అందరికీఅందుబాటులోమద్యం, మత్తు పదార్థాలు దొరుకుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ వ్యాప్తంగా పది సంవత్సరాలు నిండిన వారి నుండి పండు ముదుసలి వరకూ చాలా మంది మత్తులకు బానిసలైనారు. అనేక శారీరక మానసిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు.అదే సమయంలో కుటుంబసభ్యులకు, దేశానికి పెద్ద సమస్యగా మారుతున్నారు. ఇటువంటి వారిని మత్తు నుంచి విముక్తి చేయడానికి, మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితిడిసెంబర్ 7, 1987న 42/ 112 తీర్మానం ద్వారా ప్రతీ సంవత్సరం జులై 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరపాలని నిర్ణయించారు. ఈ 2024వ సంవత్సరాన్ని ది ఇవిడెన్స్ ఈజ్ క్లియర్ ఇన్వెస్ట్ ఇన్ ప్రివెన్షన్ అనే థీమ్‌తో జరుపుతున్నారు. వివిధ మత్తులకు బానిసలైన వారిని మామూలు స్థితికి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితి కోరుతుంది. 2021 నివేదిక ప్రకారం కేవలం 12 నెలలు కాలంలో ప్రపంచవ్యాప్తంగా 286 మిలియన్ల మంది మత్తులకు బానిసలైనట్లు తెలిపింది. ఈ మత్తులకు వలే ఈ మత్తుమందు వాడకం విజృంభించి మానవుని నిస్సత్తువగా చేస్తూ సమాజ వినాశనానికి దారితీస్తుంది. ఈ మత్తులకు బానిసలైన వారు వివిధ శారీరక మానసిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గుండెవ్యాధి,లివర్, కేన్సర్, మూత్రపిండాల వ్యాధులు, లుకేమియా, నరాల వ్యాధులు, ఒత్తిడి, హింసా ప్రవృత్తివంటి వివిధ రోగాలతో బాధపడుతున్నారు. కుటుంబానికి భారంగా, సమాజానికి పెద్ద సమస్యగా మారుతున్నారు.ఇక మనదేశంలో సుమారు 69 మిలియన్ల మంది డ్రగ్ అడిక్ట్ అయ్యారని తెలుస్తోంది.గంజాయి, కొకైన్, బ్రౌన్‌షుగర్ వంటి వివిధ మత్తు పదార్థాలను సేవించడం జరుగుతుంది. ముఖ్యంగా 15 నుంచి 64 సంవత్సరాల వయస్సుగల వారిలో ఈ మత్తు పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. మనదేశంలో సుమారు 21శాతం మంది మగవారు, రెండు శాతం మంది ఇప్పటికే ఆల్కహాల్‌కు బానిసలైనారు. విచిత్రం ఏమిటంటే చాలా రాష్ట్రాలకు మద్యపానమే ప్రధాన ఆదాయ వనరు. అధికారం కోసం పలు పథకాలు ప్రకటించడం, వాటి అమలు కోసం పరోక్షంగా మద్యపానాన్ని పరోక్షంగా ప్రోత్సహించడం.ఆదాయం సమకూర్చుకోవడం ఇదే తంతు. దేశంలో పంజాబ్‌లో దాదాపు ప్రతీ కుటుంబం ఈసమస్యను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్ అఫ్ఘానిస్థాన్ వంటి సరిహద్దు ప్రాంతాల నుంచి ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని నైజీరియా, జమైకా వంటి దేశాల నుంచి మత్తుమందులు మన దేశంలో అక్రమ మార్గంలో ప్రవేశిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భారీఎత్తున గంజాయి దేశవ్యాప్తంగా ఎగుమతి అవుతూ, తరచూ పట్టుబడడం కనపడుతుంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, న్యూఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో విచ్చలవిడిగా మత్తుపదార్థాలు వినియోగం జరుగు



తుంది. ఇటీవలే న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక వ్యక్తి కడుపులో నుండి సుమారు 11 కోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలను బయటకు తీసి, పట్టుకోవడం జరిగింది. అలాగే ఇటీవల బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో మత్తుమందులు కలకలం సంచలనం సృష్టించింది. ఇక ఈ వారంలోనే 'బాసర ట్రిపుల్ ఐటి'లో మత్తు పదార్థాలు సేవిస్తున్న విద్యార్థులు, డాక్టర్లు పట్టుబడ్డారు. నాందేడ్ నుంచి మత్తు పదార్థాలు వస్తున్నట్లు సమాచారం. ఈవిధంగా చదువుకున్న వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, సెలెబ్రెటీలు, సినీ, రాజకీయ ప్రముఖులు, విద్యార్థులు, వ్యాపారస్తులు దాదాపు ప్రతీ రంగాల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ మత్తుపదార్థాలపై కఠినచర్యలు తీసుకోవాలి. చట్టాలు సక్రమంగా అమలు, నేరస్తులపై శిక్షలు కఠినంగా అమలు చేయాలి. ఆన్‌లైన్ వ్యాపారం అందుబాటులోకి రావడంతో ప్రతీ మారుమూల గ్రామాల్లోకి మత్తుమందు సులభంగా చేరిపోతుంది. ముఖ్యంగా మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయిపై ఉక్కుపాదం మోపాలి. గిరిజన ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి. ఆ ప్రాంతంలో ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. పోలీసులు నిఘా పెంచాలి. ప్రత్యేక టాస్కోఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి మరింతగా తనిఖీలు నిర్వహించాలి. రాజకీయ జోక్యం తగ్గాలి. ముఖ్యంగా విద్యాలయాల చుట్టుపక్కల నిఘా పెంచాలి. చాక్లెట్స్, స్వీట్ రూపంలో మత్తుమందు చేరవేస్తున్నట్లు నిఘావర్గాలు చెబుతున్నారు. ఈ సిగరెట్లు రూపంలో మత్తు పెరుగుతుంది. నార్కోటిక్ విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలి.కేసులు నమోదుచేస్తున్నా, శిక్షలు మాత్రం నామమాత్రంగా ఉంటున్నట్లు చరిత్ర చెబుతోంది. దీనికి ప్రధాన కారణం నిందితుల్లో చాలా మంది ధనికులు భూస్వాములు సెలెబ్రెటీలు రాజకీయ నాయకులకు సంబంధించిన వారే కావడం గమనార్హం. ఈ చీకటి వ్యాపారం చేస్తున్న వారిలో కూడా ఎక్కువమంది ఈ ధనికులు రాజకీయ నాయకులకు సంబంధించిన వారే కావడం ఇటువంటి పరిస్థితుల్లో ఈ మత్తును వదిలించేది ఎట్లా? ముఖ్యంగా ఇటువంటి చీకటి వ్యాపారాన్ని భూస్థాపితం చేయాలంటే ముఖ్యంగా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉండాలి. రాజకీయ జోక్యం తగ్గాలి. పోలీసులు నిఘా సంస్థలు నిజాయితీగా పనిచేయాలి. చట్టాలు సక్రమంగా అమలుచేయాలి. ప్రజలకు మద్యం సేవిస్తే, మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. డ్రగ్ అడిక్ట్ అయిన వారిని రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స ఇవ్వడం తోపాటు మానసిక ప్రశాంతత చేకూర్చాలి. ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి.వారి అలవాట్లపై దృష్టి పెట్టాలి. సామాజిక మాధ్యమాలపై, స్నేహితులపై నిఘా ఉంచాలి. విద్యార్థులు, యువతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మరెన్నో పదునైనచట్టాలు తయారు చేసి అమలు చేయాలి. సరిహద్దు ప్రాంతాలపై దృష్టిపెట్టాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఎ.ఐ,డ్రోన్స్, రేడార్ వంటి వ్యవస్థల ద్వారా మత్తులకు ముగింపు పలకాలి. ఈవిధంగా మత్తు పదార్థాలు అక్రమ రవాణా, వినియోగం అరికట్టడానికి కుటుంబసభ్యుల నుంచి రాష్ట్ర, జాతీయఅంతర్జాతీయ స్థాయి వరకూ చర్యలు తీసుకోవాలి.అప్పుడు మాత్రమే భవిష్యత్తులో మంచి ఆరోగ్యకరమైన పౌరులు, సమాజం ఏర్పడుతుంది.మోసాలు, హింసలు, దోపిడీ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుంది. నేర ప్రవృత్తి గణనీయంగా తగ్గుతుంది. శాంతియుత జీవనం కోసం, ఆరోగ్య భారత్ కోసం, మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మత్తు నుంచి ఈ జగత్తును విముక్తి చేయాలి. ●



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ చదువుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చిత్రంలో సీఎం రేవంత్ ఉన్నారు



# తెలంగాణ బడ్జెట్ 2024-25

## వ్యవసాయానికి అగ్ర ప్రాధాన్యం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త :** వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ సర్కార్ 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 72,659 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో పశు సంవర్ధక విభాగానికి 1,980 కోట్ల రూపాయలు, ఉద్యాన శాఖకు 737 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపింది. ఈ ఏడాది రైతు రుణ మాఫీ, రైతు భరోసా, పంటల బీమా పథకం, రైతు బీమా, రైతు కూలీలకు ఆర్థిక సహాయం అదించేందుకు అవసరమైన నిధులను దృష్టిలో ఉంచుకుని ఈ కేటాయింపులు జరిపింది. ఇందులో రుణ మాఫీ, రైతు భరోసా పథకాలకు 54 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటాయని అంచనా వేయగా, ఈ సీజను నుండి అమలు చేయనున్న పంటల బీమా పథకానికి 3 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా నిమిత్తం 1,500 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు మరో 500 కోట్ల రూపాయల మేర నిధులను ఖర్చు చేయనుంది.

ప్రధానంగా ఒక్కో రైతుకు 2 లక్షల రూపాయల మేర వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం 31 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. అలాగే రైతు భరోసా పెట్టుబడి పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన రైతులకు ఒక ఎకరానికి 15 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించింది. ఈ పంట పెట్టుబడి సాయాన్ని రెండు విడతల్లో జమ చేయాలని నిర్ణయించింది.

ఇప్పటి వరకూ రైతు బంధు కింద ఎకరానికి 10

> **రూ.72,659 కోట్ల కేటాయింపు**
> **పశుసంవర్ధక శాఖకు రూ.1,980 కోట్లు**

వేల రూపాయల మేర ఆర్థిక సహాయం ఒకే విడతగా అందిస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 15 వేల రూపాయలకు పెంచడంతో ఆ మొత్తాన్ని రెండు విడతలుగా రైతు ఖాతాల్లో జమ చేసే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా కేటాయింపు చేసింది. అలాగే భూమి విస్తీర్ణంపై కూడా పరిమితిని పెట్టనుంది. రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు ఎకరాల వరకే రైతు భరోసా సాయం అందించనుంది. అలాగే భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున అందించ నుంది. దీంతో పాటు, రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుండి అమలు చేయుంది. ఇందుకు గాను రైతులు రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా వారి వాటా ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరించనుంది. ఫసల్ బీమా యోజన కింద హెక్టారుకు పంటలను బట్టి రైతు వాటా కింద దాదాపు 1,000 రూపాయల నుండి 1,600 రూపాయల వరకూ ఉంటుంది. బీమా మొత్తంలో వానాకాలం పంటలకు 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం ప్రీమియంను రైతు చెల్లించాల్సి ఉండగా, దీన్ని రాష్ట్ర సర్కారే భరించనుంది. ఇక సన్న రకం వరి ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు క్వింటాకు 500 రూపాయల బోనస్‌ను చెల్లించనుంది. కాగా రాష్ట్రంలో ఈ ఏడాది లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో 737 కోట్ల రూపాయల కేటాయించింది.

## మహాలక్ష్మి.. ఉచిత రవాణా పథకం

### మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా చేశాం
### ఈ పథకం పరోక్షంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం
### అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త :** మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం తెలంగాణ సంస్కృతి అనీ, మహాలక్ష్మి పథకంతో మహిళలకు టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహిళలు ప్రయాణించే దూరంపై గానీ, ఎన్నిసార్లయినా ఎటువంటి పరిమితి లేదనీ, ఉచిత బస్సు పథకాన్ని ఇప్పటి వరకు 68.60 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వెల్లడించారు. పర్యవసానంగా తెలంగాణ మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు. గురువారం 2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ సచివాలయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఈ ఉచిత బస్సు సౌకర్యంతో రాష్ట్రమంతా మహిళల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని రాష్ట్రం నలుమూలల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను, దేవాలయాలను, బంధుమిత్రులకు సందర్శించే వెసులుబాటు ఏర్పడిందన్నారు. ఈ ఉచిత బస్సు సౌకర్యం పరోక్షంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందనీ, ఈ పథకానికి అయ్యే ఖర్చు ఆర్టీసీకి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుందని వెల్లడించారు. దీనివల్ల ఆర్టీసీ సంస్థ కూడా ఆర్థికంగా బలోపేతమై బిలియన్ డాలర్ కార్పొరేషన్‌గా అవతరించడానికి దోహదం చేస్తుందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వెల్లడించారు.

**నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం**

రోటీ, కపడా ఔర్ మకాన్‌లలో మకాన్ ఎంతో మంది నిరుపేదలకు ఎండమావేననీ, పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే నూతన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించి వారి ఆశలు నిజం చేసిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామనీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు రూ.6 లక్షలు చెల్లిస్తామని వెల్లడించారు. 2024 24 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. రెండు పడక గదుల ఇండ్ల పథకం కింద పూర్తయిన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తామనీ, పూర్తి కాని ఇండ్లను సత్వరమే పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించి అర్హులకు అందజేస్తామన్నారు. ఈ గృహ నిర్మాణ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల సొంతింటి కలను సాకారం చేసి వారి జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఇతోధికంగా తోడ్పడుతాయని స్పష్టం చేశారు.

## పోలీస్ శాఖకు రూ.9,564 కోట్ల కేటాయింపు

### డ్రగ్స్‌రహిత రాష్ట్రంపై సర్కార్ ఫోకస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 25:** రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియాను అంతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు యువతను నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల కట్టడి చేసేందుకు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు బడ్జెట్‌లో హోం శాఖకు ప్రభుత్వం రూ.9,564 కోట్లు కేటాయించింది. డ్రగ్స్ రవాణా, వినియోగం చేస్తూ ఎవరు పట్టుబడిన వారు ఎంతటి గొప్పవారైనా, పలుకుబడి ఉన్నవారైని ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షించాలంటూ ఇప్పటికే క్లియర్‌గా పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చామని సభలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ, నార్కోటిక్ బ్యూరో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, పబ్బులు, క్లబ్‌లు, గౌడౌన్లలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి... 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ ఫోల్చర్స్‌గా నియమించామని తెలిపారు. మాదక ద్రవ్యాల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ నటుల సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేయడానికి ఇంతకు ముందు ప్రజలకు కేవలం నాలుగు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో మాత్రమే సదుపాయం ఉండేదని, కానీ మా ప్రభుత్వం ఆ ఫిర్యాదులను రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలోనమోదు చేసుకునేలా అవకాశం కల్పించామన్నారు.

## బడ్జెట్‌లో అంతా అంకెల గారడీయే

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభూతకల్ప, అంకెల గారడీ, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప



ఏమీ కనిపించడం లేదన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పంట పెట్టుబడి సాయంకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవు అన్నారు. ఆసరా పెన్షన్ల ప్రస్తావన లేదని, పెన్షన్లు పెంచుతామని మోసం చేశారన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఊసేలేదన్నారు. దళిత సంక్షేమం రూ.21,072 కోట్ల నుంచి రూ.7638కి తగ్గిపోగా, గిరిజన సంక్షేమం రూ.4365 కోట్ల నుంచి రూ.3969 కోట్లకు తగ్గిపోయిందన్నారు. 2023-24లో రూ.2000కోట్లు ఉంటే మైనార్టీ నిధులను ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.3003 కోట్ల కేటాయించారన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాలు అని ప్రస్తావించారు. అది ఇప్పటి వరకు ఉన్నదే అన్నారు. విద్యార్థినులకు స్కూటీ అన్నారు. అదీ లేదు. విద్యానిధి కింద రూ.5లక్ష సాయం లేదన్నారు. విద్యావ్యవస్థను బాగు చేయడానికి 15శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటాయించారన్నారు.

రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వ బడ్జెట్‌లో చూపించలేదన్నారు. గత సర్కారు చేసినట్లే ప్రభుత్వ భూములన్ని అమ్మాలని చూస్తుందని, దీన్ని తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు అన్నారు. గత సర్కారు చేసిన విచ్చల విడి అప్పులను కట్టేందుకు, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు మరిన్ని అప్పులు చేస్తున్నారన్నారు.

గత ప్రభుత్వం తెచ్చిన దానికంటే 17వేల కోట్లు ఎక్కువ అప్పులు తెచ్చుకుంటామని ఈ ఆర్థిక సంవత్సరంతో ప్రతిపాదించారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే అన్నారు.

## ఇక పటిష్టమైన 'ఎకో టూరిజం'

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త :** 2024 25 సంవత్సరానికి సంబంధించి అడవులు, పర్యావరణ శాఖకు రూ.1,064 కోట్లు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అడవులను పరిరక్షించుకుంటూ వాటిని మరింత విస్తృతపరచి అటవీ వైశాల్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనీ, అటవీ పరిరక్షణ, అభివృద్ధికి దోహపడే విధంగా ఇకో టూరిజమ్‌ను పెంపొందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

గురువారం తెలంగాణ శాసనసభలో 2024 25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో విస్తారమైన అటవీ సంపద ఉందనీ, ఎన్నో సుందర జలపాతాలు, వన్య జీవులు, డ్యాంలు, జలాశయాలు ఉన్నాయన్నారు. పటిష్టమైన ఈకో టూరిజం విధానాన్ని రూపొందించడానికి అటవీ శాఖ మంత్రి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందనీ, ఒడిశా, కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో ఈ కమిటీ పర్యటించి వారనుసరించే ఉత్తమ పద్ధతులను

> **అడవులు, పర్యావరణ పరిరక్షణకు రూ.1,064 కోట్లు**
> **ఏడు అటవీ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు**

సేకరించి ఇచ్చే నివేదిక ఆధారంగా ఇకో టూరిజం పాలసీని రూపొందించి అమలు చేస్తామన్నారు.

ఇకో టూరిజం కోసం తెలంగాణలోని ఏడు అటవీ ప్రాతాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్, వికారాబాద్ అనంతగిరి సర్క్యూట్, ఖమ్మంలోని కనకగిరి, ఆదిలాబాద్‌లోని కుంటాల జలపాతం, కొత్తగూడెంలోని కిన్నెరసాని, పాకాల, ఏటూరు నాగారం సర్క్యూట్‌లను గుర్తించామన్నారు. అలాగే, ఈ ఏడాది 20.02 కోట్లను నాటే లక్ష్యంతో ప్రభుత్వం వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ తెలిపారు. మానవులకు, జంతువులకు మధ్య జరిగే ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు అందజేసే పరిహారాన్ని తమ ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిందనీ, దీనివల్ల అటవీ ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు భరోసా ఉంటుందని భట్టి స్పష్టం చేశారు.



## పరిశ్రమలకు రూ.2,762 కోట్లు

### ఐటికి రూ.774 కోట్లు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోన పరిశ్రమల శాఖకు రూ.2,762కోట్ల రూపాయలను కేటాయిం చింది. పెట్టుబడులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్ది, స్థానికంగానూ, విశ్వవ్యాప్తంగానూ, సులభంగా ఉద్యోగాలు పొందేందుకు నైపుణ్యాలను తెలంగాణ యువకల్లో పెంపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

ఈ లక్ష్యంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌లో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని స్థాపించి నడిపించాలని నిర్ణయించింది. ఈ విశ్వవిద్యాలయంలో 17 వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పే సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులు ప్రారంభమౌతాయి. నేరుగా పరిశ్రమలతో అనుసంధానింపబడి, అధ్యయన- ఆచరణ మధ్య అంతరం లేని విధంగా, ఉద్యోగార్జనే ఏకైక లక్ష్యంగా కోర్సుల బోధనాంశాలకు రూపకల్పన చేస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

తెలంగాణ, కృత్రిమ మేథో పరిజ్ఞాన రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, హైదరాబాద్‌ను ఈ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. మన నగరం, భవిష్యత్తులో ఏఐ కంప్యూటర్ పరికరాలతో అత్యాధునిక కృత్రిమ మేథో పరిజ్ఞాన పరిశోధక కేంద్రంగా రూపొందుతుంది. తెలంగాణ కృత్రిమ మేథో శిఖరాగ్ర సమావేశం హైదరాబాద్‌లో ఈ సెప్టెంబరు 5,6 తేదీల్లో జరుగుతుందని ప్రకటించడానికి ఎంతో ఆనందంగా ఉందన్నారు. కృత్రిమ మేథో పరిజ్ఞానం అందరికి ఉపయోగపడాలి అనే ప్రధానాంశంగా జరిగే ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా నిపుణులు, ప్రభావశీలురు మొదలైన వారు 2000 మంది హాజరు అవుతారు. ఈ సమావేశం ఏఐ రంగంలో తెలంగాణ పురోగతికి చాలా దోహపడుతుందన్నారు. ఈ క్రమంలో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ శాఖకి ఈ బడ్జెట్‌లో రూ. 774కోట్లను ప్రతిపాదిస్తున్నట్లు వెల్లడించారు. నిజాంషుగర్స్‌ను పునరుద్ధరణకు జనవరి 2024లో ఒక కమిటీని నియమించినట్లు, త్వరలోనే తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినా నిజాం షుగర్స్ లిమిటెండ్‌ను తిరిగి ప్రారంభిస్తామన్నారు.

## విద్యారంగంపై స్పెషల్ ఫోకస్

### రూ.21,292 కోట్లు కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 25:** రాష్ట్రంలో విద్యా రంగం పటిష్టతకు రూ.21,292 కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇందులో జనరల్ ఎడ్యుకేషన్ కోసం రూ.3వేల 619 కోట్ల 11 లక్షలు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి రూ.925 కోట్ల 73లక్షలు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు రూ.7కోట్ల 50లక్షలు, సమగ్ర శిక్షా అభియాన్‌కి రూ.1952 కోట్లు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేసింది,. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసుతల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. ఇందులో రూ.వంద కోట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, మరో వంద కోట్లు మహిళా విశ్వ విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు, మిగతా నిధులు కాకతీయ సహా ఇతర వర్సిటీలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. యువతకు నైపుణ్య శిక్షణకు టాటా టెక్నాలజీ ఒప్పందం చేసుకుని, ఇందులో భాగంగా ఆరు కొత్త కోర్సులకు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించి నట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి తెలిపారు.

**రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం: ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, కార్యదర్శి టి.నాగరాజు మండి పడ్డారు. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం మాత్రమే కేటాయించారని, గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.21,389 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ. 21,292 కోట్లు కేటాయించాని పేర్కొన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి, కానీ దాని ఊసు ఈ బడ్జెట్‌లో లేదని తప్పుపట్టింది. యూనివర్సిటీల అభివృద్ధి రూ.500 కోట్లతో ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 7.3శాతం నిధులు మాత్రమే విద్యారంగానికి కేటాయిం చారని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15శాతం



నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్ కేటాయింపులు విద్యకు ఏమాత్రం సరిపోవదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మీణ్ విమర్శించారు.



గురువారం తొలిసారిగా అసెంబ్లీకి హాజరైన మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కెసిఆర్

## విద్యుత్ శాఖకు అరకొర కేటాయింపు

### బడ్జెట్‌లో రూ.16,410 కోట్లు
### 11 సబ్ స్టేషన్లు, 31 పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల ఏర్పాటు
### ప్రభుత్వ సబ్సిడీలే విద్యుత్ సంస్థలకు భారం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ సంస్థలకు ప్రస్తుత 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో అంతంత మాత్రంగానే కేటాయింపులు జరిగాయి. అసలే నష్టాలు, అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న విద్యుత్ సంస్థలను ఆదుకునే దిశగా సర్కార్ కేటాయింపులు జరప లేదు. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు రూ.16,410 కోట్ల మేర నిధులు కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 11 కొత్త ఎక్స్‌ట్రా హై టెన్షన్ సబ్ స్టేషన్ల నిర్మాణం, 31 ఎక్స్‌ట్రా హై ఓల్టేజ్ పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల సామర్థ్యం పెంపునకు రూ.3,107 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌లో అదనంగా 100 విద్యుత్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక సాంప్రదాయేతర, కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యనిస్తూ నూతన విద్యుత్ పాలసీని తీసుకురానుంది. కాగా విద్యుత్ సంస్థలు ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి.

విద్యుత్ సంస్థలకు ఆదాయ, వ్యయాల మధ్య లోటు రూ.11,058 కోట్లుగా ఉంది. దీంతో విద్యుత్ నష్టాలు రూ.50,275 కోట్లకు చేరుకున్నాయి. విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల మొత్తం అప్పులు 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.22,423 కోట్లు ఉండగా, ఇప్పుడవి రూ.81,516 కోట్లకు పైగా పెరిగాయి. వీటిలో విద్యుత్ కొనుగోలు బిల్లుల చెల్లింపుల కోసం తీసుకున్న స్వల్పకాలిక రుణాలే రూ.30,406 కోట్లుగా ఉన్నాయి. ఈ రుణాలకు నెలకు వడ్డీ కింద రూ.1,000 కోట్ల అదనపు భారం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నెల నెలా బిల్లుల రూపంలో రూ.2,800 కోట్ల ఆదాయం వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా రూ.958 కోట్లను మాత్రమే విడుదల చేస్తోంది. ఇవన్నీ కలిపితే మొత్తం నెల వారీ ఆదాయం రూ.3,758 కోట్లుగా ఉంది. ఇక వ్యయానికి సంబంధించి విద్యుత్ కొనుగోలుకు డిస్కంలు ప్రతీ నెలా రూ.3,305 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇవి కాకుండా విద్యుత్ పీక్ సమయంలో అదనంగా నిధులు ఖర్చు చేస్తున్నాయి.



# తెలంగాణ బడ్జెట్ 2024-25



## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్!

**హైదరాబాద్, జులై 25:** ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా నిలిచిన తెలంగాణలోని వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలు, గనులు క్వారీలు ఇతరత్రా సేవల రంగమే ఆర్థికవ్యవస్థకు కీలకంగా నిలుస్తునానయి. ఈ మూడు రంగాలకంటే సేవలరంగంనుంచే స్థూల రాష్ట్ర విలువలజోఎడింపుకు వాటా ఎక్కువ ఉంది. సేవలరంగం ఒక్కటే రాష్ట్రజిడిపిక 65.7శాతం వాటాతో ఉంది. ఆతర్వాత పారిశ్రామికరంగం 18.5శాతం, వ్యవసాయం అనుబంధ రంగాలు 15.8శాతం చొప్పున జిఎస్‌విఎకు జోడిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క అసెంబ్లీలో గురువారం ప్రవేశపెట్టిన ఆర్థికసర్వేనుచూస్తే తెలంగాణల వ్యవసాయం, పారిశ్రామికరంగాలే ఆర్థికవృద్ధికి కీలకం అని చెప్పకతప్పదు. అదేవిధంగా తలసరి ఆదాయం కూడా పదేళ్లలో గణనీయంగాపెరిగింది. ఆదాయంతోపాటు అప్పులు కూడా పెరిగినట్లు చెప్పకతప్పదు. తలసరి ఆదాయం 2014-15లో 1,24,104 రూపాయలుగా ఉంటే 2023-24 సంవత్సరానికల్లా 3,47,299కు పెరగడం విశేషం. దీన్నిబట్టిచూస్తే రాష్ట్రంలోప్రజల జీవనశైలి సత్వరమే పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే జాతీయ స్థాయి తలసరి సగటు కంటే రాష్ట్ర తలసరి ఆదాయమే పెరిగింది జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం 1.83 లక్షలుగా ఉంటే రాష్ట్ర తలసరి ఆదాయ సగటు 3.47 లక్షలుగా ఉంది. గణనీయంగా వృద్ధిని నమోదుచేసిందనే చెప్పాలి. ఇక వ్యవసాయ అనుబంధ రంగాల్లో నాలుగుశాతం వృద్ధినమోదుచేసింది. రాష్ట్రజనాభాలో 47.3శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. ఇక పారిశ్రామిక రంగపరంగాచూస్తే గత ఏడాది వకూ 10.1శాతం వృద్ధిని నమోదుచేస్తే అత్యంత కీలకమైన సేవలరంగంలో గణనీయంగా వృద్ధి నమోదు చేసింది 14.6 శాతం వృద్ధి నమోదయి నట్లు తేలింది. అయితే ఆదాయంతోపాటే అప్పులు కూడా పెరిగాయి. 2014-15లో 72,658 కోట్లు ఉన్న అప్పు 2023-24 సంవత్సరానికల్లా 6,71,757 కోట్లరూపాయలకు చేరింది. అంటే సుమారుగా 824.5 శాతం పెరుగుదల రికార్డు అయింది. దీన్నిబట్టిచూస్తే తలసరి అప్పు కూడా 8.7 రెట్లు పెరిగింది. పదేళ్లక్రితం 20,251 రూపాయలున్న తలసరి అప్పు1,76,360 రూపాయలుగా ఉన్నట్లు ఆర్థికసర్వే గణాంకాలు చెపుతున్నాయి. దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం ఇకపై ప్రాజెక్టులు, ఇతర కీలక మౌలికవనరుల వృద్ధికోసం అధికంగా రుణసమీకరణపైనే ఆధారపడాల్సి వస్తుంది. ఈ విధానం ఆర్థిక సుస్థిరతకు కొంత విఘాతం కలిగిస్తుందని చెప్పకతప్పదు. ఇక బడ్జెట్‌లో మొత్తం వ్యయం చూస్తే ఈ ఏడాది 2,24,625 కోట్లనుంచి 2,75,891 కోట్లరూపాయలుగా ఉంది. అంటే 22.8శాతం పెరిగింది దీన్నిబట్టిచూస్తే మౌలికనవరుల రంగానికి ఎక్కువ కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా మూలధన వ్యయం కింద 29,669 కోట్లు కేటాయించారు. గత ఏడాది ఉన్న 24,178 కోట్లతో పోలిస్తే 22.78శాతం పెరిగింది. ఇక రాష్ట్రంలో పన్నులద్వారా వచ్చే ఆదాయం 1,38,228 కోట్లుగా ఉంటుందని అంచనావేసారు. గత ఏడాది కంటే 16,.9శాతం పెరుగుతుందని తేలింది. ఇక ఎన్నికల హామీలుగా ఇచ్చిన ఆరు హామీలు అంటే అభయహస్తం కోసం రాష్ట్రప్రభుత్వం 53,196 కోట్లు కేటాయించింది. ఇక వ్యవసాయ ఉత్పత్తిలో కూడా రాష్ట్రం అగ్ర గామిగా నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలం గాణలో మొత్తం వ్యవసాయ రంగ ఉత్పత్తి 414 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ప్రధాన పంటలు పత్తి, వరి, మొక్కజొన్నలనే ఎక్కువగా రైతాంగం సాగుచేసింది. ఇక ఉద్యానవన పంటలపరంగా 12.12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది 53.06 లక్షల మెట్రిక్‌టన్నులు ఉత్పత్తి సాధించినట్లు చెపుతున్నారు. ఉద్యానవన రంగంలో మామిడి, తీపి బత్తాయి, నిమ్మ, జామ, టమోటా, వంకాయ, జీడిమామిడి, దానిమ్మ, పచ్చిమిర్చి,పసుపు పంటలు సాగవుతుండటం గమనార్హం. ఇక వచ్చే ఐదేళ్లలో ఆయిల్‌పామ్ సాగునన 3.5 లక్షల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో ఉన్నట్లు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రనివేదికలో సర్కారు స్పష్టం చేసింది.

**ఆదాయంతోపాటు అప్పులూ ఎక్కువే!**



గురువారం విడుదల చేసిన ఎకనమిక్ సర్వేతో డిప్యూటీ సీఎం భట్టి, ఆర్థిక శాఖ అధికారులు

## తగ్గిన తెలంగాణ వృద్ధి రేటు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ వృద్ధిరేటు జాతీయ వృద్ధిరేటు కన్నా తక్కువ నమోదైంది. 2023-24 సంవత్సరానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3.2శాతం అభివృద్ధి చెందింది. ఇదే కాలానికి భారత దేశ ఆర్థిక రంగం 7.6శాతం తెలంగాణ 7.4శాతం వృద్ధిని నమోదు చేసాయి. అంటే గత సంవత్సరంలో తెలంగాణ వృద్ధిరేటు జాతీయ వృద్ధిరేటు కన్నా తక్కువ అని గమనించాలని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి) ప్రస్తుత ధరల ఆధారంగా లెక్కిస్తే రూ. 14,63,963కోట్లు గత సంవత్సరంతో పోలిస్తే 11.9శాతం వృద్ధిరేటు నమోదైంది. జాతీయస్థాయిలో ఈ వృద్ధిరేటు 9.1శాతం ఉంది. ఆదాయ వృద్ధితో పోల్చినప్పుడు,పెరిగిన రుణం వల్ల ఖర్చుల కోసం ప్రభుత్వం రుణాలపై భారీగా ఆధారపడిందన్న విషయం స్పష్టం అవుతుంది. ఇటువంటి పరిస్థితి ఆర్థిక సుస్థిరతకు ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. ఆదాయాన్ని మించి రుణం నిరంతరంగా పెరుగుతుందంటే కఠోర ఆర్థిక సంస్కరణలు తీసుకురాని పక్షంలో తెలంగాణ ఆర్థిక స్వస్థత ప్రమాదంలో పడుతుందని భట్టివిక్రమార్క ఆందోళన వ్యక్తంచేశారు. దానిని నివారించేందుకు ఆర్థిక వ్యయాన్ని ఆదాయన్ని సమన్వయపరిచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఆయన అన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం 2023-24 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం 3,47,299 రూపాయలు జాతీయ తలసరి ఆదాయం 1,83,236ఉంది అంటే తెలంగాణ తలసరి ఆదాయం 1,64,063 రూపాయలు ఎక్కువ ఉంది. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం 9,46,862కాగా వికరాబాద్ తలసరి ఆదాయం 1,80,214 రూపాయలు ఉంది. గత ప్రభుత్వ విధానాల వల్ల జిల్లాల మధ్య వ్యత్యాసం పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయ అసమానతలు తగ్గించడానికి విధానాలు రూపొందిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి తెలిపారు. స్థూల విలువలలో సేవల రంగం 65.7శాతం పారిశ్రామికరంగం 18.5శాతం వ్యవసాయరంగం 15.8 శాతం గ్రాస్ వ్యాల్యూ యాడ్ సమకూర్చిందని భట్టి వివరించారు. రాష్ట్ర జనాభాలో 47.3శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు 33శాతం సర్వీసు రంగంపై పారిశ్రామిక రంగంపై 19.7శాతం జీవిస్తునానరు స్థూల విలువ వ్యవసాయ రంగంలో గత సంవత్సరంకంటే 4శాతం వృద్ధిచెందినదని అని భట్టి తెలిపారు. జాతీయ సగటుతో పోల్చితే తెలంగాణలో శ్రమ/కార్మిక శక్తి భాగస్వామ్యరేటు అధికం అని భట్టి వివరించారు.

**జాతీయ స్థాయిలో 7.6 శాతం**
**రాష్ట్ర స్థాయిలో 3.2 శాతం**

## పారిశ్రామిక రంగంలో 10.1% వృద్ధి



**హైదరాబాద్, జులై 25:** రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రెండోప్రధానరంగంగా నిలిచిన పారిశ్రామికరంగం తెలంగాణలో భారీగా వృద్ధిచెందుతోందని సర్కారు భావిస్తోంది. ప్రత్యేకించి ఎంఎస్ఎంఇ రంగానికి మరింతగా ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ఈరంగంలో ఆహారశుద్ధి, ఫార్మారంగం, మైనింగ్ రంగాల్లో కూడా చిన్నచిన్న ఔట్‌లెట్లను ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంనుంచి గణనీయంగా కూడా పారిశ్రామిక ఎగుమతులు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర అభివృద్ధికి వ్యవసాయం తర్వాత రెండోప్రధానరంగంగా ఉన్న పారిశ్రామికరంగం 2022-23 నుంచి 2023-24 సంవత్సరంలో 10.1శాతం వృద్ధిని నమోదుచేసినట్లు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రనివేదికలోస్పష్టంచేసింది. ఈరంగంలో ఉత్పత్తిరంగం ప్రత్యేకించి 9.6శాతం వృద్ధినినమోదుచేయడం విశేషం. ఇక గనుల విభాగంపరంగా సింగరేణి కాలరీస్‌లో గత ఏడాది 20.02 మెట్రిక్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసినట్లుప్రకటించింది. అంతకుముందు సంవత్సరం కంటే 4.3శాతం వృద్ధిని నమోదుచేసింది. ఇక ఖనిజవనరుల విభాగంలో రాబడులు కూడా 5439. 93 కోట్లుగా ఉన్నాయి. రాష్ట్రఖజానాకు గణనీయంగా తన వాటాను అందించింది. కానీ అంతకుముందు ఏడాదితోపోలిస్తే 29.40 కోట్లు రాబడులు తగ్గాయి, మార్కెట్‌ధరల్లో ఏర్పడిన హెచ్చుతగ్గులే ఇందుకు కారణంగా చెపుతున్నారు.

ఈ ఏడాది మేనెలాఖరువరకూ ఖనిజవనరులపరంగా రాబడులు 428.59 కోట్లుగా ఉన్నట్లు రాష్ట్ర నివేదికలో పొందుపరిచారు. అలాగే దావోస్‌లోజరిగిన ప్రపంచ ఆర్థికవేదిక సదసులో తెలంగాణకు 40,423 కోట్ల కొత్త పెట్టుబడుల ప్రణాళికలు అందాయి. అంతకుముందు ఏడాది మొత్తంకంటే రెట్టింపు స్థాయిలో పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధిబృందం దావోస్‌లో ఇన్వెస్టర్లతో జరిపిన సంప్రదింపులే ఇందుకు ఊతం ఇచ్చాయని తెలుస్తోంది. అంతేకాకుండా తెలంగాణలోని అన్ని పరిశ్రమలకు ఏకీకృత క్లియరెన్స్ వ్యవస్థనుప్రవేశపెట్టారు. స్వీయధృవీకరణ అందిన తర్వాత నిర్దిష్టమైన వ్యవధి లోపు క్లియరెన్సులు ఇచ్చేవిధంగా వ్యవస్థలు నిర్మించింది. 2023-24లో మొత్తం 2677 యూనిట్లకు క్లియరెన్సులు ఇచ్చారు. 28,126 కోట్ల విలువైన పెట్టుబడులు అందాయి. ఈ యూనిట్ల స్థాపన ద్వారా 84,929 మందికి ఉపాధికల్పన జరిగిందని అంచనా.

## వైద్యం, ఆరోగ్యానికి రూ.11,468 కోట్లు

**దశలవారీగా దంత, నేత్ర, చెవి, ముక్కు మానసికారోగ్య సంరక్షణ**

**అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం పూర్తి చేస్తాం**

**అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** 2024 25 సంవత్సరానికి సంబంధించి వైద్య, ఆరోగ్య శాఖకు రూ.11,468 కోట్లు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును త్వరలోనే జారీ చేస్తామని వెల్లడించారు. కొత్తగా దశలవారీగా దంత, నేత్ర, చెవి, ముక్కు, గొంతు, మానసికారోగ్య సంరక్షణతో పాటు వాటికి సంబంధించిన పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. గురువారం తెలంగాణ శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఉద్యోగులందరికీ ధైర్యం కల్పించేలా వేతన బకాయిలన్నీ విడుదల చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నర్సింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలకు అవసరమైన బోధన బోధనేతర సిబ్బందిని మంజూరు చేశామనీ, ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 6956 నర్సులకు నియామక ఉత్తర్వులు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజలందరికీ సకాలంలో నాణ్యమైన ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సార్వజనిక ఆరోగ్య సంరక్షణ విధానానికి రూపకల్పన చేస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేస్తూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్టపరి చామనీ, తమ ప్రభుత్వం ఏర్పడగానే గతంలో ఉన్న కవరేజి పరిధిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో ఉన్న 1672 చికిత్సలలో 1375 చికిత్సలకు ప్యాకేజీ ధరలను సగటున 20 శాతం పెంచామనీ, కొత్తగా 163 వ్యాధులను చేరుస్తూ దాని పరిధిని పెంచామన్నారు. ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రిని సైతం గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనీ,కొత్త మెడికల్ కాలేజీలు సాధించుకొచ్చాం అని చెప్పడం తప్ప వాటికి కావాల్సిన నిధులు, వనరులు, వసతులు ఏమీ గత ప్రభుత్వం కల్పించలేదనీ, ఈ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి లోటు లేకుండా చూసుకుంటుందని భట్టి స్పష్టం చేశారు.



## రాష్ట్ర జిడిపికి 65.7% సేవల రంగ వాటా

**ఐటి ఎగుమతుల్లో రాష్ట్రం టాప్**

**హైదరాబాద్,జులై 25:** రాష్ట్ర స్థూల ఆర్థిక విలువల జోడింపులో సేవలరంగ వాటా కీలకంగా మారుతోంది. మొత్తం ఆర్థిక వ్యవస్థకు ఈసేవలరంగం ఎంతో ప్రాధాన్యతా రంగంగా మారుతోంది. ఆర్థికరంగం, హెల్త్‌కేర్, విద్య, పర్యాటకరంగ పరంగా చూస్తే స్థూల ఆర్థిక విలువల జోడింపులో సేవలరంగం 65.7శాతంతో ఉంది. రాష్ట్ర జిఎస్‌డిపికి అత్యధిక వాతా సమకూరుస్తున్న సేవలరంగం రాష్ట్ర ఖజానాకు కూడా కీలకంగా మారుతోంది. 2022-23 సంవత్సరంలో 7,68,384 కోట్లుగా ఉన్న ఈ వాటా 2023-24 సంవత్సరానికి 8,80,569 కోట్లుగా ఉంది. 14.6శాతం వృద్ధిని సాధించినట్లు తెలుస్తోంది. పర్యాటకరంగంలో కొత్తగా 12 కేంద్రాలనుకూడా గుర్తించింది. ఇక ఐటి ఐటి ఆధారిత సేతల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలతిచింది. తెలంగాణ ఐటి రంగంనుంచి ఎగుమతులు 2,41,275 కోట్లవరకూ ఉన్నట్లు ఆర్థిక గణాంకాలు చెపుతున్నాయి. 31.44 శాతం వృద్ధిని నమోదుచేయడంతోపాటు జాతీయ సగటు 9.36శాతాన్ని సైతం అధిగమించింది. ఐటిరంగంలో ఉపాధి కల్పనకూడా పెరిగింది. 2021-22లో 7,78,121 మంది ఉంటే 2022-23 సంవత్సరంలో 9,05,715కి పెరిగింది. ఐటిరంగం వృద్ధికి అనుగుణంగా బ్యాంకింగ్‌రంగం కూడా భారీ స్థాయిలో విస్తరించింది. మొత్తం 6415 బ్యాంకుశాఖలు తెలంగాణలో విస్తరించాయని 47శాతం పట్టణప్రాంతాల్లో ఉంటే 29శాతం గ్రామీణప్రాంతాల్లోను, 24శాతం మండలకేంద్రస్థాయి పట్టణాల్లోను ఏర్పాటు అయ్యాయి. ఇకవాణిజ్యం, ఆతిథ్యంరంగాలకు సంబంధించి 20.81శాతం వృద్ధిని నమోదుచేసాయి. 2022-23లో 2,11,711 కోట్లుకాగా 2023-24 సంవత్సరానికిగాను 2,55,771 కోట్లుగా వృద్ధిని నమోదుచేసింది. ట్రేడ్ అండ్ రిపేర్ సర్వీస్‌గా ఒకటి, ఆతిథ్యరంగం రెండోదిగాను ఈ రంగాని విభజించారు. ఈ రెండు రంగాలనుంచి కూడా ఏటికేడాది 21.2శాతం వృద్ధిని నమోదుచేస్తున్నట్లు తేలింది. ఆతిథ్యరంగంలో అంటే హోటళ్లు, రెస్టారెంట్ల రంగంలో జిఎస్‌విఎ 14.8శాతంగా ఉంది. 11,540 కోట్లనుంచి 13,246 కోట్లకు వృద్ధిసాధించినట్లు రాష్ట్ర ఆర్థిక సర్వేనివేదిక స్పష్టంచేసింది. ప్రపంచ స్థాయి ఐటి సంస్థలన్నింటికీ తెలంగాణ హైదరాబాద్ వేదికగా నిలిచింది. దిగ్గజ ఐటి కార్పొరేట్ సంస్థలతోనే భారీ వృద్ధిని నమోదుచేయడంతోపాటు ఆతిథ్యరంగంలోకూడా హోటళ్లు, రెస్టారెంట్లు, స్టార్ రేటింగ్ ఉన్న సంస్థలు అత్యధికంగా పెరిగాయని తెలుస్తోంది.

## అభయహస్తం అమలు కోసం ప్రత్యేక పోర్టల్

**హైదరాబాద్, జులై 25:** ఎన్నికల్లోప్రధానప్రచార అస్త్రంగా మలుచుకుని విజయం సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపగ్గాలుచేపట్టిన తర్వాత ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులకు ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసింది. ప్రజాపాలన పేరుతో వెబ్‌పోర్టల ప్రారంభించడంతోపాటు ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందించినట్లు ఆర్థిక సర్వే నివేదికలో ప్రస్తావించింది. ఎన్నికలకు ముందు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా సీఎంగా రేవంత్‌రెడి ప్రమాణస్వీకారం చేయగానే ప్రజాపాలన వెబ్‌సైట్ పనులు వేగం అయ్యాయి. నిత్యం ప్రజలనుంచి అందుతున్న అర్జీలను కంప్యూటరీ కరించడం వాటి ప్రగతిని కూడా వీటిలో నమోదుచేయడం జరుగుతోంది. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా ఈ స్కీంలకోసం దరఖా స్తులు కూడా యాప్, పోర్టల్ ద్వారానే చేసుకునేలా వెసులుబాటును అందించినట్లు వెల్లడించింది. ఆరు ప్రాథమిక హామీ పథకాలను కూడా ప్రజాపాలన విభాగంలోనే అమలు చేయాలని నిర్ణఇంచింది. అంతేకాకుండాప్రజావాణి కింద పౌరులనుంచి నిత్యం వచ్చే ఫిర్యాదులు, సమస్యలతోపాటు ప్రభుత్వ సేవల తీరుపైనా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వివరించింది. ఆన్‌లైన్‌లోను, ఆఫ్‌లైన్‌తోపాటు ఫోను, వ్యాట్సాప్‌ల్లో కూడా తమ సమస్యలను నివేదించుకునేవిధంగా ఈప్రక్రియ మొత్తం డిజిటైజ్‌చేసామని వివరించింది. ప్రజాపాలన స్కీం కింద మొత్తం అభయహస్తం కోసం 1.28 కోట్ల దరఖాస్తులు వస్తే వాటిని కంప్యూటరీకరించినట్లు తేలింది. ప్రభుత్వం 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఈ ఆరుగ్యారంటీల్లో భాగం అన్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ 62.13 కోట్లమంది మహిళలు ఉచితప్రయాణంసౌకర్యం వినియోగించుకోగా, 54.75 లక్షల సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లను మహాలక్షిమ పథకం కింద పంపిణీచేసినట్లు చెపుతోంది. ఇక గృహజ్యోతి పథకం కింద 1.37 కోట్లమందికి జీరో విద్యుత్ బిల్లులు పంపిణీచేసారు. వీరంతా 200 యూనిట్లకు దిగువన విద్యుత్ వినియోగించు కుంటున్నవారేనని తెలుస్తోంది. అంతేకాకుండా ప్రజాపాలన విభాగంలో 956 సేవా కేంద్రాలను ఏర్పాటుచేసారు. వీటిలో 556వరకూ గ్రామీణ ప్రాంతాల్లోను, 400 పట్టణప్రాంతాల్లోను పనిచేస్తున్నట్లు రాష్ట్రం చెపుతోంది.




## జాతీయ సగటు కంటే శిశుమరణాల రేటు తక్కువే!



**హైదరాబాద్, జులై 25:** రాష్ట్రంలో గర్భస్థ శిశుమరణాల రేటును గణనీయంగా తగ్గించ గలిగినట్లు ప్రభుత్వం చెపుతోంది. ప్రతి లక్ష జననాల్లో కేవలం 43 మంది మాత్రమే చని పోతున్నట్లు ప్రకటించింది. అలాగే పసికందుల మరణాలు కూడా ప్రతి వెయ్యిలో 21 మంది మాత్రమే మరణిస్తున్నట్లు చెపుతోంది. అయితే జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు ఎంతో మెరుగ్గా ఉందని విశ్లేషిస్తోంది. మొత్తం 35,700 అంగన్‌వాడీ కేంద్రాలద్వారా పౌష్టికా హారం పంపిణీతోపాటు వారికిఆరోగ్య సేవలు కూడా అందిస్తున్నట్లు వెల్లడించింది. మొత్తం 3,32,678 మంది గర్భిణీలు, బాలింతలు, 10,04,408 మంది చిన్నారులకు సేవ లందించినట్లు తేలింది. మూడు నుంచి ఆరేళ్లలోపు 4,69,654 మందిచిన్నారులను కూడా ఈ అంగన్‌వాడీ కేంద్రాలు సంరక్షించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా 8947 పౌష్టికాహారలోపం ఉన్న చిన్నారులను చేరదీసి వారికి పౌష్టికాహారం పంపిణీచేసినట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గణాంకాలుచెపుతున్నాయి. అంతేకాకుండా తక్షణ సేవలకోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను కూడా రాష్ట్రంలో ప్రవేశపెట్టినట్లు రేవంత్ సర్కార్ వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో ఇప్పటివరకూ కవర్‌చేయని ప్రాంతాల్లో ఈ సేవలను అందిస్తున్నట్లు చెపుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలను స్థానిక స్కూళ్లకు జతచేయడంద్వారా ప్రీస్కూలు వాతావరణం పెంపొందిస్తున్నట్లు ప్రభుత్వం లెక్కలు చెపుతోంది. ఇందుకోసం రాష్ట్రంలో 15,640 అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ స్కూళ్ల భవనాలు, ఆవరణల్లోనికి మార్చివేసినట్లు లక్ష్యసాధన దిశగా కొనసాగు తున్నట్లు వివరించింది. అదేవిధంగా రాష్ట్రంలో 35 శిశుసంరక్షణ కేంద్రాలు కూడా ఉన్నాయి. ఈకేంద్రాల్లో 8282 మంది చిన్నారులను సంరక్షిస్తున్నట్లు తెలిపింది. అలాగే 5933 చిన్నారులను కూడా దత్తత స్వీకారం జరిగింది. ఆపరేషన్ ముస్కాన్; చిరునవ్వు స్కీం కింద మొత్తం 4851 మంది చిన్నారులను సంరక్షించారు. 166 మందిని దత్తత ఇచ్చారు. వీరిలో దేశీయంగాను, అంతర్జాతీయంగా కూడా ఈ దత్తత కార్యక్రమాలు జరిగాయి.

### హిజ్రా సంక్షేమ బోర్డు

దేశంలోనే ప్రప్రథమంగా హిజ్రాల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసారు. వారికి సంబంధించి అమలుచేసే విధివిధానాలు,పథకాలు, చట్టాలు, ప్రాజెక్టులు ఈ బోర్డు పర్యవేక్షిస్తుంది. వారికి 50 వేల వరకూ సబ్సిడ రూపంలో చిరువ్యాపారాలు చేసుకునేందుకు సహకరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక పునరావాస పథకం కింద వారికి చేయూత నిస్తున్నా మని, ఇప్పటివరకూ 65 మంది హిజ్రాలకు చేయూత అందించినట్లు చెపు తోంది. అలాగే వారికోసం ప్రత్యేక షెల్టర్‌హోమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, వీరికోసం హార్మోన్ థెరఫీ సేవలు కూడా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఏర్పాటుచేసినట్లు ప్రకటించింది. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వీరికోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించామని తెలిపింది.



గురువారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# ధరణి సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**ఇప్పటి వరకు 1,79,143 దరఖాస్తుల పరిష్కారం**

**గత ప్రభుత్వ పొరపాట్లన్నింటినీ సరిదిద్దుతాం**

**అసెంబ్లీలో మంత్రి భట్టి వెల్లడి**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** ధరణి పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కుట్రపూరితమైన ఉద్దేశ్యంతో ధరణితో గత ప్రభుత్వం చేసిన తప్పులన్నింటినీ సరిదిద్దుతామని స్పష్టం చేశారు. గురువారం 2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా భూమిపై సర్వ హక్కులు అనుభవిస్తున్న రైతన్నలకు వారి భూమి వారికి కాకుండా ధరణి చేసిందనీ, తమ యాజమాన్యంలో ఉన్న భూములను ధరణి పోర్టల్‌లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పొరపాట్లను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు వేసారిపోయారనీ, గత ప్రభుత్వం చేసిన తప్పులతో ఎంతోమంది వారి భూములను అమ్ముకోలేక పెళ్లిళ్లకు, పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి నానా అగచాట్లు పడ్డారనీ, లోపభూయిష్టమైన ధరణి నిర్వహణ వల్ల చాలా మంది రైతులకు అందాల్సిన రైతు బంధు, రైతు బీమా వంటి ప్రభుత్వ పథకాలు కూడా అందక నష్టపో యారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కా రానికి ఒక కమిటీని నియమించిందన్నారు. ఆ కమిటీ సూచనల మేరకు మొదటి దశలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. మార్చి 1, 2024 నాటికి 2, 26, 740 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, 1, 22, 774 కొత్త దరఖాస్తులు వచ్చాయన్నారు. మొత్తంగా ఉన్న 3,49,514 దరఖాస్తుల్లో నేటి వరకు 1,79,143 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు.

నేటికీ ధరణిలో 35 లావా దేవీలకు సంబంధించిన మాడ్యుళ్లను 10 సమా చార మాడ్యుళ్లను అందుబాటులోకి తీసుకురా వడం జరిగిందనీ, వీటి వల్ల క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందుకు కొంత మేర పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారాల పురోగతిని ఎప్పటికప్పుడు కలెక్టర్లతో సమీస్తున్నదనీ, ధరణి కమిటీ పూర్తి అధ్యయనం తరువాత శాశ్వత పరిష్కారం లభిస్తుం దన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా రూపొందించే బడ్జెట్

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, జులై 25,ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే దిశగా రూపొందించి డిప్యూటి ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 2024-25సంవత్సర బడ్జెట్ స్పష్టమైన విజన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భట్టి విక్రమార్క హైదరాబాద్ వాసుల జీవన నాణ్యతను పెంపొదిచండానికి మరియు ఆర్థిక మరియు సాంస్కృతిక కేంద్రంగా దాని స్థానాన్ని పట్టిష్టంచేయడానికి బడ్జెట్ తయారించారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వాగతించారు. కేవలం పంటరుణాల మాఫీకే




31వేల కోట్లు కేటాయించారని వ్యవసాయం అనుబంధ రంగాలకు 72వేల కోట్లు కేటాయించడం గొప్ప అంశం అని ఆయనఅన్నారు. తెలంగాణ బడ్జెట్ హైదరాబాద్‌ను దాని అభివృద్ధి ఎజెండాలో ముందంజలో ఉంచింది అని ఆయన అన్నారు. నాగోల్ చాంద్రాయణగుట్ట ఇంటర్‌చేంజ్‌లుగా అభివృద్దిచేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడం గొప్ప అంశం అని ఆయన అన్నారు. హైడ్రాకు నిధులు కేటాయించడం ఆహ్వానించదగ్గదని అన్నారు. నీటిపారుదలశాఖకు 22301 కోట్లు కేటాయిండంతో తెలంగాణలో ఇక సాగునీటి వసతి శరవేగంగా ఏర్పడుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసరఫరాల శాఖకు 3836కోట్లుకేయించడం జరిగిందని తెలిపారు. మిల్లర్లపై రికవరిచట్టం విధించడం వల్ల ఎఫ్‌సిఐ నుంచి 3,561కోట్లు బకాయిలు పొందగలిగిందని తెలిపారు. ఈ బడ్జెట్ తెలంగాణ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తుంది అని ఉత్తమ్ అన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టులకు రూ,22,301కోట్లు

**ఆరు ప్రాజెక్టులు ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి**

**12 ప్రాజెక్టులు వచ్చే సంవత్సరానికి పూర్తి**

**హైదరాబాద్, జులై 25,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నాణ్యతతో నిర్మాణం చేయడానికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 22301కోట్ల నిధులు కేటాయించాలని ప్రతిపాదించింది. ఆరు ప్రాజెక్టులను ఈ ఆర్థికసంవత్సరంలో పూర్తిచేయడానికి 12 ప్రాజెక్టులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలని ప్రాధాన్యతగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో 34భారీ,39 మధ్యతరహా మొత్తం 73 నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. వాటిలో 42 ప్రాజెక్టులను పూర్తిచేశారు. అందులో పదిభారీ, 32 మధ్యతరహా ప్రాజెక్టులు పూర్తిచేయడం జరిగింది ప్రస్తుతం 24 భారీ, ఏడు



మధ్యతరహా మొత్తం ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న భారీ, మధ్యతరహా, చిన్న ప్రాజెక్టుల నిర్వహణ కూడా గత పదేళ్ళలలో జరగకపోవడంవల్ల ఆ ప్రాజెక్టు సామర్థ్యానికి అనుగుణంగా ప్రజలకు మేలు జరగడంలేదు. అవి అలాగే వదిలివేస్తే మన జాతీయ సంపదగా భావించే ప్రాజెక్టులు నిరుపయోగం అవుతాయని బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క ఆవేదన చెందారు. ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులను తగిన సమంలో చేపట్టడానికి నిశ్చయించామని భట్టి వివరించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తీసుకున్న తొందరపాటు నిర్ణయాలు డిజైన్‌లో పాలు, నాణ్యతా రహితంగ చేసిన నిర్మాణాలు ఆ ప్రాజెక్టు భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసాయి. ఈ ప్రాజెక్టుగురించి చేసిన ఆర్భాట ప్రచారంతో రైతులు దీనిపై ఎన్నో ఆశలు పెట్టుకన్నారని కొద్దికాలంకే ఈ ప్రాజెక్టు డొల్లతనం బయటపడటంతో రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని భట్టి ఆవేదన చెందారు. ఈ ప్రాజెక్టు అవకతవకలపై విచారణ కమిటిని నియమించామని న్యాయ విచారణ కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకొంటామని వేల కోట్ల ప్రజాధనం వృధా కాకుండా ఆ ప్రాజెక్టును ఎన్‌డిఎస్‌ఏ సూచనలుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హామి ఇచ్చారు. గత ప్రభుత్వం చివరిదశలో ఉన్నచాలా ప్రాజెక్టులను పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేసిందని దీనివల్ల ప్రజాధనం ఖర్చు అయ్యి కూడా ప్రజా అవసరాలు తీర్చడానికి వినియోగంలోకి రాలేదు అని ఆయన అభిప్రాయపడ్డారు.

# సైబర్ టీమ్, టీజీ న్యాబ్ బలోపేతం దిశగా సర్కార్ బడ్జెట్ కేటాయింపులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై25:** సైబర్ క్రైమ్, యాంటీ నార్కొటిక్ బ్యూరో విభాగాలకు గతంలో కంటే భారీగా నిధులు పెంచారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు గత ఏడాది రూ.3.33 కోట్లు ప్రతిపాదించగా ఈ ఏడాది ఐదింతలు పెంచి రూ.15 కోట్లు కేటాయించారు. యాంటీ నార్కొటిక్ బ్యూరోకు గతేడాది రూ.8.50 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.20 కోట్లు కేటాయించారు. డీజీపి,ఐజి శాఖాధిపతులకు రూ.374.48 కోట్లు కేటాయించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ. 100 కోట్లు తగ్గించారు. కీలకమైన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ విభాగానికి అత్యధికంగా రూ.276.44 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నగరంలో మరో కీలకమైన కమిషనరేట్ అయిన సైబరాబాద్‌కు రూ.20 కోట్లు కేటాయించారు. రాచకొండ కమిషనరేట్‌కు



రూ.9.40 కోట్లు కేటాయించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి రూ.20 కోట్లు,జైళ్ల శాఖకు రూ.16.78 కోట్లు కేటాయించారు. విపత్తు నిర్వహణఫైర్ సర్వీసులకు రూ.26.39 కోట్లు, సైనిక సంక్షేమానికి రూ.3.33 కోట్లు,పోలీసు నియామక మండలికి రూ.3కోట్లు,భరోసా కేంద్రాలకు రూ.50లక్షలు,మహిళా భద్రత విభాగానికి రూ.76లక్షలు, ఇంటెలిజెన్స్‌కు రూ.108 కోట్లు,డీజి పరిరక్షణ దళానికి రూ.3.50 కోట్లు,గ్రౌహాండ్స్ విభాగానికి గతేడాది రూ.3.19 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.1.94 కోట్లు మాత్రమే కేటాయించారు. అక్టోపస్ విభాగానికి రూ.4.94 కోట్లు,టిజిఎస్పీ బెటాలియన్లకు రూ.3.26 కోట్లు,ట్రాఫిక్ విభాగానికి రూ.కోటీ, కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణకు రూ.71.55 కోట్లు,జిల్లా పోలీసు ఫోర్స్‌కు రూ.22 కోట్లు,ఫోరెన్సిక్ విభాగానికి రూ.2.23 కోట్లు,కొత్త పోలీస్ స్టేషన్లు, క్వార్టర్ల నిర్మాణానికి రూ.90 కోట్లు,వరంగల్‌లో కమిషనరేట్ భవనానికి రూ.10 కోట్ల కేటాయించారు. జిల్లాలలో ఆఫీస్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి రూ.85 కోట్లు, పోలీస్ అకాడమీకి రూ.284 కోట్లు,పోలీస్ సంక్షేమానికి రూ.5 కోట్లు కేటాయించారు. పోలీస్ స్టేషనరీ,ముద్రణ విభాగానికి రూ.8లక్షలు కేటాయించారు.



# తెలంగాణ బడ్జెట్ 2024-25

# భాగ్యనగరానికి భారీ బడ్జెట్

**హైదరాబాద్‌కు రూ.10వేల కోట్లు**

**జిహెచ్‌ఎంసికి రూ.3,065 కోట్లు**

**హెచ్‌ఎండిఎకు రూ.500 కోట్లు**

**జలమండలికి రూ.3,385 కోట్లు**

**మూసీకి రూ.1,500కోట్లు**

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** తెలంగాణకి ఆర్థికంగా ఆయువుపట్టు అయిన హైదరాబాద్ సమగ్రాభివృద్ధి సాధించినప్పుడే పలు రంగాలకు అవసరమైన వనరులు సమకూడి రాష్ట్రాభివృద్ధికి దోహదపడతాయని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఇది దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నగరాభివృద్ధికి ఎన్నడూలేని విధంగా భారీ ఎత్తున రూ.10వేల కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగర ప్రాధాన్యత దృష్ట్యా నగరాభివృద్ధికి మరింత పెద్ద పీట వేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యం. కోటికిపైగా




జనాభా ఉన్న నగరానికి పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించడంలో జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ, వాటర్‌వర్క్స్ ప్రధాన పాత్ర నిర్వహిస్తాయన్నారు. వాటి సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించేందుకు నిధులను కేటాయించినట్లు తెలిపారు. జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలికవసతుల కల్పనకు రూ.3065కోట్లు, హెచ్‌ఎండిఎ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.500కోట్లు, నగరానికి మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు జలమండలికి రూ. 3385 కోట్లను ఈబడ్జెట్‌లో ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటితో పాటు హైడ్రాకి రూ.200కోట్ల రూపాయలు, ఎయిర్‌పోర్టు వరకు మెట్రో విస్తరణకు రూ.100కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు కోసం రూ.200కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకి రూ.500కోట్లు, పాతనగరానికి మెట్రో విస్తరణకు రూ.500కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్‌పోర్టు సిస్టంకు రూ.50 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కోసం రూ.1500కోట్ల రూపాయలను ప్రతిపా దించినట్లు వెల్లడించారు. మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అన్నారు. 110 చదరపు కిలోమీటర్ల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందేలా ప్రత్యేకత చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మూసి ప్రాజెక్టులో రిక్రియేషన్‌జోన్‌లు, పాదచారుల జోన్‌లు, పీపుల్ ప్లాజాలు, చిల్డ్రన్ థీమ్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌లు అభివృద్ధి చేస్తామన్నారు.

# రికార్డు స్థాయిలో రైల్వే కేటాయింపులు

**2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,336 కోట్ల కేటాయింపు**

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి గత 10 సంవత్సరాలుగా నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైల్వేల అభివృద్ధికి రూ.5336 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధులు 2014-15 బడ్జెట్‌తో పోలిస్తే 21రెట్లు అన్నారు. అదే 2009-14 మధ్యన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగటు కేటాయింపుతో పోలిస్తే ఆరు రెట్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.32,946 కోట్లు విలువైన నూతన రైల్వే ట్రాక్‌ల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. 2009-14 మధ్యన సంవత్సరానికి సగటున 17కిలోమీటర్ల నూతన రైల్వే ట్రాక్‌ల నిర్మాణంజరగగా గత పది సంవత్సరాల కాలంలో సగటున 65 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. తెలంగాణలో 100శాతం రైల్వే విద్యుద్దీకరణ సాధించినట్లు తెలిపారు. నూతన రైల్వే ట్రాక్‌ల నిర్మాణం, విద్యుద్దీకరణతో పాటు రక్షణ పరంగా కూడా రైల్వే శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గత 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 437 రైల్ ఓవర్ బ్రిడ్జిలు, రైల్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగిందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి నిధుల కేటాయింపుల జరగడమే కాకుండా ఆయా రైల్వే స్టేషన్‌లలో పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. వీటితోన పాటు హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వేస్టేషన్‌లపై ఒత్తిడిని తగ్గించేందుకు చర్లపల్లిలో నిర్మిస్తున్న నూతన టర్మినల్ పనులు 99శాతం పూర్తయ్యాయన్నారు. త్వరలోనే చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుందన్నారు. అదేవిధంగా రూ.715 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని తలపెట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

# రీజినల్ రింగ్‌రోడ్‌కు రూ.1,525కోట్లు

**హైదారబాద్,జులై 25,ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రతి గామపంచాయతీ తారురోడ్డుతో మండల కేంద్రానికి అనుసంధానించడానికి తెలంగాణ ప్రభుత్వం సమగ్ర రహదారుల పాలసీని రూపొందిస్తున్నది. అదే విధంగా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రంకు డబుల్‌రోడ్ జిల్లా కేంద్రం నుంచి రాజధానిని అనుసంధానించేందుకు హైవేల నిర్మాణం చేయడం ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. 2024-25 సంవత్సరంలో రోడ్లుభవనాలు శాఖకు 5,790కోట్లు కేటాయింపులు చేశామని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. దశాబ్దకాలంగా అపరిష్కృతంగా ఉన్న కంటోన్మెంట్ లోని రోడ్ల విస్తరణకు, ఎలివేటడ్ కారిడార్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి రక్షణశాఖతో సంప్రదింపులుచేసి భూమి బదిలీకి వారి ఆమోదం కూడా పొందడం జరిగిందని తెలిపారు. ఇది నిజంగా హైదరాబాద్, రాష్ట్ర ప్రజలకు ఒక శుభవార్త అని భట్టి అభిప్రాయపడ్డారు. రీజినల్‌రింగ్ రోడ్ కోసం 1,525కోట్ల రూపాయలు ప్రతిపాదించామని భట్టి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్ హైదరాబాద్ నగరం వలె ఇతర



**ఆర్ అండ్ బికి రూ.5,790కోట్లు బడ్జెట్‌లో కేటాయింపు**

**మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్**

**ప్రతి గామపంచాయతీ తారురోడ్డుతో మండల కేంద్రానికి అనుసంధానం**


ప్రాంతాలు అభివృద్దిచెందాటానికి ఉపయోగపుతుందని భట్టి అన్నారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర ప్రాంతంలో 158.6కిమి పొడ వున్న సంగారెడ్డి- తూప్రాన్- గజ్వేల్- చౌటుప్పల్- షాద్‌నగర్- సంగారెడ్డి రోడ్డును జాతీయరహదా రులుగా ప్రకటించడానికి వీలుగా అప్‌గ్రేడ్ చేయాలని భట్టి ప్రతిపాదించారు. రీజినల్ రింగ్ రోడ్ హైదారాబాదన ఉత్తర,దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాలను జాతీయ రహదారులనెట్ వర్క్‌తో అను సంధానం చేస్తుంది. ఎక్స్‌ప్రెస్‌వే ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని దీనినిర్మాణంకు భూసేకరణ చేసే ప్రయత్నం జరుగుతోన్నది. ట్రాఫిక్ రద్దీకి అను గుణంగా నాలుగులేన్లతో నిర్మించి ఎనిమిది లేన్లకు దాని సామర్థ్యంను పెంచు తామని తెలిపారు. హైదరాబాద్ ఒఆర్‌ఆర్‌కు ఆర్‌ఆర్‌ఆర్‌కు మధ్య పలు పరిశ్రమలు, వాణి జ్యసేవలు, రవాణ పార్కులు మొదలైనవి అభివృద్ది చెందుతాయి అని భట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్‌రోడ్ కు ప్రాథమిక అంచనా ప్రకారం ఉత్తరభాగంలో రూ.13,522కోట్లు వ్యయం అవుతుంది అదే విధంగా దక్షిణ భాగంలో రోడ్డు వేయడానికి రూ.

# బిఆర్‌ఎస్ పాలనలో రూ.6,71,757 కోట్ల అప్పు

**గత ప్రభుత్వం నిర్వాకం వల్ల అప్పులు కట్టడానికి అప్పులు తీసుకునే పరిస్థితి**

**ప్రస్తుత రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,299**

**జిల్లాల తలసరి ఆదాయం మధ్య తీవ్ర అంతరాయం**



**ఆర్థిక లోటు అంచనా రూ. 49,255.41 కోట్లు,**

**ప్రాథమిక లోటు అంచనా రూ. 31,525.63కోట్లు**

**రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై25:** డిసెంబర్,2023లో మా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేసే నాటికి రూ.6,71,757 కోట్ల అప్పులు ఉన్నట్లు తేలిందని ఆర్థిక మంత్రి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.35,118 కోట్ల రుణాలు తీసుకోగా, గతప్రభుత్వం చేసిన రుణాలలో అసలు,వడ్డీలతో కలిపి రూ.42,892 కోట్ల బకాయిలను చెల్లించామన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న రుణాల కన్నా రూ.7,774 కోట్లు ఎక్కువగా రుణాలు ఈ కొద్ది నెలల్లోనే చెల్లించమన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల చివరికి,అప్పులు కట్టడానికి అప్పులు తీసుకునే పరిస్థితికి రాష్ట్రం దిగజారిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా సంక్షేమాన్ని మాత్రం విస్తరించలేదని, డిసెంబర్ నుంచి నేటి వరకు రూ.34,579 కోట్లు వివిధ పథకాలపై ఖర్చు చేశామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 20వేల 944 కోట్లు,మూలధన వ్యయం రూ.33వేల 486 కోట్లు ఉంటుందని భట్టి ప్రతిపాదించారు. రుణాలు,అడ్వాన్సులు చెల్లింపులకు రూ.19వేల 626 కోట్లు,మూలధన పంపిణీకి రూ.17వేల ఒక కోట్లని అంచనావేశారు. రెవెన్యూలోటు రూ.244 కోట్లు ఉంటుందని అంచనా వేసిన ప్రభుత్వం, మొత్తం ద్రవ్యలోటు రూ.49వేల 255 కోట్లుగా లెక్కగట్టింది. 2023-24 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,299 అని భట్టి తెలిపారు. జాతీయ తలసరి ఆదాయం రూ.1,83,236, జాతీయ తలసరి ఆదాయంతో పోల్చితే లక్షా 64వేల 63 రూపాయలు ఎక్కువని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం 9,46,862కాగా వికరాబాద్ తలసరి ఆదాయం 1,80,214 రూపాయలు ఉంది. గత ప్రభుత్వ విధానాల వల్ల జిల్లాల మధ్య వ్యత్యాసం పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయ అసమానతలు తగ్గించడానికి విధానాలు రూపొందిస్తుందని డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

# రూ.31వేల కోట్లు చెప్పి, బడ్జెట్‌లో రూ.15,470 కోట్లు కేటాయింపు

**రైతు రుణమాఫీని వాయిదా వేస్తారా: బిఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు విమర్శ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై25:** ఎన్నికల్లో గ్యారంటీల గారడి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బడ్జెట్‌లో అంకెల గారిడీ చేసిందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలా ఉందని,ఈ బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలు నీరుగారిపోయాయి,సంక్షేమం సన్నగిల్లిందని, అభివృద్ధి అగమ్యగోచరమైందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ చేస్తామని ఊరూరా దేవునిపై ఒట్లు పెడితే నిజం అని నమ్మాం, కానీ రూ.31వేల కోట్లతో ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తున్నామని బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన భట్టి విక్రమార్క బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.15,470 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ నిధులతో ఒకేసారి రుణమాఫీ ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. రుణమాఫీని వాయిదా వేస్తారా బడ్జెట్‌లో చూపకుండా ఇంకెక్కడి నుంచి నిధులు తెస్తారని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను తీవ్రంగత నిరాశ పరిచిందన్నారు. గ్యారెంటీలు గాడి తప్పాయని, డిక్లరేషన్లన్నీ డీలా పడ్డాయనివిమర్శించారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలయ్యాయన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సభలో నిలదీస్తామన్నారు. ప్రజలను బురిడీ కొట్టించేం దుకు,భ్రమలు పెట్టేందుకు భట్టి విక్రమార్క చాలా ప్రయత్నించారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది మొదటి బడ్జెట్ అని రాష్ట్రానికి ఏదైనా దశ దిశ చూపిస్తారనుకున్నామన్నాం, కానీ ఎలాంటి దశ దిశ లేకుండా తిరోగమనం వైపు తీసుకువెళ్లే బడ్జెట్ అని హరీశ్‌రావు విమర్శించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని బాండుపేపర్లలో రాసిచ్చిన ఆరు గ్యారెంటీలకు కేటాయింపులు బడ్జెల్‌లో ఎక్కడా అని ప్రశ్నించారు.



మేడిగడ్డకు వెళ్తూ అలియాబాద్‌చౌరస్తావద్ద గల ఫిస్తా నుంచి బయటకు వస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### మేడిగడ్డకు వెళ్తూ అలియాబాద్ చౌరస్తా వద్ద

# ఆగిన కెటిఆర్ బృందం

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్యే కెటి రామారావు (కెటిఆర్), పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నగరం నుంచి మేడిగడ్డకు శామీర్‌పేట రాజీవ్‌రహదారిన వెళ్తూ అలియాబాద్ చౌరస్తా వద్ద గల ఫిస్తాహౌజ్ వద్ద గురువారం ఆగారు. ఫిస్తాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యేలు సిహెచ్ మల్లారెడ్డి, పి.సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, రమణ, సత్యవతిరాథోడ్, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, మరి కొందరు భోజనం చేసి ఆ తరువాత శామీర్‌పేటమండలం నుంచి రాజీవ్ రహదారిన మేడిగడ్డకు బయలు దేరటం జరిగింది. అయితే ఈగురువారం రాత్రి రామగుండంలో బస చేసి శుక్రవారం ఉదయం మేడిగడ్డకు చేరుకుంటారని పార్టీ నాయకుల నుంచి సమాచారం. అయితే మరి కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నగరం నుంచి సాయంత్రం శామీర్‌పేట రాజీవ్ రహదారిన మేడిగడ్డకు బయలు దేరినట్లు సమాచారం. అలియాబాద్ చౌరస్తావద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల బృందానికి శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మండల మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, పలువురు వారికి ఘనంగా స్వాగతం పలికారు.



ఐ ఏట్ ఇండియ నాటకంలో ఒక దృశ్యం

## పేదవాడి దీనావస్థే'ఐ ఏట్ ఇండియ' సాంఘిక నాటకం

### విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్(నాంపల్లి), జులై 25 ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతీనెలా నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్న దానిలో భాగంగా గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పేదవాడి కడుపుమంట, దీనావస్థకు అద్దంపడుతూ ప్రదర్శింపడిన సాంఘిక నాటకం ఐ ఏట్ ఇండియ అని సంస్థ అధ్యక్షుడు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. గడచిన 78ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ పేదవాడు మరింత పేదవాడిగా, గొప్పవాడు ఇంకాస్త గొప్పవాడిగా స్థాయిలు పెరిగాయి కానీ తమ బతుకులు మార్చేస్తారని మండుటెండలో కలలుకంటున్న పేదవాడి ఒరుగుతుంది ఏమీలేదని, ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చిన ఒక రాజకీయ నాయకుడికి తాము గడుపుతున్న దుర్భర జీవితాన్ని రుచి చూపించాలనుకుని పేదవాడు చేసే ప్రయత్నంకథాంశంగా ఐఏట్ ఇండియ (నేను తిన్నాను, నేను తింటాను, నేను తినేస్తాను) నాటకం డా. ఎం.ఎస్.చౌదరి రచన, దర్శకత్వంలో న్యూస్టార్ మోడ్రన్ థియేటర్‌ఆర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ విజయవాడ వారి సమర్పణలో విచ్చేసిన అశేష ప్రజానీకానికి కళ్లకుకట్టినట్లు అద్భుతంగా ప్రదర్శింపబడిప్రతిఒక్కరి మన్ననలుపొంది ఆలోచింపజేసింది.

### పరకాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి దాడి

# రూ.80వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్, రైటర్

**పరకాల- ప్రభాతవార్త:** పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గురువారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఓ డాక్యుమెంట్ రైటర్ ద్వారా రూ.80వేలు తీసుకుంటుండగా సబ్‌రిజిస్ట్రార్ సునితను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీస్పి సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పరకాల పురపాలక సంఘం విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన లడే సాంబలక్ష్మి తన కుమారులు లడే శ్రీనివాస్, శ్రీకాంత్‌లకు గ్రామంలో గల 9గుంటల భూమిని గిఫ్ట్ డిడి చేసేందుకుగాను పరకాలలోని డాక్యుమెంట్ రైటర్ బొట్ల నరేష్‌ను సంప్రదించారు.

నరేష్ సదరు భూమి డాక్యుమెంట్ తీసుకొని సబ్ రిజి స్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా సబ్ రిజిస్ట్రార్ రూ80వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పి సాం బయ్య తెలిపారు. శ్రీనివాస్ శ్రీకాంత్‌లు ఏసీ బీ అధికారులను సంప్రదించగా సబ్ రిజిస్ట్రార్ కార్యా లయంపై దాడి చేసి రైటర్



పట్టుబడిన సునీత, రైటర్ నరేష్

బొట్ల నరేష్ ద్వారా పరకాల సబ్ రిజ్సిట్రార్ సునీత, రూ.80వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిం దని ఏసీబీ డీఎస్పి సాంబయ్య తెలిపారు. నగ దును స్వాధీనం చేసుకొని సబ్ రిజిస్ట్రార్ సుని తతో పాటు రైటర్ బొట్ల నరేష్‌లను అదుపులోకి తీసుకొని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపర్చినట్లు ఏసీబీ డీఎస్పి సాంబయ్య వివరించారు.

### ఏసీబీకి పట్టుబడిన మరో ఖాకీ..

# రూ.20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎస్ఐ

### ఎఫ్ఐఆర్ కాపీ కోసం డబ్బులు డిమాండ్



పట్టుబడిన పాల్వంచ ఎస్సై రాము

**పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న బాణాల రాము ఓ కేసు విషయంలో హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న పాల్వంచకు చెందిన లక్ష్మారెడ్డి నుంచి డబ్బుల్ డిమాండ్ చేశారు. పాల్వంచకు చెందిన శ్రావణి అనే మహిళ కొత్తగూడెంకు చెందిన బాలసాని గణేష్‌గౌడ్ అనే వ్యక్తికి అప్పుగా డబ్బులు ఇచ్చింది. ఆ అప్పును తీర్చకుండానే సదరు వ్యక్తి మృతి చెందడంతో తనకు డబ్బులు ఇవ్వాలని సదరు మహిళ గణేష్ గౌడ్ కుటుంబ సభ్యులపై కొత్తగూడెం కోర్టులో కేసు వేసింది. వారికి చెందిన ఆస్తిపై కూడా కోర్టులో కేసు ఉండటంతో పాల్వంచ పట్టణానికి చెందిన చావా శ్రీనివాస్ అనే వ్యక్తి ఆ ల్యాండ్‌ను కొను గోలు చేశారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఆ భూమిని ఎందుకు కొనుగోలు చేశారని సదరు మహిళన్యాయవాది లక్ష్మారెడ్డిద్వారా సంప్రదించగా తానే ఆ డబ్బులు ఇచ్చేస్తా నని మాటిచ్చాడు. ఈ క్రమంలో సదరు వ్యక్తి చావా శ్రీని వాస్ తన అనచరులతో బెదిరింపులకు పాల్ప డ్డాడు. దీనిపై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో 2024 మే 19న పట్టణ ఎస్సైకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై ఎలాంటి చర్యలు తీసు కోకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అదే విధంగా కొత్తగూడెం కోర్టులో ఈ నెల 3వ తేదీన ప్రైవేట్ కేసు దాఖలు చేయగా ఎట్టకేలకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో చార్జిషీట్ దాఖలు చేయడానికి కోర్టుకు ఎఫ్ఐఆర్ కాపీ కావాలని సదరు న్యాయవాది లక్ష్మారెడ్డి పాల్వంచ పట్టణ ఎస్సై రామును సంప్రదించగా తనకు లంచం ఇవ్వాలని, ముందుగా రూ.20 వేలు ఇస్తే ఎఫ్ఐఆర్ కాపీని ఇస్తానని డిమాండ్ చేశారు. దీంతో న్యాయవాది హైదరాబాద్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ అధికారులు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ రమేష్‌కు సమాచారం అందించారు. దీంతో ఏసీబీ అధికారుల పథకం ప్రకారం గురువారం సదరు ఎస్సై రాము ఇంటికి వెళ్లి న్యాయవాది డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టణ ఎస్సైపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# మహారాష్ట్ర నేతలతో ప్రధానిమోడీ భేటీ



**న్యూఢిల్లీ,జులై 25:** మహారాష్ట్రలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నిలకోసం ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రధానిమోడీ మహారాష్ట్ర మహాయుతి నేతలతో సమావేశం అయ్యారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పియూష్‌గోయల్‌లు కూడా ఈ నాయకులతోపాటు భేటీలో పాల్గొన్నారు. వచ్చే అక్టోబరు నెలాఖరులోపు అసెంబ్లీకి ఎన్నికలు వస్తాయన్న అంచనాలు ఇప్పటినుంచే మొదలయ్యాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న బిజెపి ఇతరమిత్రపక్షాలు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించే లక్ష్యంతో ముందుకుపోవాలని మోడీ దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. గురువారం మొత్తం ఎంపిలు, మంత్రులు, కేంద్రనేతలు సమావేశంలో పాల్గొన్నారు. మహారాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి అసెంబ్లీఎన్నికల్లో తమ వర్గానికి 90స్థానాలు డిమాండ్‌చేసిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవలే అజిత్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన సందర్భంగా సీట్లనుప్రస్తావించడంతో నేతలు అప్రమత్తం అయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్‌కుముందే సీట్ల పంపకం జరిగిపోవాలని అజిత్‌పవార్ పట్టు బడుతున్నట్లు తెలుస్తోంది. చివరినిమిషం వరకూ వేచి ఉండటంవల్లనే లోక్‌సభ ఎన్నికల్లో నష్టం జరిగినట్లు భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 28 స్థానాలకుగాను తొమ్మిది మాత్రమే గెలిచింది. 2019లో 23 స్థానాలు గెలిచిన బిజెపి ఇపుడు తొమ్మిది స్థానాలకు పడిపోయింది. అజిత్‌పవార్ ఎన్సీపీ కేవలం ఒకే ఒక్కస్థానం రాయ్‌గడ్‌ను గెలిస్తే శరద్‌పవార్ ఎన్సీపీ ఎనిమిది స్థానాలు గెలిచింది.

ఇక ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన 100 స్థానాల్లో పోటీచేస్తామని చెపుతుంటే బిజెపి మాత్రం కనీసం 160 నుంచి 170 స్థానాలు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సొంతంగానే ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు యోచిస్తోంది.

# ఏజెన్సీలో పేలిన తూటా..

### గుండాల..తాడ్వాయి మండల సరిహద్దులో ఎన్‌కౌంటర్

### మృతుడు మావోయిస్టు సభ్యుడు అశోక్‌గా గుర్తింపు



మృతి చెందిన మావోయిస్టు (ఫైల్)

**గుండాల ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చాలా సవత్సరాల తర్వాత తూటా పేలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామరతోగు ములుగు జిల్లా తాడ్వాయి మండలం బల్లేపల్లి సరిహద్దుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుడు భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన అశోక్ (34) అలియాస్ విజేంధర్‌గా పోలీసులు గుర్తించారు. ఈ నెల28వ తేదీ నుంచి మావోయిస్టు వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల కోసం ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడు తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాల సరిహద్దు ప్రాం తమైన తాడ్వాయి మండలం వీరాపురం, నరసాపురం, బల్లేపల్లి గుండాల మండలం దామరతోగు సరిహద్దు ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులు తారస పడటంతో ఎదురు కాల్పులు జరిగిన నేపథ్యంలో మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసు వర్గలు పేర్కొంటున్నాయి. పోలీసులు, మావోయిస్టుల కదలిక నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుం దోనని గిరిజన ప్రజలు బిక్కుబిక్కు మంటూ భీతిల్లిపోతున్నారు. **గుండాల మండలంలో చాలా సంవత్సరాల తర్వాత..**గుండాల మండలంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సింగన్న ఎన్‌కైంటర్ అనంతరం న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన అజ్ఞాత దళకమాండర్ లింగన్న 2019 జులై 30న రోళ్లగడ్డ సమీపంలో పందిగుట్ట వద్ద మృతి చెందిన సంఘటన విధితమే. ఆ తర్వాత 2020 సెప్టెంబర్‌లో మావోయిస్టు దళసభ్యుడు శంకర్ అలియాస్ దేవేందర్ పోలీసు ఎన్‌కౌంటర్లో మృత్యువాత పడ్డాడు. గత నాలుగేళ్లుగా ఈ మండలంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. చత్తీస్‌ఘడ్‌లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌ల నేపథ్యంలో మావోయిస్టులు తమ ఆవాసాల కోసం చత్తీస్‌ఘడ్‌ను వీడి గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారనే ఇంటిలిజెన్స్ సమాచారంతో పోలీసులు అప్రమత్తమవుతన్నారనే వార్తలు వినబడుతున్నాయి.




## న్యాయమూర్తులను కించపరిచిన కేసులో రూ.లక్ష జరిమానా

**న్యూఢిల్లీ,జులై 25:** న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విడియోలు పోస్టుచేసినందుకుగాను ఢిల్లీహైకోర్టు ఒక వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా విధించింది. ఉదయ్‌పాల్ సింగ్ అనే వ్యక్తి న్యాయమూర్తులపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేస్తూ విడియో పోస్టుచేయడంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. అయితే ఈకేసును విచారించిన న్యాయస్థానం బేషరతుగా లిఖితపూర్వక క్షమాపణలు చెప్పడంతో అనుమతించి ఆతడికి భవిష్యత్తులో ఇలా వ్యవహరించకుండా ఉండేందుకుగాను లక్షరూపాయలు జరిమానా విధించింది. అంతేకాకుండా కోర్టుధిక్కార పిటిషన్‌ను కూడా నిలిపివేసింది. తాను పోస్టుచేసిన విడియోవల్ల ఇలా జరుగుతుందని తాను ఊహించలేదని, 2022 ఆగస్టు 24వ తేదీ పోస్టుచేసిన విడియోపట్ల తాను బేషరతుగా క్షమాపణలు చెపుతున్నట్లుప్రకటించాడు. తాను లక్ష రూపాయలు జరిమానాను డిపాజిట్‌చేసేందుకు సిద్ధమేనన్నారు. కోర్టు రిజిస్ట్రీలో డిపాజిట్ చేయాలని న్యాయమూర్తులు ఆదేశించారు. ఈ మొత్తం 25 వేలు ఢిల్లీహైకోర్టు న్యాయసేవల కమిటీకి,ఢిల్లీ ఇండిజెంట్ డిజేబుల్డ్ లాయర్స్ ఫండ్; నిర్మల్ ఛాయా చిల్డ్రన్, నిరాశ్రయ మహిళలకు అందించేందుకు కోర్టునిర్ణయించింది. 2024 మే 3వ తేదీ హైకోర్టు ఉదయ్‌పాల్ సింగ్‌ను కోర్టుధిక్కారనేరం కింద శిక్షించింది. అయితే తాను కోర్టు న్యాయమూర్తులను కాని, కోర్టు ప్రతిష్టను కాని కించపరచాలని, అవమానించాలన్న ఉద్దేశ్యంతో చేయలేదని లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పడంతో న్యాయమూర్తులు శాంతించారు. పిటిషనర్‌పై కోర్టుధిక్కారం కింద విచారణచేయాలంటూ సుధాప్రసాద్ అనే క్లయింటు న్యాయవాది గగన్ గాంధీసాయంతో పిటిషన్ దాఖలుచేయడంతో హైకోర్టు తన తీర్పు వెల్లడించింది.

## నిందితుల జాబితా నుంచి దస్తగిరిని తొలగించిన సిబిఐ కోర్టు

### వివేకా హత్య కేసులో కీలక పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై25:** వివేకా హత్య కేసులో మాజీ డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తనను సాక్షిగా పరిగణించాలంటూ దస్తగిరి నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై గురువారం న్యాయస్థానం విచారణ చేపట్టింది. అప్రూవర్‌గా ఇప్పటికే కోర్టు అనుమతి ఇచ్చిందని, అందుకే తనను నిందితుల జాబితా నుంచి తొలగించాలని దస్తగిరి తన పిటీషన్‌లో పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో తనను సాక్షిగా పరిగణించాలంటూ కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. సిబిఐ చార్జిషీట్‌లోనూ తనను సాక్షిగా పేర్కొన్నారన్న విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లాడు. దస్తగిరి పిటిషన్‌లో అంశాలను పరిగణనలోకి తీసుకున్న సిబిఐ న్యాయస్థానం వివేకా హత్య కేసు నిందితుల జాబితా నుంచి దస్తగిరి పేరును తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

## ఖనిజాలు, గనులపై రాయల్టీ హక్కు రాష్ట్రాలదే

### పన్ను విధించే అధికారం పార్లమెంట్‌కు లేదు

### సుప్రీంకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్, జూలై25, ప్రభాతవార్త:** ఖనిజాలు, గనులు ఉన్న భూములపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. గనులు, ఖనిజాల అభివృద్ధి నియం త్రణ చట్టం ప్రకారం పన్నులు వసూలు చేయడానికి రాష్ట్రాల అధికారాలను పరిమితం చేయలేదని తెలిపింది. ఈ మేరకు తొమ్మిది మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం తీర్పునిచ్చింది. తీర్పును 8:1 మెజార్టీతో అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. ఖనిజాలపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకు ఉందా లేదా అనే విషయం తేల్చాలని కోరుతూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, మైనింగ్ కంపెనీల తంపున సుప్రీంకోర్టులో 86 పిటీషన్లు దాఖలయ్యాయి. దీనిపై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సతీష్ చంద్రశర్మ, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీలతో కూ డిన ధర్మాసనం దీనిపై ఎనిమిది రోజుల పాటు విచారణ చేపట్టింది. తదుపరి మార్చి 14వ తేదీన తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా గురువారం దీనిపై తుది తీర్పు వెల్లడించింది. మైనింగ్ ఆపరేటర్లు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించేది రాయల్టీ పన్ను కాదని, ఖనిజాల వెలికితీత కోసం చేసే కాంట్రాక్టు చెల్లింపు మాత్రమేనని ధర్మాసనం తెలిపింది. కాబట్టి ఖనిజ హక్కులపై అదనపు లెవీ, సర్‌ఛార్జి విధించే హక్కు రాష్ట్రాలకు ఉందని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని జాబితా 11లోని ఎంట్రీ 50 ప్రకారం ఖనిజ హక్కులపై పన్ను విధించే అధికారం పార్లమెంట్‌కు లేదని పేర్కొంది.

## అనవసరంగా ఎమ్మెల్యేగా గెలిచా..

### ప్రజలకోసం మాట్లాడేవారు అసెంబ్లీలో ఒక్కరూ లేరు

### ఇద్దరు మాట్లాడితే 60మంది భజన

### కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆవేదన



తాను ఎమ్మెల్యేగా అనవసరంగా గెలిచి అసెంబ్లీకి వచ్చానని బాధగా అనిపిస్తుందంటూ కామా రెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం బడ్జెట్ సమావేశాలకు ముందు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ..అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. లోపల ఒకరినొకరు తిట్టుకుంటూ బయటమాత్రం చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారని విమర్శించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన తనకు సభలో ఎలా వ్యవ హరించాలో తెలుసని చెప్పారు. గతంలో అసెంబ్లీ మీదుగా వెళ్లేటప్పుడు అసెంబ్లీకి వెళ్తానా అనుకునే వాడినని, ప్రజలకు ఎమ్మెల్యేలు మంచి చేస్తారని భావించేవాడినని గుర్తుచేసుకున్నారు. కానీ కొందరు జీతాలు తీసుకుని కూడా అసెంబ్లీకి రావడం లేదని..మరికొందరు బాధ్యతారహితంగా వ్యవరహిస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు నాయకులు మాట్లాడితే 60మంది వారికి భజన చేస్తున్నారని దుయ్యబట్టారు. అసలు అసెంబ్లీలో ప్రజలగురించి మాట్లాడే నాయకులే లేరని ,ప్రజా సమస్యల గురించి ప్రస్తావించాలన్న ఆలోచన కూడా వారికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇదొక ఆర్టిఫిషియల్ బడ్జెట్ ; బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్టిఫిషియల్ అంటూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిం దని చెప్పి..ఇప్పుడు ఎలాంటి ప్రస్తావన చేయ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్స్ టైల్స్ రంగానికి నిధులు ఇవ్వలేదని విమర్శలు చేశ్తారని ఫైరయ్యారు. భట్టి బడ్జెట్ ..వట్టి బడ్జెట్టేనని ఆయన ఎద్దేవా చేశారు. దీనిపై సభలో సర్కార్‌ను ప్రశ్నిస్తామని పాల్వాయి పేర్కొన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్..

### 6గ్యారెంటీలు..420 హామీలు ఉత్తమాటలే

### బిజెపి ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఆరుగ్యారంటీలు ,420 హామీలు ఉత్తమాటలేనని బడ్జెట్ ద్వారా అర్థమవుతుందని బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి , జాబ్ నోటిఫికేషన్ల ప్రస్తావన లేదన్నారు. రైతుభరోసాకు నిధులు లేవని ,భట్టి బడ్జెట్ ప్రజా వ్యతిరేకబడ్జెట్ అని విమర్శలు చేశారు.గత ప్రభుత్వం కాళేశ్వరంతో తెలంగాణను దోచుకుంటే ..కాంగ్రెస్ ప్రభుత్వం మూసీపేరుతో దోచుకునే కుట్రలు చేస్తుందని ఆరోపించారు.

### ఇది అప్పులు..ప్రజావ్యతిరేక బడ్జెట్

#### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

బడాబాబులు ,అప్పుల ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏరకంగా 62వేలకోట్ల అప్పు తీసుకుంటారో చెప్పాలి. అప్పులు కుప్పలుగా ఉంటే మరిన్ని అప్పులు చేసి మరింత దివాలా చేయాలని చూస్తున్నారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా కేటాయింపులు చేయలేదు. ఏడు మాసాల నుంచి నిరుద్యోగ భృతి కింద 10వేల కోట్లు బకాయిపడ్డారు. అది క్కడా చూపించలేదు. మహిళలకు ఇస్తామన్న 2500బడ్జెట్‌లో ఎక్కడా పొందుపరచలేదు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను ప్రభుత్వం మోసం చేస్తుంది. అరకొర నిధులతో నీటిపారుదల ప్రాజెక్టులను ఏవిధంగా ముందుకు తీసుకెళ్తారు. 52వేలకోట్ల రెవెన్యూ చూపిస్తున్నారు. అదనపు రెవెన్యూ ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేదంటూ ఏలేటి విమర్శించారు.

### కెసిఆర్‌ను జైలుకు పంపడం ఖాయం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

కాంగ్రెస్ విప్ బీర్ల ఐలయ్య మాజీ సిఎం కెసిఆర్‌పై ఫైరయ్యారు. మీడియా పాయింట్ వద్ద ఆయన మాటల్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కెసిఆర్ విమర్శిస్తున్నారు. నిన్ను జైలుకు పంపే బాధ్యత మేం తీసుకుంటాం. మీడియా పాయింట్‌కు వచ్చిన నువ్వు కోర్టు బోనుకు కూడా వెళ్తావ్ కేసిఆర్ ..? గతంలో గొల్లకురుమల గొర్ల మీద తిన్నావ్.. ఇప్పుడు తగిన బుద్ది చెబుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసింది. ఈబడ్జెట్‌ను చూసి తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే మీకు బుద్ది చెప్పారు అని ఐలయ్య చెప్పుకొచ్చారు.

### ఇష్టంలేని పెళ్లికొడుకులా కెసిఆర్ ఆసెంబ్లీలో కూర్చున్నారు

#### బడ్జెట్ అంకెలను చూడకుండానే ఊకదంపుడు ఉపన్యాసం

#### కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఇన్నాళ్లకు అసెంబ్లీకి వచ్చిన కెసిఆర్ ఇష్టంలేని పెళ్ళికొడుకులా సభలో కూర్చున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ మీడియా పాయింట్ ను బహిష్కరించిన కెసిఆర్ ఇప్పుడు అక్కడికి వచ్చి మాట్లాడారన్నారు. ప్రజాస్వామ్యంలో అన్నీ సాధ్యమేనన్నారు. కెసిఆర్ బడ్జెట్ అంకెలను చూడలేదని ..చదవకుండానే మీడియాతో ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలను విస్మరించిందని కానీ తాము ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఆరుగ్యారెంటీల అమలు చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు తెలిపారు.

### కేంద్ర బడ్జెట్‌పై కెసిఆర్‌కు ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టలేదు : విప్ అడ్లూరి లక్ష్మణ్

పంచకామెర్ల వాడికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు బోగస్ మాటలు మాట్లాడే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్నీ బోగస్‌గానే కనిపిస్తాయని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వదనద ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రంగాలవారికి న్యాయం చేకూర్చేవిధంగా బడ్జెట్ రూపలక్పలన జరిగిందని అది తెలుసుకోకుండా కెసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఎందుకు కెసిఆర్ ప్రెస్‌మీట్ పెట్టలేదో ..నిన్న జరిగిన చర్చలో ఎందుకు పాల్గొనలేదో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. .

### ఇది రైతుల బడ్జెట్ : కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టన బడ్జెట్ రైతుల బడ్జెట్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో నీటిపారుదల ప్రాజెక్టులని డబ్బులు కాజేశారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు.త్రాగు నీటి సదుపాయం లేదని..స్కూళ్లలో టీచర్లు సైతం లేరన్నారు. కాని తమ ప్రభుత్వం ఈబడ్జెట్‌లో విద్యా,వైద్య రంగాలకు నిధులు కేటాయిం చడంతోపాటు జాబ్ క్యాలెండర్‌ను సైతం పెట్టడం జరిగిందన్నారు.అలాగే అన్నిరంగాలకు,సంక్షేమానికి ఈబడ్జెట్‌లు నిధులు పెట్టారని తెలిపారు.

### బడ్జెట్‌లో రైతు సంక్షేమానికి పెద్దపీట.. సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



బడ్జెట్‌లో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని ,భవిష్యత్‌లో విద్యా, వైద్యరంగాలకు నిధులు కేటాయించాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ముందుగా మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేశారని, అలాగే విద్యా, వైద్యరంగా నికి కూడా కేటాయింపులు జరిగే బాగుండేదన్నారు. భవిష్యత్‌లోనైనా ఈరంగాలకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన బాధనయత ప్రభుత్వానికి ఉందని గుర్తుచేశారు. ఈసంక్షోభానికి గత ప్రభుత్వం చేసిన అప్పులే కారణమని ..ఇంతటి కష్టకాలంలో ఇలాంటి బడ్జెట్ పెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని కూనం నేని పేర్కొన్నారు.



గురువారం ఢిల్లీలోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు పాఠాలు చెప్పిన రాష్ట్రపతి ముర్ము

# టీచరమ్మగా రాష్ట్రపతి

## విద్యార్థులకు పాఠాలు బోధించిన ద్రౌపది ముర్ము!

**న్యూఢిల్లీ, జులై 25 :** దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము టీచరమ్మగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. దేశ ప్రథమ పౌరురాలిగా ద్రౌపదీ ముర్ము బాధ్యతలు చేపట్టి నేటికి సరిగా రెండేళ్లు. ఈ సందర్భాన్ని ఆమె మరింత ప్రత్యేకంగా మార్చుకున్నారు. తన కెంతో ఇష్టమైన వృత్తి అయిన ఉపాధ్యాయురాలిగా మారారు. ప్రెసిడెంట్ ఎస్టేట్‌లోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఆశ్చర్యపర్చారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తొలుత విద్యార్థుల పేరు అడిగి వారితో ముచ్చటించారు. వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకున్నారు. ఈతరం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, సాంకేతికంగా వీరికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ముర్ము అన్నారు. అనంతరం 'గ్లోబల్ వార్నింగ్'పై వారికి బోధించారు. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరించారు. పర్యావరణ మార్పు ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' గురించి ప్రస్తావించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్కనాటాలని ఆకాంక్షించారు. ఒడిశాకు చెందిన ద్రౌపతి ముర్ము 15వ రాష్ట్రపతిగా 2022 జులై 25న ప్రమాణస్వీకారం చేశారు. దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించిన తొలి ఆదివాసీ వ్యక్తిగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలు కూడా ఈమే.

# ముంబయిలో భారీ వర్షాలు

## రైళ్లు, విమానాలకు అంతరాయం



**పుణే, జులై 25 :** ముంబయిలో కురుస్తోన్న భారీ వర్షాల కారణంగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. మహారాష్ట్ర భారీ వర్షాలతో అతులా కుతలం అవుతోంది. రాజధాని ముంబయి జలమయంగా మారింది. దాంతో విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థలు ప్రయాణికులకు ముందుస్తు హెచ్చరికలు జారీ చేశాయి. వర్షం కారణంగా విమాన సమయాల్లో జాప్యానికి కారణమవుతోందని, విమానాశ్రయాలకు బల్దేరేమందు ఫ్లైట్ స్టేటస్ తనిఖీ చేసుకోవాలని ఇండిగో సంస్థ సూచించింది. స్పైస్ జెట్ నుంచి కూడా ఇదే తరహా ప్రకటన వచ్చింది. ప్రస్తుతం ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఉధృతి తీవ్రంగా వుంది. నగరానికి నీటిని సరఫరా చేసే ఏడు సరస్సుల్లో రెండు ఉప్పొంగుతున్నాయి. సాయన్, బెంబూర్, అంధేరి ప్రాంతాలపై ప్రభావం తీవ్రంగా వుంది.

అంధేరి సబ్‌వే ద్వారా రాకపోకలును నిలిపివేశారు. శుక్రవారం ఉదయం వరకు ముంబయికి రెడ్ అలర్ట్ జారీ అయింది. పుణె, చించ్వాడ ప్రాంతాల్లో వరదనీరు చేరింది. వాతావరణ శాఖ ఇక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఖడక్‌వాస్ల డ్యామ్‌లో భారీ నీరు వచ్చి చేరుతోంది. దీంతో దిగువకు 35,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పుణె కలెక్టర్ సుహాస్ దివాసే వెల్లడించారు.

భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ముంబైలోని అంథేరి సబ్‌వేలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో కుండపోత వర్షాలతో ముంబైలోని లోతట్టు ప్రాంతాలకు పెద్ద ఎత్తున నీరు చేరింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు పెద్ద ఎత్తున అంతరాయం కలిగింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు అంతరాయం ఏర్పడి అనేక చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు పూణే, కొల్హాపూర్‌లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధం ఏర్పడి జనజీవనం స్తంభించింది. పాఠశాలలు మూసివేయబడ్డాయి. ఏక్తానగర్ వంటి వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక శాఖ పడవలను ఉపయోగిస్తుంది. కొన్ని చోట్ల నడుము మట్టం వరకునీరు చేరుకుంది. ఈ క్రమంలో పలు చోట్ల రైళ్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రక టించారు.

ఇక పుణెలో భారీ వర్షాల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు గురువారం ఉదయం నీటమునిగిన హ్యాండ్ కార్ట్‌ను తరలించే ప్రయత్నంలో వీరు కరెంట్ షాక్‌కే బలయ్యారని పోలీసులు తెలిపారు. డెక్కన్ జింఖానా ప్రాంతంలోఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు. ఖడక్‌వాస్లా డ్యామ్ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా గురువారం డ్యాం పూర్తి స్థాయికి చేరుకుంది. కురుస్తున్న వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో మతానది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఈ క్రమంలో పూణే జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను 48 గంటల పాటు మూసేలని ఆదేశించారు. మునిగిపోయే ప్రమాదం ఉన్న వంతెనలపై ట్రాఫిక్‌ను నిషేధిస్తా మని ఆయన వెల్లడించారు.

## ప్రయాణికులపై లండన్ పోలీసుల కర్కశత్వం !



**లండన్, జులై 25:** లండన్ మాంచెస్టర్ ఎయిర్‌పోర్టులో నలుగురు ప్రయాణికులపై అక్కడి పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. వారిని నేలకేసి చితకబాదారు. బ్రిటన్‌లోని ఓ విమానాశ్రయంలో అనూహ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎమర్జెన్సీ సిబ్బందిపై దాడికి దిగిన నలుగురు ప్రయాణికులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తించారు. వారిని దారుణంగా చితకబాదారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇటీవల మాంచెస్టర్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన నలుగురు ప్రయాణికులకు, అక్కడున్న ఎమర్జెన్సీ సిబ్బందికి ఓ విషయంపై వాగ్వాదం జరిగి అది కాస్త ఘర్షణకు దారితీసింది. దీంతో ఆ నలుగురు సిబ్బందిపై దాడికి దిగారు. అక్కడికి చేరుకున్న పోలీసులపైనా దాడికి దిగబోయారు. దీంతో ఆగ్రహానికి గురైన పోలీసులు ఆ ప్రయాణికులతో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు ఓ ప్రయాణికుడి కళ్లల్లో పెప్పర్ స్ప్రే కొట్టాడు. దీంతో ఎయిర్‌పోర్టులో గందరగోళ వాతావరణం ఏర్పడింది. పోలీసులు ప్రయాణికులతో క్రూరంగా ప్రవర్తించారు. ఒక వ్యక్తిని నేలకు అదిమిపెట్టి.. అతడి తలపై కాళ్లతో దారుణంగా తన్నాడు. అనంతరం వారిని అరెస్టు చేశారు. పోలీసులు తీరుపై అక్కడున్న వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రయాణికులతో పోలీసులు అలా ప్రవర్తించడం నిజంగా దారుణం' అంటూ నెటిజన్లు కామెంట్లు గుప్పించారు. ఈ ఘటనపై మాంచెస్టర్ పోలీసులు తాజాగా స్పందించారు. 'ప్రయాణికులు చేసింది తప్పే కానీ వారితో ఆ ముగ్గురు పోలీసులు ప్రవర్తించిన తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇరు వర్గాలకు జరిగిన దాడిలో ఓ మహిళా పోలీసు ముక్కుకు తీవ్ర గాయమైంది. ఈ చర్యకు పాల్పడిన ఓ పోలీసు విధుల నుంచి సస్పెండ్ చేశాం. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాం' అని ప్రకటనలో పేర్కొన్నారు.

# నీట్ యూజి రివైజ్డ్ ఫలితాలు విడుదల

## 5 మార్కులు కోల్పోయిన 4.2 లక్షల మంది



**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ యూజి 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గింది. సవరించిన ఫలితాలను విద్యార్థులు ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని ఎంపిక చేసినా మార్కులిచ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందించాలని ఐఐటి, ఢిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణుల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాంతో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మారింది. తాజాగా ఎన్టీఏ తుది ఫలితాలను వెల్లడించగా సుమారు 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులు కోల్పోయారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు 720కి 720 స్కోరుసాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు. వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

**నీట్ పేపర్ లీక్ కేసు.. చెరువులోంచి 16 ఫోన్లు స్వాధీనం:** నీట్ యుజి 2024 పరీక్ష పేపర్ లీక్ దర్యాప్తులో సిబిఐ దూకుడు పెంచింది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌కు చెందిన నిందితుడు అవినాష్ అలియాస్ బంటీకి సంబంధించిన 16 ఫోన్లను సిబిఐ అధికారులు చెరువులోంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందితుడిని బీహార్‌లోని పాట్నా సిబిఐ కోర్టులో హాజరుపరచగా విచారణ నిమిత్తం జులై 30 వరకు న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. అంతకుముందు ప్రాథమిక విచారణ సందర్భంగా కేసు గురించి బంటీ కీలక విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. పేపర్ లీక్‌కు ఉపయోగించిన 16 ఫోన్లను నిందితుడు చెరువులో పడేయగా టవర్ సిగ్నల్స్ ద్వారా ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్‌లీక్‌లో అరెస్టయిన శశి పాసవాన్‌తో నిందితుడికి సంబంధాలు ఉన్నట్లు సమాచారం.



## లోక్‌సభలో కంగన తొలి ప్రసంగం!

**న్యూఢిల్లీ, జులై 25:** బాలీవుడ్ నటి కంగన రనౌత్ పార్లమెంటులో తొలిసారి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ పార్లమెంటులో తొలి ప్రసాంగాన్ని ప్రసంగించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె .. తమ రాష్ట్రంలో గిరిజన సంగీతం, జానపద కళలు అంతరించి పోతున్నాయన్నారు. సభలో మాట్లాడిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. హిందీలో ప్రసంగించినకంగన.. మండి ప్రజల తరఫున మాట్లాందుకు అవకాశం ఇచ్చిన స్పీకర్‌కు తొలుత కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మాట్లాడుతూ, 'మండిలో వివిధ కళారూపాలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. హిమాచల్‌లో కత్ –కుని అనే హస్తకళ ఉంది. గొర్రె చర్మాన్ని జాకెట్లు, టోపీలు, శాలువాలు, స్వెటర్లు వంటి పలు రకాల దుస్తులు తయారీకి వినియోగిస్తారు.

వీటికి విదేశాల్లో ఎంతో విలువ ఉన్నా... ఇక్కడ మాత్రం అంతరించి పోతు న్నాయి. అందువల్ల వీటికి ప్రోత్సాహమిచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాల్సిన అవసరం ఉంది. హిమాచల్ జానపదం, కళారూపాలు కూడా అంతరించి పోతున్నాయి' అని ప్రసంగంలో పేర్కొన్నారు.

## విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై ఎంపిల ఫిర్యాదు

### స్పందించిన కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



**న్యూఢిల్లీ, జులై 25:** దేశీయ విమానయాన సంస్థ 'ఎయిర్ విస్తారా' టికెట్ ధరలు ఆకస్మికంగా పెరుగుతున్నాయంటూ లోక్‌సభలో కొందరు ఎంపిలు ఫిర్యాదుచేశారు. స్పీకర్ ఓంబిర్లా కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర పౌరవిమానయానమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. లోక్‌సభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె ఎంపి దయానిధి మారన్ ఈ సమస్యను లేవనెత్తారు. ఎయిర్ విస్తారాలో చెన్నై నుంచి ఢిల్లీకి తాను టికెట్ బుక్‌చేసుకునేందుకు ధర చూడగా తొలుత రూ. 25 వేలు చూపించిందని తెలిపారు. బుకింగ్ ప్రాసెస్ పూర్తయ్యాక పేమెంట్ చేసేటప్పుడు మాత్రం ఆ ధర రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతుందని అన్నారు.

దీనిపై వెంటనే ఓం బిర్లా స్పందిస్తూ.. ఇతర ఎంపిల నుంచి కూడా తనకు ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని సభాపతి అభిప్రాయపడ్డారు. దీనికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బదులిస్తూ.. ఈ అంశంపై దర్యాప్తు చేపడుతామని తెలిపారు. సామాన్య పౌరులకు కూడా విమాన ప్రయాణ అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తామన్నారు. 'వినియోగదారుడే దేవుడు. మాకు వారే ప్రథమ ప్రాధాన్యం. చౌక విమానయానం కోసం సాధ్యమైనంత మేర ప్రయత్నాలు చేస్తాం. అంతర్జాతీయ మార్గాల్లోనూ హాలిడే సీజన్లలో టికెట్ ధరలు అధికంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా దర్యాప్తు జరుపుతాం. అయితే, ప్రస్తుత నిబంధనల ప్రకారం.. విమాన టికెట్ ధరలను ప్రభుత్వం నియంత్రిచలేదు. రద్దీ, సెలవులు, విమాన ఇంధన ధర, పోటీ వంటి అంశాలపై ఈ ధరలు ఆధారపడి ఉంటాయి' అని కేంద్రమంత్రి వివరించారు.

# అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్

# ఒబామాకు ఇష్టం లేదట!



**వాషింగ్టన్, జులై 25 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమ్రోక్రటిక్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగడంతో ఆ స్థానంలో భారత సంతి అమెరికన్ కమలాహారిస్ పేరు దాదాపు ఖరారైనట్లు. పార్టీలో మెజారిటీ ప్రజా ప్రతినిధులు, నేతలు ఆమెకు మద్దతు ప్రకటించారు. అయితే, ఇప్పటివరకు మాజీఅధ్యక్షుడు ఒబామా మాత్రం హారిస్‌కు మద్దతుగా బహిరంగంగా ఒక్క ప్రకటన చేయకపోవడం గమనార్హం. అయితే హారీస్ అభ్యర్థిత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ట్రంప్‌పై ఆమె గెలిచే అవకాశాలు లేవని ఒబమా భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. అధ్యక్షపదవికి పోటీ పడేందుకు కమలాహారిస్ సమర్థురాలు కాదని ఒబామా భావిస్తున్నారు. సరిహద్దు ఎప్పుడు వెళ్లని ఆమె వలసదారులందకీ ఆరోగ్యభీమా ఉండాలని మాట్లాడుతున్నారు. సవాళ్లను దాటి ముందుకెళ్లడం ఆమెకు కష్టమైన పనే అని ఆయన అనుకుంటున్నారు. అధ్యక్ష అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయంపై ఆయన కాస్త అసంతృప్తిగా ఉన్నారు. అందుకే హారిస్‌కు మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావట్లేదు. అని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఆమె స్థానంలో అరిజోనా సెనెటర్ మార్క్ కెల్లీని అధ్యక్ష అభ్యర్థిగా ఎంచుకుంటే బాగుంటుదని ఒబామా అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే డెమోక్రటిక్ జాతీయ సదస్సులో ఈ విషయాన్ని ప్రస్తావించే అవకాశాలున్నట్లు సమాచారం. కాగా ఇటీవల జో బైడెన్ విషయంలోనూ ఆయన ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తపరిచిన సంగతితెలిసిందే. అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌కు విజయావకాశాలు సన్నగిల్లాయని ఒబమా తన మిత్రులతో చెప్పినట్లు తెలిసింది. ఆయనతో పాటు పలువురు సొంత పార్టీ నేతలు కూడా బైడెన్ పోటీపై వ్యతిరేకత వ్యక్తం చేయడంతో ఆయన అభ్యర్థిత్వ రేసునుంచి వైదొలిగారు. దీంతో కమలా హారిస్ పేరు తెరపైకి వచ్చింది.

# పాక్ మాజీ ప్రధానికి మరోషాక్

## సైన్యం కస్టడీకి ఇమ్రాన్‌ఖాన్!



**ఇస్లామాబాద్, జులై 25 :** వివిధ కేసుల్లో అరెస్టయి జైల్లో ఉన్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను మిలటరీ కస్టడీకి అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పాకిస్థాన్‌లో గతేడాది మే 9న జరిగిన అల్లరు సంబంధించిన ఇమ్రాన్‌ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీని వచ్చే సోమవారం మిలిటరీ జైలుకు తరలించే అవకాశాలున్నాయట. ఓ కేసువిచారణ నిమిత్తం గురువారం జైలు నుంచి కోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. 'మమ్మల్ని మిలిటరీ జైలుకు పంపించేందుకు వారుకుట్రలు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ మా పార్టీకి చెందిన కార్యకర్తలను నిర్బంది చిత్ర హింసలకు గురుచేస్తున్నాయి. నాపైనా అలాంటి చర్యలకు పాల్పడాలని చూస్తున్నారు. అని ఆరోపించారు. తన సైన్యం కస్టడీకి అప్పగించకుండా అడ్డుకోవాలని కోరుతూ లాహోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

మే 9నాటి అల్లర్లకు సంబంధించిన వ్యవహారంలో సిసిటివి ఫుటేజ్‌లు మిస్ అయ్యాయని, వాటిని దొంగిలించిన వారే అసలు నేరస్తులని అన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను పౌర న్యాయస్థానాల పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ బేస్ క్యాంప్, జనరల్ హెడ్‌క్వార్టర్స్ పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటన నేపథ్యంలో ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే కాక, మాజీ ప్రధాని పై దాదాపు 200 కిపైగా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం రావల్పిండిలోని జైలులో ఉన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయం!



**న్యూఢిల్లీ, జులై 25:** ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో న్యూఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. స్థానిక లుటియన్స్ ప్రాంతంలోని పండిట్ రవి శంకర్ శుక్లా లేన్‌లో బంగ్లా నెం. 1ను ఆప్‌కు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఆప్ వర్గాలు గురువారం వెల్లడించాయి. అయితే ఆప్ జాతీయపార్టీ అని ఆ పార్టీకి నూతన కార్యాలయం కేటాయించేలా కేంద్రాన్ని ఆదేశించాలని ఆపార్టీ నేతలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు ఇటీవల స్పందించింది. ఆ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ అని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ పార్టీకి కొత్త కార్యాలయం కేటాయంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అయితే జులై 25వ తేదీలోగా ఆప్‌కి కొత్త కార్యాలయం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి గడువు విధించింది. దీంతో ఆప్‌కు కేంద్రం కొత్త కార్యాలయాన్ని కేటాయించింది. ఆమ్ ఆద్మీపార్టీకి ఇప్పటి వరకు రౌస్ అవెన్యూలో కార్యాలయం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే.

## కంగనా రనౌత్‌కు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు నోటీసులు!

**సిమ్లా, జులై 25 :** బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌కు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మండి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచిన ఆమెకు.. ఎన్నికల విషయంలో దాఖలైన ఓ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన బాలీవుడ్ నటి కంగన రనౌత్‌కు హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ సీటు నుంచి పోటీ చేసేందుకు తాను దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను అన్యాయంగా తిరస్కరించారంటూ కిన్నౌర్‌వాసి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ రనౌత్‌ను తిరస్కరించారంటూ కిన్నౌర్‌వాసి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ రనౌత్‌ను కోర్టు ఆదేశించింది. ఆగస్టు 21లోగా స్పందనను తెలియజేయాలని తెలిపింది. మండి కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాధిత్య సింగ్‌ను బీజేపీ తరఫున పోటీ చేసిన కంగనరనౌత్ 74,755 ఓట్లతో ఓడించారు. అదే ఎన్నికల్లో పోటీ చేయడానికి తాను దాఖలు చేసిన నామపత్రాలను తప్పుడు కారణాలతో తిరస్కరించారి పేర్కొంటూ లాయక్ రామ్ నేగి తాజాగా కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో రనౌత్ ఎన్నిక పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అటవీ విభాగంలో పని చేసిన తాను.. ముందస్తుగానే ఉద్యోగ విరమణ చేసినట్లు నేగి తన వ్యాజ్యంలో తెలిపార. నామినేషన్ పత్రాలతో డిపార్ట్‌మెంట్ నుంచి పొందిన 'నో డ్యూ సర్టిఫికెట్‌ను జత చేసినట్లు వెల్లడించారు. కానీ విద్యుత్, తాగునీరు, టెలిఫోన్ విభాగాల నుంచి కూడా సర్టిఫికెట్లు తీసుకురావాలని రిటర్నింగ్ అధికారి ఆదేశించినట్లు తెలిపారు. అందుకు ఇచ్చిన ఒక రోజు గడువులోగా అన్నీ తీసుకెళ్లినట్లు చెప్పారు. వాటిని తీసుకోకపోగా తన నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. నామపత్రాలు తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు.

## రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్ హాల్‌కు కొత్త పేర్లు!

**న్యూఢిల్లీ, జులై 25 :** రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్‌హాల్‌ను ఇకనుంచి కొత్త పేర్లతో పిలువనున్నారు. రాష్ట్రపతి భవన్‌ఓలని వివిధ కార్యక్రమాలకు వేదిగా ఉంటున్న దర్బార్ హాల్, అశోక్ హాల్‌ను ఇకనుంచి గణతంత్ర మండపం, అశోక్ మండపంగా పిలువనున్నారు. ఈ మేరకు ప్రెసిడెంట్ సెక్రటేరియట్ వెల్లడించింది. 'జాతీయ అవార్డుల కార్యక్రమం వంటి ప్రధాన వేడుకలను ఈ దర్భార్ హాల్‌లో నిర్వహిస్తుంటాం. ఆంగ్లేయులు, భారత పాలకులు సమావేశాలు నిర్వహించిన ప్రాంతాన్ని దర్బార్ అనేవారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారిన తర్వాత ఆ పదం ప్రాముఖ్యత కోల్పోయింది గణతంత్ర భావన భారత సమాజంలో లోతుగా పాతుకుపోయింది. అందుకే ఈ హాల్‌కు గణతంత్ర మండపం సరైంది' అని పేర్కొంది.

'అశోక్ హాల్ ఒక బాల్ రూమ్. అశోక్ అంటే అన్ని బాధల నుంచి విముక్తుడైన వ్యక్తి అని అర్థం' అని వెల్లడించింది. అలాగే భారత చరిత్రలో అశోక చక్రవర్తి, సమాజంలో అశోక చెట్టుకున్న ప్రాముఖ్యత దృష్ట్యా దానికి అశోక్ మండపం అని మార్చినట్లు వివరించింది. ఈ పేర్ల మార్పులపై విపక్షాలు విమర్శలు చేశాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ మాట్లాడుతూ ..'దర్బార్ అనే కాన్సెప్ట్ లేదు. కానీ షెహన్‌షా కాన్సెప్ట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది' అని వ్యంగంగా స్పందించారు.



# మహిళల ఆసియా కప్‌లో సెమీ బెర్త్‌లు ఖరారు

## నేటి సెమీస్‌లో భారత్-బంగ్లాదేశ్

## పాకిస్థాన్-శ్రీలంక మధ్య మ్యాచ్

## 28న అంతిమ పోరు

**ఢిల్లీ:** క్రికెట్ పిచ్‌పై మరోసారి అతిపెద్ద పోరుకు రంగం సిద్ధమైంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య మరో పోరు జరుగబోతోంది. క్రికెట్ మైదానంలో ఫైనల్స్‌లో భారత్, పాకిస్థాన్‌లు మళ్లీ తలపడే ఛాన్స్ కన్పిస్తోంది. ఇప్పటికే టీమిండియా శ్రీలంక టూర్‌లో ఉంది. అంటే ప్రస్తుతం భారత్ నక్రికెట్ పురుషుల జట్టు ఉన్న దేశంలోనే మహిళల జట్టు కూడా పర్యటనలో ఉంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో తాజాగా సెమీస్‌కు బెర్తులు ఖరారయ్యాయి. గ్రూప్ ఏ సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే ఫైనల్ కాగా, ఇప్పుడు గ్రూప్ బిలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. ఈ టోర్నీ నుండి మలేసియా, థాయ్‌లాండ్ జట్లు నిష్క్రమించాయి. దీంతో గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, గ్రూప్ బిలో బంగ్లాదేశ్, శ్రీలంక సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ నెల 26వ తేదీ నుండి సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు జరగనున్నాయి. మధ్యాహ్నం భారత్-బంగ్లాదేశ్‌కు, రాత్రి పాకిస్థాన్-శ్రీలంక జట్ల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో గెలిచే జట్ల మధయ ఈ నెల 28వ తేదీన తుది పోరు జరగుతుంది. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్ మహిళల జట్టు తొలి సెమీ ఫైనల్ బాంగ్లాతో ఆడనుంది. ఇక నిదా దార్ నాయకత్వంలోని పాక్ జట్టు రెండో సెమీ ఫైనల్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఇప్పుడు భారత్, పాకిస్థాన్ మహిళల జట్టు తమ తమ సెమీ ఫైనల్ మ్యాచ్‌లను గెలిస్తే, ఈ నెల 28వ తేదీన జరిగే ఫైనల్‌లో వారి మధ్య మరో భీకర పోరు జరిగే పరిస్థితి ఏర్పడనుంది. ఇదే జరిగితే మరో 48 గంటల్లో టీమిండియా, పాక్ మధ్య రెండో సారి హై ఓల్టేజ్ మ్యాచ్‌లో తలపడే ఛాన్స్ ఉంటుంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఈ నెల 19వ తేదీన తొలి పోరు జరిగింది. ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థితో జరిగిన తొలి మ్యాచ్ ఇదే. మహిళల ఆసికప్‌లో భారత్ మహిళా జట్టు పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు అన్నీ ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

# ఒలింపిక్స్‌లో భారత్ మహిళల శుభారంభం

## ఆర్చరీలో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత



**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మహిళ ఆర్చర్లు శుభారంభం చేశారు. టీమ్ ఈవెంట్‌లో అంకితా భవత, భజన్ కౌర్, దీపికా కుమారి త్రయంతో కూడిన భారత్ ఆర్చరీ జట్టు క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది. గురువారం జరిగిన ర్యాంకింగ్ రౌండ్ ఈవెంట్‌లో ఈ భారత్ ఆర్చర్ల త్రయం నాలుగో స్థానంలో నిలవడంతో నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ ఈవెంట్లలో భారత్ ఓవరాల్‌గా 1983 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. భారత్ బృందంలో తొలిసారి ఒలింపిక్స్‌లో భాగమైన యువ అర్చర్ అంకిత భకత్ అద్భుతమైన ప్రదర్శన కనపరచింది. అంకిత 666 పాయింట్లతో 11వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అంకితతో పాటు, భజన్ కౌర్ 659 పాయింట్లు, దీపికా కుమారి 658 పాయింట్లుతో వరుసగా 22, 23 స్థానాల్లో నిలిచారు. ఇక సీడింగ్ నిర్ణయాత్మక ఈవెంట్‌లో కొరియా 2046 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చైనా 1996 పాయింటున్న, మెక్సికో 1986 పాయింట్లతో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

# నేడే విశ్వ క్రీడా సంబరం

## అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

## ఒలింపిక్స్‌కు 117 మందితో భారత్‌నబలగం సిద్ధం

### పతకాల పంటపై ఇండియన్స్ ఆశలు



ఢిల్లీ: అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న విశ్వ క్రీడా సంరంభం పారిస్ ఒలింపిక్స్‌కు తెరలేచింది. పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలింపిక్స్ పోటీలను అంగరంగ వైభవంగా ప్రారంభించేందుకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 26వ తేదీన జరిగే ప్రారంభత్సవం తర్వాత పారిస్ ఒలింపిక్స్ క్రీడలు అధికారికంగా మొదలవుతాయి. అయితే సాకర్, రగ్బీ సెవెన్స్ పోటీలు మాత్రం ఈ నెల 25వ తేదీనే ఆరంభమయ్యాయి. స్పెయిన్-ఉజ్బెకిస్తాన్ మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌తో అంతర్జాతీయ ఆటల పండగ మొదలైంది. ఇక భారత్ విషయానికి వస్తేగత మూడేళ్లుగా ఇండియా క్రీడాకారులు ఏ లక్ష్యంతోనైతే సాధన చేస్తున్నారో, ఆ ప్రయత్నాలను పతకాల రూపంలో మార్చేందుకు సమయం ఆసన్నమైంది. నేడు ఆర్చరీలో పురుషుల, మహిళల వ్యక్తిగత రికర్వ్ ర్యాంకింగ్ రౌండ్‌తో భారత్ క్రీడాకారుల సమరానికి తెర లేస్తుంది. ర్యాకింగ్ రౌండ్‌లో ఆయా ఆర్చర్లు సాధించిన పాయింట్లు, ర్యాంక్ ఆధారంగానే ఆర్చరీ ప్రధాన పోటీల డ్రాను ఖరారు చేస్తారు కరోనా మహమ్మారి కారణ:గా 2020 టోక్యో ఒలింపిక్స్ ఒక ఏడాది వాయిదా పడి 2021లో జరగ్గా, భారత్ నుండి 18 క్రీడాంశాల్లో 17 మంది బరిలోకి దిగారు. ఇందులో ఒక స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి 7 పతకాలు దక్కించుకుని భారత్ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనపరచారు. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ 48వ ర్యాంక్‌లో నిలిచింది. మూడేళ్ల తదుపరి మళ్లీ పారిస్ వేదికగా ఒలింపిక్స్ వచ్చాయి. ఈ సారి ఈ ఒలింపిక్స్‌లో 16 క్రీడాంశాల్లో మొత్తం 117 మంది క్రీడాకారులు పోటీ పడుతున్నారు.

ఒలింపిక్స్ సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులపై ఏకంగా 470 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. అథ్లెటిక్స్‌లో అత్యధికంగా 29 మంది అర్హత సాధించగా, ఇందులో పురుషుల విభాగంలో 18 మంది, మహిళల విభాగంలో 11 మంది పోటీ పడుతున్నారు. అలాగే షూటిషూటింగ్‌లో 21 మంది తమ గురికి పదును పెట్టనున్నారు. ఇందులో పురుషుల విభాగంలో 10 మంది, మహిళల విభాగంలో 11 మంది పాల్గొంటున్నారు. హాకీలో 16 మంది అర్హత సాధించగా, వీరిలో పురుషుల విభాగం నుండి 16 మంది పోటీలోకి దిగుతున్నారు. టేబుల్ టెన్నిస్‌లో 8 మంది పోటీ పడుతుండగా, మహిళ విభాగంలో 4 గురు, పురుషుల విభాగం నుండి 4 గురు, బ్యాడింటన్‌లో 7 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 4 గురు, మహిళల విభాగంలో 3 గురు, ఆర్చరీలో 6 పాల్గొంటుండగా, పురుషుల విభాగం నుండి 3 గురు, మహిళల విభాగంలో 3 గురు, బాక్సింగ్‌లో 6 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 2, మహిళల విభాగం నుండి 4 గురు, రెజ్లింగ్ పోటీల్లో 6 గురు ఎంపిక కాగా, వీరిలో పురుషుల విభాగం నుండి ఒక్కరు, మహిళ విభాగంలో 5 గురు, స్విమ్మింగ్‌లో పురుషుల, మహిళల విభాగాల నుండి ఒక్కొక్కరు, సెలియింగ్‌లో ఇద్దరు పోటీలో ఉండగా, మహిళల, పురుషుల విభాగాలకు ఒక్కొక్కరు గోదాలోకి దిగుతున్నారు. ఇక ఈక్వేరస్టియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ఒక్కొక్కరు చొప్పున, టెన్నిస్‌లో 3 గురు ఎంపిక కాగా వీరంతా పురుషుల విభాగంలో, గోల్ఫ్ క్రీడలో పురుషుల విభాగం నుండి 4 పోటీపడుతున్నారు.

# ఛాలెంజర్ మ్యాచ్‌కు సూపర్ కింగ్స్‌కు అర్హత

## 9 వికెట్ల తేడాతో న్యూయార్క్‌పై ఘన విజయం

## టోర్నీ నుండి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్



**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో టెక్సాస్ సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఈ మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ భీకర ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌తో గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఫాఫ్ మరో అర్ధ సెంచరీ బాదాడు. ఫలితంగా సూపర్ కింగ్స్ 9 వికెట్ల తేడాతో ఎంఐ న్యూయార్క్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ రషీద్ ఖాన్ 30 బంతుల్లో 55 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లతో మ ఎరుపు హాఫ్ సెంచరీతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఎంఐ ఇన్నింగ్స్‌లో రషీద్‌తో పాటు, మెనాంక్ పటేల్ 48 పరుగులు, షయాన్ జహంగీర్ 26 పరుగులతో మాత్రమే రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో స్టోయినిస్, ఆరోన్ హార్డీ చెరో 2 వికెట్లు పడగొట్టగా, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్, బ్రావో తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఒక మ ఓస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ కింగ్స్ ఓపెనర్లు డుప్లెసిస్ 72 పరుగులు, డెవాన్ కాన్వే 43 బంతుల్లో 51 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా సత్తా చాటడంతో 18.3 ఓవర్లలో వికెట్ నష్టానికి అలవోకగా విజయం సాధించింది. బంతితో రాణించిన ఆరోన్ హార్డీ బ్యాట్‌తోనూ 22 బంతుల్లో 40 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సర్లుతో నాటౌట్‌గా రాణించాడు.

ఈ మ్యాచ్‌లో గెలుపుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించగా, ముంబై ఇండియన్‌స టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ నెల 26వ తేదీన క్వాలిఫయర్ మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్ ఆడుతుంది. క్వాలిఫయర్ విజేత, ఛాలెంజర్ గేమ్ విజేత జూలై 28వ తేదీన జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు



**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు, మూలధన లాభాలపై బడ్జెట్‌లో పన్ను ప్రతిపాదించడం వంటి కారణా లతో గురువారం ఉదయం భారీ నష్టాలతో సూచీలు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులో అమ్మకాలు సూచీలను పడేయ గా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి స్టాక్స్ దన్నుగా నిలిచాయి. దీంతో భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి. నిఫ్టీ 24,400 స్థాయిని నిలుపుకొంది. సెన్సెక్స్ గురువారం ఉదయం 79,542.11 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభ మైంది. ఆద్యంతం నష్టాల్లో కొనసాగిన ప్పటికీ, నష్టాలు క్రమంగా తగ్గుముఖం పడుతూ వచ్చాయి. చివరికి 109.08 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 80,039 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 7.40 పాయింట్ల నష్టంతో 24,406.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.17గా ఉంది. టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.22 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధర కాస్త తగ్గుముఖం పట్టింది. ఇన్నాళ్లా ఔన్సు బంగారం ధర 2400 డాలర్లకుపైన ట్రేడవుతూ రాగా, ప్రస్తుతం 2371 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయంగా కస్టమ్స్ సుంకం తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయి.

# కెనరా బ్యాంకు లాభం రూ.3,905.28 కోట్లు




**ముంబై, జులై 25:** కెనరా బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలను గురు వారం విడుదల చేసింది. నికర లాభం యేడాది ప్రాతిపదికన 10.5శాతం పెరిగి రూ.3,905.28 కోట్లుగా ఉన్న ట్లు ప్రకటించింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన బ్యాంకు నికర లాభం 4శాతం వృద్ధి చెందిం ది. ఇదే క్రమంలో కంపెనీ అసెట్ క్వాలిటీ మెరుగుపడింది. ఈ క్రమంలో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 4.14 శాతంగా ఉంది. అయితే గత యేడాది ఇదే కాలంలో నిరర్థక ఆస్తులు 5.15 శాతంగా ఉన్నట్లు బ్యాంకు నివేదించింది. అలాగే నికర ఎన్‌పిఎ నిష్పత్తి మార్చి త్రైమాసికంలో 1.27 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గింది. జూన్ 30 నాటికి స్థూల నిరర్థక ఆస్తులు రూ.40,356.38 కోట్లుగా ఉన్నాయి. రిపోర్టింగ్ త్రైమాసికంలో బ్యాంకు మొత్తం దేశీయ డిపాజిట్ వార్షిక ప్రాతిపదికన 11.47శాతం పెరిగి రూ.12.31 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే బ్యాంకు టర్మ్ డిపాజిట్లు యేడాదికి 4.82 శాతం పెరిగి రూ.8.50 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో రిటైల్ టర్మ్ డిపాజిట్ రూ.5.15 లక్షల కోట్లుగా ఉన్నట్లుబ్యాంకు నివేదించింది.బ్యాంకు దేశీయ స్థూల అడ్వాన్సులు యేడాది కి 9.17 శాతం పెరిగి రూ.9.21 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయం, అనుబంధ అడ్వాన్సులు 8.14 శాతం పెరిగి రూ.2.53 లక్షల కోట్లకు చేరుకున్నా యి. ఈ క్రమం లో మార్కెట్లు ముగిసే సమయానికి కెనరా బ్యాంకు స్టాక్ ధర ఎన్ఎస్ఇలో రూ.112 వద్ద ప్రయాణాన్ని ముగించింది.

# ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలి బోణీ



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలిసారిగా బోణీ కొట్టింది. అనధికారికంగా ప్రారంభమైన ఫుట్‌బాల్ పోటీలో స్పెయిన్ ఈ విజయం సాధించింది. ఇటీవలే యూరో కప్ గెలిచిన జోష్‌లో ఉన్న స్పెయిన్ తొలి మ్యాచ్‌తోనే ఖాతా తెరిచింది. పశ్చిమ పారిస్‌లో ఉన్న పార్క్‌డెస్ ప్రిన్సెస్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 2-1తో ఉజ్బెకిస్థాన్‌ను చిత్తు చేసింది. స్పెయిన్ ఫుట్‌బాలర్ మార్క్ పుబిల్ ఆట 29వ నిముషంలో గోల్ కొట్టి ఒలింపిక్స్‌లో తొలి గోల్ కొట్టిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక సారధి లియోనల్ మెస్సీ లేకుండా ఒలింపిక్స్ ఆడుతున్న అర్జెంటీనా, మొరాకోతో మ్యాచ్‌ను 2-2తో డ్రా చేసుకుంది. న్యూజిలాండ్ 1-0తో గినియాపై నెగ్గింది. రగ్బీ సెవెన్స్‌లో ఆస్ట్రేలియా, అర్జెంటీనా, ఫిజీ, ఐర్లాండ్ విజయాలు నమోదు చేశాయి.

# ఐటీఆర్ గడువు పొడిగింపుల్లేవ్: ఐటి శాఖ క్లారిటీ


**న్యూఢిల్లీ, జులై 25:** ఐటీఆర్ రిటర్న్స్ గడువుకు సంబంధించి చక్కర్లు కొడుతున్న ఫేక్ న్యూస్ ఆదాయపు పన్ను శాఖ క్లారిటీ ఇచ్చింది. ఐటీఆర్ ఇ-ఫైలింగ్ తేదీని ఆగస్టు 31 వరకు పొడిగించినట్లు ఓ వార్త క్లిప్పింగ్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమ వుతోంది. ఈ వార్త ఫేక్ అని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ఐటీఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ జులై 31 అని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. "ఐటీఆర్ ఇ-ఫైలింగ్ తేదీ పొడిగింపునకు సంబంధించి సందేశ్ న్యూస్ పేరు తో న్యూస్ క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నట్లు మాకు తెలిసింది. ఇది ఫేక్ న్యూస్. ఇన్‌కమ్ టాక్స్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ నుంచి వచ్చే అప్‌డేట్‌లను మాత్రమే అనుస రించాలని పన్ను చెల్లింపుదారులకు సూచిస్తున్నాం" అని వివ రించింది. అదేవిధంగా ఆదాయపు పన్నురీఫండ్‌లకు సంబం ధించి చేస్తున్న స్కామ్ గురించి కూడా ఐటి శాఖ హెచ్చరిం చింది. 'తమ రీఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి, ఒక కొత్త రకమైన స్కామ్ ఆందోళ నలు లేవనెత్తింది. టాక్స్ రీఫండ్ పేరుతో స్కామర్లు ఎస్ఎంఎస్‌లు, మెయిల్ పంపుతూ ట్యాక్స్ పేయర్స్ బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును హరించడానికి ప్రయత్నిస్తున్నారు' అని అప్రమత్తం చేసింది.




# ఐపిఒకు ఏకమ్స్ డ్రగ్స్..

**ముంబై, జులై 25:** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు కొనసాగుతుందని కంపెనీ గురువారం ప్రకటించింది. ఐపిఒలో షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని నిర్ణయిం చింది. రూ.680 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచనుంది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను కంపెనీ తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించు కోనున్నట్లు కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని స్పష్టం చేసింది. పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ మారెనకట్ కేపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని సంస్థలు అంచనా వేశాయి.

# క్షీణించిన యాక్సిస్ బ్యాంకు షేరు




**ముంబై, జులై 25:** దేశంలో ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీ పతనాన్ని చవిచూసింది. ఇంట్రాడేలో స్టాక్ ఎన్ఎసఇలో టాప్ లూజర్ స్టాక్‌గా కొనసాగింది. ఈ క్రమంలో స్టాక్ 7శాతానికిపైగా పతనాన్ని నమోదు చేసింది. వాస్తవా నికి గురువారం యాక్సిస్ బ్యాంకు షేర్లను ఇన్వెస్టర్లు విక్రయించడం షేర్లపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది. దీనికి కారణాలను పరిశీలిస్తే కంపెనీ బుధవారం స్టాక్ మార్కెట్లు ముగించిన తర్వాత ప్రక టించిన మొదటి త్రైమాసిక ఫలితాలని తెలుస్తోంది. ఈ ఫలితాల్లో మార్కెట్ల అంచనాలకు అనుగుణంగా లాభాలు వచ్చినప్పటికీ, కంపెనీ అసెట్ క్వాలిటీతగ్గడం పెద్ద ఆందోళ నలు కలిగిస్తోంది. దీని ఫలితంగా మొదటి త్రైమాసికం తర్వాత బ్యాంక్ క్రెడిట్ ఖర్చులు పెరుగుతాయని బ్యాంక్ అంచనా వేస్తోంది. కంపెనీ మొదటి త్రైమాసికం నివేదిక ప్రకారం కార్పొరేట్ లోన్ పోర్ట్‌ఫోలియోలో తక్కువ రికవరీలతో పాటు అప్‌గ్రేడ్‌ల కారణంగా క్రెడిట్ ఖర్చుల్లో దాదాపు 55శాతం పెరుగుదల జరిగిందని మేనేజ్‌మెంట్ సూచిం చింది. ప్రధానంగా రికవరీలు మందగించడం వల్ల బ్యాంకు ఆర్థిక దృకనపథంపై మరింత ఒత్తిడి పడుతుందని ఇన్వెస్టర్లు, మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. నికర నిరర్థక ఆస్తుల్లో పెరుగుదల వృద్ధిపై ఆందోళనలు పెంచుతోందని వారు అభిప్రాయపడు తున్నారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.